ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

: fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

10-8-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 190 పేజీలు: 10+4 వెల: 8.00

లిథియం లోపంవల్లే అధికశాతం అల్జీమర్స్ 3

చెలామణిలో లేని 334 పార్టీలు రద్దు 5


శనివారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముకు రాఖీ కడుతున్న విద్యార్థులు


శనివారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీకి రాఖీ కడుతున్న బాలలు


హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌కు రాఖీ కడుతున్న మంత్రులు సురేఖ, సీతక్క


శనివారం హైదరాబాద్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి రాఖీ కడుతున్న సోదరి

# గడువులోగా 'స్థానికం'!

## వచ్చేవారం ఎన్నికల నోటిఫికేషన్ జారీకి సిద్ధం


## రిజర్వేషన్లకు కేంద్రం నుంచి ఇంకా రాని ఆమోదం

## పార్టీ పరంగా కోటా అమలుకు కాంగ్రెస్ యోచన

## ఎన్నికలకు గడువు పెంచేందుకు పిటిషన్?



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 9:** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం సమాయత్తమవుతోంది. ఇటు ఎన్నికల సంఘాన్ని ఎన్నికల నిర్వహణకు సిద్ధం చేస్తూనే రిజర్వేషన్లపై ఏదో ఒకటి స్పష్టతకు వచ్చి ఎన్నికలకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంటోంది. బిసిల రిజర్వేషన్ అంశం తేలకపోవడంతో సందిగ్ధంలో ఉన్న ప్రభుత్వం హైకోర్టు విధించిన గడువు మేరకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకే సిద్ధమవుతోంది. ఈ నెలలోనే నోటిఫికేషన్ జారీ చేసి ఎన్నికలకు వెళ్లేందుకు ప్రణాళిక రూపొందిస్తోంది. వచ్చే వారం నోటిఫికేషన్ జారీ చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని తెలిసింది. చట్టబద్ధంగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వలేని పరిస్థితి నెలకొనడంతో ఇక ప్రత్యామ్నాయంగా పార్టీపరంగా రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా ఎన్నికలకు వెళ్లాలని యోచిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 5,773 ఎంపీటీసీ స్థానాలు, 566 జడ్పీటీసీలు, 31 జిల్లా పరిషత్తులు,




12,778 పంచాయతీలు,1,12, 934 వార్డులను పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే ఖరారు చేసింది. రెండు విడుతలుగా ఎన్నికలు నిర్వహించేందుకు సమాయత్తమవుతోంది. ముందు పరిషత్‌లకు ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అధికార యంత్రాంగం కూడా ఈ దిశగా ఏర్పాట్లు చేస్తున్నారు. మండల, గ్రామ స్థాయి నుంచి ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ రిటర్నింగ్ అధికారులకు సమాచారం అందించింది. కాగా, సోమ, మంగళవారాల్లో ప్రభుత్వం ఉన్నత స్థాయిలో నిర్ణయం తీసుకుని వివరాలను వెల్లడించే అవకాశం ఉంది. హైకోర్టు పెట్టిన గడువులోగా పంచాయతీ ఎన్నికలు పూర్తి చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం చురుగ్గా ఏర్పాట్లు చేస్తోంది. ఎన్నికల సిబ్బందిని సిద్ధం చేయాలని కలెక్టర్లను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. వార్డుల వారీగా సిబ్బంది వివరాలు సిద్ధం చేయాలని కోరింది. ఇప్పటికే బ్యాలెట్ బాక్స్‌లు జిల్లాలకు చేరుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి పంచాయతీలు, వార్డులు, జడ్పీటీసీ, ఎంపీటీసీల వివరాలు ఇప్పటికే ఎన్నికల సంఘానికి ప్రభుత్వం అందించింది. రిజర్వేషన్ల జాబితా ఇస్తే ఎప్పుడు అవసరమైతే అప్పుడు నోటిఫికేషన్ ఇచ్చేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఎన్నికల సంఘం చేస్తోంది. కాగా, ముందు జాగ్రత్తల కోసం హైకోర్టు విధించిన గడువు సెప్టెంబర్ 30 నాటికి పూర్తి ప్రణాళికతో ప్రభుత్వం సిద్ధం కాలేకపోతే మరికొన్ని రోజులు గడువు పెంచేవిధంగా ప్రభుత్వం కోరే అవకాశం ఉందని తెలుస్తోంది. బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ చట్టం తేవాలని ప్రయత్నిస్తే రాష్ట్రపతి వద్ద ఇంకా ఆ బిల్లులు పెండింగ్‌లోనే ఉన్నాయి. మరో వైపు ఆర్డినెన్స్‌తో ఎన్నికలు నిర్వహిచేందుకు సిద్ధపడితే అందుకు గవర్నర్ ఆమోద ముద్ర వేయలేదు. ఈ పరిస్థితిలో రాజకీయంగా బిసి రిజర్వేషన్లు 42

>>2



## కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్సీలపై అనర్హత వేటు?

### నేడు 'సుప్రీం'లో బిఆర్ఎస్ పిటిషన్, ఢిల్లీలో కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు9:** బిఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్సీలపైన న్యాయపోరాటానికి ఆ పార్టీ సిద్ధమైంది. ఎంఎల్ఎల అనర్హత కేసుతో పాటు ఎంఎల్సిలపై కూడా అనర్హత వేటు వేసేలా న్యాయపోరాటం చేసేందుకు బిఆర్ఎస్ ప్రయత్నాలు చేస్తుంది. అందులో భాగంగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసేందుకు సన్నద్ధమైంది. ఈ మేరకు న్యాయ నిపుణులతో చర్చించేందుకు కెటిఆర్ తన లీగల్ సెల్ బృందంతో కలిసి ఢిల్లీకి వెళ్లినట్లు సమాచారం. పార్టీ మారిన ఎంఎల్ఎల అనర్హత విషయంలో మూడు నెలలలోపు చర్యలు తీసుకోవాలని ఇటీవల సుప్రీంకోర్టు అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశించిన నేపథ్యంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్సీలను కూడా అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ సుప్రీంకోర్టులో సోమవారం కెటిఆర్ తరఫున పిటిషన్ దాఖలు చేయనున్నట్లు సమాచారం. బిఆర్ఎస్ నుంచి గెలిచిన 8 మంది ఎమ్మెల్సీలు కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డి, ఎగ్గె మల్లేశం, బస్వరాజు సారయ్య, బొగ్గారపు దయానంద్, దండె విఠల్, భానుప్రసాద్రావు, ఎంఎస్ ప్రభాకర్‌రావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిలో గవర్నర్ కోటాలో నామినేట్ అయిన బొగ్గారపు దయానంద్, బస్వరాజు సారయ్యను మినహాయించి మిగతా ఆరుగురిని అనర్హులుగా ప్రకటించాలని శాసనమండలి చైర్మన్‌కు బిఆర్ఎస్ గతంలో పిటిషన్లు ఇచ్చింది. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కూడా బిఆర్ఎస్ నుంచి గెలిచినా 2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత పార్టీకి దూరంగా ఉంటున్నారు. హైదరాబాద్ స్థానికసంస్థల కోటా ఎంఎల్సి ఎంఎస్ ప్రభాకర్‌రావు,

>>2

## ఇక భారీగా సోలార్ విద్యుదుత్పత్తి చర్యలు

### పంచాయతీ బిల్డింగ్ నుంచి సెక్రటేరియట్ దాకా ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ ప్లాంట్‌లు

### డి.సిఎం భట్టి విక్రమార్క


శనివారం సమీక్షలో డి.సిఎం భట్టి

**హైదరాబాద్, అగస్టు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెద్దఎత్తున సోలార్ విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పంచాయతీ బిల్డింగ్ మొదలుకొని సెక్రటేరియట్ వరకు రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్‌లు ఏర్పాటుచేసి పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ సచివాలయంలో శనివారం జరిగిన సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి మాట్లాడుతూ తెలంగాణలోని అన్ని కలెక్టరేట్లు, పార్కింగ్, క్యాంటీన్ల ప్లాన్లు సమర్పించాలన్నారు. కలెక్టరేట్ల సోలార్ పవర్ ప్లాంట్ లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు పంపిస్తామని వివరించారు. ఈ ప్లాంట్ల ఏర్పాటుకు సంబంధించి ఒక ప్రశ్నావళిని పంపిస్తున్నామని, వాటిని వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయానికి పంపాలన్నారు. ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, కళాశాల భవనాలపై కూడా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన

>>2



## గోల్కొండ కోటలో పంద్రాగస్టు వేడుకలు

### భారీ భద్రతా ఏర్పాట్లు

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** ఈ నెల 15వ తేదీన గోల్కొండ కోటలో జరగనున్న పంద్రాగస్టు వేడుకల సందర్భంగా పరిసరాలలో ముందస్తుగా భారీ భద్రత చేబట్టారు. ప్రతీయేటా పంద్రాగస్టు వేడుకలు చారిత్రాత్మక గోల్కొండ కోటలో జరుగుతుండడం తెలిసిందే. అయితే గోల్కొండ కోటకు వెళ్లే మార్గాలు చిన్నవిగా, ఇరుకుగా వుండడంతో ప్రముఖుల రాకపోకలు ఇబ్బందిగా మారుతున్నాయి. ఈ సందర్భంగా పోలీసులు భద్రతా చర్యలు చేబట్టడం కూడా కత్తిమీద సాములామారింది. అయినప్పటికీ ముందుగానే పోలీసులు భత్రతా చర్యలు తీసుకుని ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా చూస్తున్నారు. ఈ

>>2

## తెలంగాణకు బిసి సిఎం ఖాయం

### సిఎంతో విభేదాలున్నట్లు నాపై విష ప్రచారం

### క్రమశిక్షణ కమిటీ పరిశీలనలో రాజగోపాల్, అనిరుధ్

### 23 తర్వాత జనహిత పాదయాత్ర

### మీడియాతో చిట్‌చాట్‌లో పిసిసి చీఫ్ మహేష్ కుమార్


శనివారం గాంధీభవన్‌లో మీడియాతో డి.సిం భట్టి, పిసిసి చీఫ్, మంత్రులు తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 9 ప్రభాతవార్త:** తెలంగాణలో బిసి ముఖ్యమంత్రి కావడం ఖాయమని, అది కాంగ్రెస్‌లోనే అవుతారని టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, తనకు మధ్య విభేదాలు ఉన్నట్లు కొందరు విష ప్రచారం చేస్తున్నారంటూ మండిపడ్డారు. తనకు, సిఎం మధ్య మంచి రిలేషన్ ఉందని, అందుకే రిజర్వేషన్లపై ఇంత వరకు పోరాటం చేశామన్నారు. ఈనెల 23 తర్వాత మళ్ళీ జనహిత పాదయాత్ర మొదలు పెట్టనున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్ర నాది, కానీ కొందరు కావాలని మీనాక్షి పాదయాత్రగా ప్రచారం చేశారన్నారు. మొదట బస్సు యాత్ర చేయాలని అనుకున్నాం,ఆతర్వాత పాదయాత్రగా మార్చినట్లు తెలిపారు. నా పాదయాత్రలో సిఎం, డిప్యూటీ సిఎం, మంత్రులు సైతం పాల్గొంటున్నారని అన్నారు. భారత్ జోడో యాత్ర తలపించేలా పాదయాత్ర జరిగిందన్నారు. కొత్త పెన్షన్‌లు ఇవ్వాలని ఎక్కువ విజ్ఞప్తులు వస్తున్నాయన్నారు. 42 శాతం బిసి రిజర్వేషన్ల విషయంలో మా కమిట్మెంట్‌ను శంకిచాల్సిన అవసరం లేదన్నారు. గుజరాత్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌లలో ముస్లింలకు ఇచ్చిన రిజర్వేషన్లపై కేంద్ర మంత్రికిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. జంతర్ మంతర్ ధర్నాకు షెడ్యూల్ ప్రకారం రాహుల్ గాంధీ 12 గంటలకు రావాల్సి ఉండగా రాంచి పర్యటన ఆలస్యం కావడంతో రాలేకపోయారని అన్నారు. బిసి రిజర్వేషన్లపై ఏఐసిసి కార్యాలయంలో ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వచ్చారన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్,ఎంపిలు ఈటెల రాజేందర్, అరవింద్‌ల మౌనం బిసిలకు నష్టం వాటిల్లుతుందన్నారు. పదేళ్లు నేనే సిఎం అని రేవంత్ రెడ్డి అనడంలో తప్పు లేదని, తమ ప్రభుత్వంపై కాన్ఫిడెన్స్ పెంచడం కోసం సిఎం అలా మాట్లాడడం మంచిదే అన్నారు. నేతలు రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి అంశంపై క్రమశిక్షణ కమిటీ పరిశీలిస్తుందని స్పష్టం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి చాలా మారాడని, పిసిసిగా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి వేరు, సిఎం రేవంత్ రెడ్డి వేరు అన్నారు. అసెంబ్లీలో బిసి బిల్లుకు మద్దతు ఇచ్చిన బిజెపి, కేంద్రంలో బిల్లు పాస్ చేయనివ్వడం లేదన్నారు. పదవుల భర్తీపై కసరత్తు పూర్తయిందన్నారు. త్వరలోనే పోస్టులు భర్తీ చేస్తాం అన్నారు. కిషన్ రెడ్డి భయంతో బండి సంజయ్, ఈటెల రాజేందర్ మాట్లాడడం లేదన్నారు. నాలుగు గైదు రోజుల్లో పిఏసి సమావేశం ఉంటుందని, ఈ సమావేశంలో బిసి రిజర్వేషన్ల అంశంపై నిర్ణయం తీసుకుంటామన్నారు. స్వయం ప్రతిపత్తిగల సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని, ఈడి, సిబిఐ కేసులు అన్ని ప్రతిపక్షాలపైనే పెడుతున్నారని అన్నారు. ఒక వ్యక్తికి నాలుగు రాష్ట్రాలలో ఓటు హక్కు ఉందన్నారు. ఎస్ఐఆర్ పేరిట పెద్ద మోసం జరుగుతుందని, ప్రతిపక్ష పార్టీల సానుభూతి పరుల ఓట్లు తొలగిస్తున్నారన్నారు. బిజెపి, బిఆర్ఎస్ ఒప్పందంలో భాగంగానే బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించారని అన్నారు. సికింద్రాబాద్ ఎంపి టిక్కెట్‌ను బిసి నుంచి, రాష్ట్ర అధక్ష్య పదవిని బిసి నుంచి

>>2

నేడు మూడు వందే భారత్‌లను ప్రారంభించనున్న ప్రధాని 3

## సినీ కార్మికుల వేతనాలపై తొలగని ప్రతిష్టంభన

### నిర్మాతల ఆఫర్‌ను తిరస్కరించిన ఫిలింఫెడరేషన్

### నేటి నుంచి ఆందోళనలు ముమ్మరం

### తాను ఎవరికీ ఎలాంటి హామీ ఇవ్వలేదన్న చిరంజీవి




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు9:** తెలుగు సినీ పరిశ్రమలో కార్మికుల వేతనాల పెంపు విషయమై నిర్మాతలు, ఫిల్మ్ ఫెడరేషన్ నేతల మధ్య జరిగిన చర్చలు విఫలమయ్యాయి. షరతులతో కూడిన వేతనాల పెంపు ప్రతిపాదనలు నిర్మాతలు ముందుకు తెచ్చినప్పటికీ, వాటిని అంగీకరించేది లేదని ఫెడరేషన్ నేతలు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం నుంచి తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ఫెడరేషన్ ప్రకటించింది. కాగా, గత కొంతకాలంగా నెలకొన్న సందిగ్ధతకు నిర్మాతలు తెరదించేందుకు యత్నించారు. మూడు విడతల్లో వేతనాలను పెంచేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అయితే కొన్ని షరతులు వర్తిస్తాయని స్పష్టం చేశారు. శనివారం ఫిల్మ్ ఛాంబర్‌లో యాక్టివ్ ప్రొడ్యూసర్స్ మీడియా సమావేశం నిర్వహించి, తమ ప్రతిపాదనలను వెల్లడించారు. ఈ సమావేశంలో నిర్మాతలు రెండు రకాల వేతన పెంపు విధానాలను ప్రకటించారు. రోజుకు రూ.2000 లేదా అంతకంటే తక్కువ వేతనం తీసుకునే కార్మికులకు మొదటి ఏడాది 15

>>2


## ఉరుములు.. పిడుగులు

### మళ్లీ ముంచెత్తిన వానతో జనం బేజారు..

### హైదరాబాద్‌కు ఎల్లో అలర్ట్ జారీ

### విజయవాడ హైవేపై భారీగా ట్రాఫిక్ జాం

### 15 దాకా భారీ వర్షాలే..



శనివారం హైదరాబాద్ అమీర్‌పేటలో భారీ వరద దృశ్యం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు9:** గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా శనివారం రాత్రి పొద్దుపోయే వరకు భారీ వర్షం దంచి కొట్టింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా నల్లని మబ్బులు కమ్ముకుని భయంకరమైన మెరుపులతో కూడిన వర్షం పడింది. దీంతో నగరంలోని జనజీవనం అస్తవ్యస్థమైంది. దాదాపు అన్ని ప్రాంతాల్లోనూ వర్షం దంచికొట్టింది. రోడ్లపైకి వరదనీరు చేరడంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. హైటెక్ సిటీ, కూకట్‌పల్లి, మూసాపేట, పంజాగుట్ట, దిల్‌సుఖ్‌నగర్, పంజాగుట్ట, లక్డీకాపూల్, నారాయణగూడ, ఖైరతాబాద్, సోమాజీ గూడ, అమీర్‌పేట, అంబర్‌పేట ప్రాంతాల్లో రోడ్లన్నీ చెరువులను తలపించాయి. నగరం నలువైపులా వాహనాల్లో ప్రయాణికులు అల్లాడిపోయారు. పలు వాహనాలు వాననీటిలో చిక్కుకుపోయాయి. విజయవాడ హైవేపై నిలిచిన వరద నీటితో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. రంగారెడ్డి జిల్లా తొర్రూరులో అత్యధికంగా 116.5 మి.మీ. వర్షపాతం నమోదైంది. నగరంలోని అనేక రోడ్లు జలమయం, జనజీవనం అస్తవ్యస్తం అయింది. కుండపోత వాన కారణంగా నగరం అస్తవ్యస్తమైంది. ముఖ్యంగా హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై భారీగా వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. పెద్ద

>>2


ఉప్పల్‌లో ట్రాఫిక్ జాం



శనివారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీకి రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీలు

## సోదరీమణుల ప్రేమాభిమానాలు వెలకట్టలేనివి!

### రక్షాబంధన్‌రోజున చిన్నారులతో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** సోదరసోదరీమణులకు పవిత్ర పండుగగా భావించే రాఖీ పర్వదినం రోజున ప్రధాని నరేంద్రమోడీ తన నివాసంలో శనివారం చిన్నారులతో ఎక్కువ సమయం గడిపారు. స్కూలు విద్యార్థినులంతా వచ్చి ఆయనకు రాఖీలు కట్టారు. అలాగే బ్రహ్మకుమారీలు కూడా ప్రధానిమోడీకి రాఖీలు కట్టి తమ సోదరభావంచాటుకున్నారు. స్కూలు విద్యార్థినుల్లో ఒకరు మోడీ తన పాలన హయాంలో చేపట్టిన మొత్తం పథకాలన్నింటినీ ఒక పద్యరూపంలో ఏకరువుపెట్టడాన్ని చూసి మోడీ సంబరపడిపోయారు. ఆ చిన్నారని దగ్గరకు తీసుకుని మరీ ఆశీర్వదించారు. ఒక విద్యార్థిని అయితేప్రధానిమోడీని దేశ సంరక్షకుడని, అవిశ్రాంత యోధుడని పద్యరూపంలో వివరిస్తూ ఆపరేషన్ సింధూర్‌ను శ్లాఘించింది. మోడీ అంకుల్‌కోసం తాను నెమలిరూపంలో ఉన్న రాఖీని తెచ్చినట్లు చెప్పింది. మరో విద్యార్థిని అయితే తాను కూడా భవిష్యత్తులో మోడీలాగే ప్రధానమంత్రిని అవుతానని ఆకాంక్షనువ్యక్తంచేసింది. నారీశక్తికి శిరసు వంచి నమస్కరిస్తున్నానని, వారు తమపై ఉంచిన నమ్మకం, అభిమానం తనకు వెలకట్టలేనిదని ప్రధాని తన సోషల్‌మీడియాలోపోస్టులో వివరించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్రపతి ముర్ము, ప్రధానిమోడీ, హోంమంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఇతర మంత్రులు తమతమ సోషల్‌మీడియాపోస్టుల్లో శుభాకాంక్షలు తెలిపి తమ సోదరభావాన్ని పంచుకున్నారు.

## సిఎం రేవంత్‌కు రాఖీలు కట్టిన మహిళా మంత్రులు

### రాఖీ కట్టిన బ్రహ్మకుమారీస్, అంధ పాఠశాల బాలికలు

### మాటలతో నిర్వచించలేనిది సోదరి సీతక్కతో నా అనుబంధం

### సిఎం రేవంత్‌రెడ్డి ఎమోషనల్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు9:** రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క రేవంత్ రెడ్డి నివాసానికి చేరుకుని ఆయనకు,ఆయన కుటుంబ సభ్యులకు రాఖీ కట్టారు. అనంతరం మంత్రి సీతక్కతో తన అనుబంధాన్ని సిఎం రేవంత్ గుర్తు చేసుకున్నారు. సోదరి సీతక్క పట్ల ఉన్న అనురాగాన్ని ప్రతిబింబిస్తూ.. ఎక్స్ వేదికగా సీఎం ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. అక్షరాలతో రచించలేనిది, మాటలతో నిర్వచించలేనిది, సీతక్కతో నా అనుబంధమని,ప్రతి రాఖీ పౌర్ణమినాడు ఆ బంధం మరింతగా వికసిస్తూనే ఉంటుంది' అని. సీతక్కతో ఉన్న అనుబంధాన్ని సిఎం రేవంత్ గుర్తుచేసుకున్నారు. తనకు రాఖీ కట్టిన మంత్రి కొండా సురేఖ, సీనియర్ నాయకురాలు గీతారెడ్డి, మహిళా కమిషన్ ఛైర్మన్ నేరెళ్ల శారద, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ సుజాతకు ఈ సందర్భంగా సీఎం ధన్యవాదాలు తెలిపారు. కాగా, సిఎం రేవంత్‌రెడ్డికి బ్రహ్మకుమారీస్ బృందం రాఖీ కట్టింది. బీసీ కమిషన్,విద్యా కమిషన్,శిశు సంక్షేమాభివృద్ధి కమిషన్,రైతు కమిషన్‌కు చెందిన మహిళా సభ్యులు, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతారావు, ఇతర మహిళా నాయకులు సిఎం రేవంత్‌రెడ్డికి రాఖీ కట్టారు. మలక్‌పేట ప్రభుత్వ అంధ బాలికల పాఠశాల విద్యార్థులు సిఎంకు రాఖీ కట్టారు.

## ఇక భారీగా సోలార్ విద్యుదుత్పత్తి చర్యలు

>> వివరాలు పంపాలని చెప్పారు. అలాగే ఇరిగేషన్, ఆర్ అండ్ బి శాఖల పరిధిలో ఖాళీ స్థలాలు ఉన్నాయని, వాటి వివరాలు సైతం సమర్పించాలని సూచించారు. కాగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ ఓ ఎఫ్ ఆర్ కింద పంపిణీ చేసిన 6.70 లక్షల ఎకరాల భూముల్లో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. నల్లమల డిక్లరేషన్ లో భాగంగా ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గంలో ప్రారంభించగా, ఆదిలాబాద్ జిల్లాలో మరి కొన్ని ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేసే ఆలోచనలలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని, ఎక్కడ అలసత్వం ప్రదర్శించకుండా వారంలోగా కలెక్టర్లు వివరాలు పంపపాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫారుకి, రెడ్కో సిఎండి అనిలా తదితరులు పాల్గొన్నారు.

## అనంతనాగ్‌కు తొలిసారిగా చేరిన గూడ్స్‌రైలు

**శ్రీనగర్, ఆగస్టు 9:** జమ్మూకశ్మీర్ చరిత్రలో తొలిసారిగా ఒక సరుకు రవాణా రైలు (గూడ్స్ రైలు) కశ్మీర్ లోయలోని అనంతనాగ్ పట్టణానికి చేరుకుంది. ఈ పరిణామంతో, ఉధంపూర్‌శ్రీనగర్ బారాముల్లా రైల్ లింక్ ప్రాజెక్టులో అత్యంత కీలకమైన బనిహాల్ -సంగల్దాన్-రియాసి-కాత్రా సెక్షన్ అధికారికంగా కార్యకలాపాలు ప్రారంభించినట్లయింది. ఈ విజయంతో కశ్మీర్ లోయ భారత రైల్వేల సరుకు రవాణా కారిడార్‌తో నేరుగా అనుసంధానమైంది. ఈ కొత్త రైలు మార్గం వల్ల కశ్మీర్ ఆర్థిక వ్యవస్థకు భారీ ఊతం లభించనుంది. ఇప్పటివరకు సరుకుల రవాణాకు శ్రీనగర్, జమ్మూ జాతీయ రహదారిపైనే ఆధారపడాల్సి వచ్చేది. అయితే, కొండచరియలు విరిగిపడటం, వాతావరణ సమస్యల వల్ల ఈ రహదారి తరచూ మూతపడేది. దీంతో రవాణాలో తీవ్ర అనిశ్చితి నెలకొనేది. ఇప్పుడు రైలు మార్గం అందుబాటులోకి రావడంతో ఆ కష్టాలకు తెరపడినట్లయింది. రవాణా ఖర్చులు గణనీయంగా తగ్గనుండటంతో పాటు, ఏడాది పొడవునా దేశంలోని ఏ ప్రాంతం నుంచైనా కశ్మీర్‌కు, ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు సరుకులను సులభంగా చేరవేయవచ్చు. ముఖ్యంగా, లోయలో భారీగా పండే యాపిల్స్ వంటి ఉద్యాన ఉత్పత్తులను దేశంలోని ఇతర మార్కెట్లకు వేగంగా తరలించేందుకు మార్గం సుగమమైంది. కాగా ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమృత్‌సర్, శ్రీ మాతా వైష్ణో దేవి కాత్రా మధ్య నడిచే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును వర్చువల్‌గా ప్రారంభించనున్నారు.

## గోల్కొండ కోటలో పంద్రాగస్టు వేడుకలు

>> క్రమంలో ఈ ఏడాదికి సంబంధించిన ఏర్పాట్లు వారం రోజుల ముందుగానే మొదలయ్యాయి. సిఎం రేవంత్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురు వేయనుండగా మంత్రులతో పాటు ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొనున్నారు. ఈ సంద ర్భంగా వేడుకలు జరిగే ప్రాంతంలో ఆగస్టు 15వ తేదీ ఉదయం నుంచి కార్యక్రమం ముగిసే వరకు నిషేధాజ్ఞలు విధిస్తూ కమిషనర్ ఆనంద్ ఆదేశా లు జారీ చేశారు. ఈ వేడుకలకు వచ్చే వారు తమకు కేటాయించిన మార్గాలలోనే రావాల్సి వుం టుందని, వాహనాలు కూడా తమకు కేటా యించిన ప్రాంతాలలోనే నిలపాల్సి వుంటుం దని కమిషనర్ తెలిపారు. బందోబస్తులో వున్న పోలీసులకు అందరు సహకరించాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్సీలపై అనర్హత వేటు?

>> ఎంఎల్‌ఏ కోటాలో ఎన్నికై న ఎగ్గె మల్లేశం పదవీకాలం ఇప్పటికే పూర్తయింది. పట్నం మహేందర్‌రెడ్డి (రంగారెడ్డి), భానుప్రసాద్ (కరీంనగర్), కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి (మహబూబ్‌నగర్), దండే విఠల్ (ఆదిలాబాద్) పదవిలో కొనసాగుతున్నారు. వీరి పదవీకాలం 2028 జనవరిలో ముగుస్తుంది. వారిని అనర్హులుగా ప్రకటించాలని బిఆర్‌ఎస్ సుప్రీం కోర్టును ఆశ్రయిస్తోంది.

## గడువులోగా 'స్థానికం'!

>> శాతం అమలు చేసేలా పార్టీలపై ఒత్తిడి తేవాలనే నిర్ణయానికి వచ్చింది. 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 23 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆనాటి ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. కొన్ని జిల్లాల్లో బిసిలకు రిజర్వు చేసిన స్థానాలతో పాటు జనరల్ స్థానాల్లోనూ బీసీలు పార్టీపరమైన మద్దతుతో ఎక్కువ మంది గెలిచారు. ఇప్పుడు కూడా అదే పద్ధతిలో పాత రిజర్వేషన్లనే అమలు చేస్తూనే చాలా చోట్ల బిసిలకు జనరల్ స్థానాల్లో పోటీ చేసే అవకాశం ఇవ్వడం ద్వారా ప్రభుత్వపరంగా అనుకున్నది సాధించేందుకు అవకాశం ఉందని యోచిస్తోంది. ఈ మేరకు సోమవారం లేదా మంగళవారం గాంధీభవన్‌లో కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ(పిఏసి) సమావేశం నిర్వహించుకుని స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం సిఎం రేవంత్‌రెడ్డి ముందుకు సాగనున్నారు.

## వారం - వర్జ్యం

**10-08-2025, ఆదివారం**
**శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, శ్రావణ మాసం, దక్షిణాయణం**
**వర్ష ఋతువు, కృష్ణపక్షం**
కృ.పాడ్యమి మ.12.08
ధనిష్ఠ మ.1.50
వర్జ్యం : రా.8.46-10.19
దు.సా.4.50-5.41
శుభసమయం:సా.6.30-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది. వస్తు లాభం.

**వృషభం :** వివాహ, ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మిథునం:** ఆకస్మిక ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడుతాయి.

**కర్కాటకం:** ఇంటా బయటా అనుకూల స్థితి. జీవితభాగస్వామి సలహా తీసుకుంటారు.

**సింహం:** ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం తగదు. భూవివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**కన్య :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. చాకచక్యంగా వ్యవహరించి కార్యక్రమాలు పూర్తిచేస్తారు.

**తుల :** నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం:** చేపట్టిన పనులలో కొద్దిపాటి ఒడిదుడుకులు ఎదురవుతాయి. అయినా ఏమాత్రం ధైర్యాన్ని కోల్పోరు.

**ధనుస్సు:** ఆరోగ్యకరమైన నూతన ప్రణాళికలు రూపొందించుకుంటారు. ధనలాభం.

**మకరం:** కార్యాలయంలో సానుకూల వాతావరణం నెలకొని ఉంటుంది. వాహనయోగం.

**కుంభం:** మానసిక ప్రశాంతత లోపిస్తుంది. జాగ్రత్త వహించండి. ప్రయాణాలు.

**మీనం :** శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. వివాదాలు తీరి ప్రశాంతత లభిస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఉరుములు.. పిడుగులు



శనివారం హైదరాబాద్‌లో వరద నీటిలో వాహనదారుల అవస్థలు

>> అంబర్‌పేట్ నుంచి ఎల్బీనగర్ మీదుగా నగరంలోకి వచ్చే మార్గాల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. హయత్‌నగర్, అబ్దుల్లాపూర్ మెట్, వనస్థలిపురం, నాగోల్, ఉప్పల్, ఎల్బీనగర్, బీఎన్ రెడ్డి నగర్ వంటి శివారు ప్రాంతాల్లో అతి భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నాదర్‌గుల్‌లో 80 మి.మీ., హయత్‌నగర్‌లో 75 మి.మీ. చొప్పున వర్షం కురిసినట్లు అధికారులు తెలిపారు. ఈ భారీ వర్షానికి సైదాబాద్‌లోని రెడ్డి కాలనీ పూర్తిగా నీట మునిగింది. ఇళ్లలోకి వరద నీరు చేరడంతో స్థానికులు బయటకు రాలేక తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. భాగ్యలత వద్ద కూడా రోడ్డుపై నీరు నిలవడంతో వాహనాలు నత్తనడకన కదిలాయి. నగరంలోని సికింద్రాబాద్, తార్నాక, అమీర్‌పేట్, కూకట్‌పల్లి, మియాపూర్, గచ్చిబౌలి, మెహిదీపట్నం, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, కోఠి, అబిడ్స్ సహా దాదాపు అన్ని ప్రధాన ప్రాంతాల్లో వర్షం ప్రభావం చూపింది. రోడ్లన్నీ చెరువులను తలపించడంతో అనేక చోట్ల జనజీవనం స్తంభించింది. సమాచారం అందుకున్న అధికారులు, సహాయక చర్యలు చేపట్టి, వరద నీటిని తొలగించే పనుల్లో నిమగ్నమయ్యారు. హైడ్రా, జిహెచ్‌ఎంసీ, పోలీసులు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. పట్టణంలోని పలు కాలనీల్లోకి వరద నీరు చేరి చెరువులను తలపిస్తున్నాయి. రోడ్లపై వర్షపు నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాష్ట్రంలో 15వ తేదీ వరకు అంతా భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. హైదరాబాద్‌కు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. జర భద్రంగా ఉండాలని ప్రజలకు సూచించింది. ఆదివారం నుంచి మూడు రోజుల పాటు క్యుములోనింబస్ మేఘాలతో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఆదివారం రాష్ట్రంలోని నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్క భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదులుగాలులు వీస్తాయని ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దీంతో పాటుగా మరో రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని 21 జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. కాగా, 13వ తేదీన పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, దీంతో మరో నాలుగు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. 13, 14, 15 తేదీలలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు వాతావరణ కేంద్రం ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. వారం రోజుల పాటు వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. కాగా, రాష్ట్రంలో శనివారం రాత్రి 8 గంటల వరకు వనపర్తి జిల్లాలోని గోపాల్ పేటలో అత్యధికంగా 103.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్‌లో 75.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని అధికారులు వెల్లడించారు. ఈ వర్షాకాలంలో ఇప్పటి వరకు మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిలాల్లో లోటు వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ గణాంకాలు చెపుతున్నాయి.




శనివారం ఎర్రవల్లిలో కెసిఆర్‌కు రాఖీ కడుతున్న సోదరీమణి

## కెసిఆర్‌కు రాఖీలు కట్టిన సోదరీమణులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు9:** బిఆర్‌ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు తన సోదరీమణులు రాఖీలు కట్టారు. రక్షాబంధన్ సందర్భంగా కెసిఆర్ అక్కలు లక్ష్మీబాయి, జయమ్మ,చెల్లెలు వినోదమ్మ శనివారం ఎర్రవల్లిలోని ఆయన నివాసానికి వెళ్లారు. కెసిఆర్‌కు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కెసిఆర్‌ను తన అక్కా చెల్లెళ్లు ఆశీర్వదించారు.

## కెటిఆర్‌కు రాఖీ కట్టలేకపోయిన కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు9:** రాష్ట్ర మంతా రాఖీ పౌర్ణమి వేడుకలు జరుపుకుంటుండగా... ప్రతీ రాఖీకి తమ అనుబంధాన్ని చాటే అన్నా చెల్లెళ్లు మాత్రం దూరంగా ఉన్నారు. ప్రతి ఏటా అన్నకు క్రమం తప్పకుండా రాఖీ కట్టే చెల్లెమ్మ... ఈసారి ఎడబాటును చూడాల్సిన పరిస్థితి వచ్చింది. కెటిఆర్-కవితల మధ్య ఈ ఏడాది మరింత దూరం పెరిగినట్లు కనిపిస్తోంది. రాఖీ పౌర్ణమి సందర్భంగా అన్నకు రాఖీ కట్టేందుకు వస్తానంటే తాను హైదరాబాద్‌లో లేనని, కలవలేనని చెప్పినట్లుగా కవిత సన్నిహిత వర్గాలు పేర్కొన్నారు. రాఖీ సెలబ్రేషన్స్ గురించి కొందరు విలేకరులు ఆమెను అడగ్గా అన్న కెటిఆర్ బెంగుళూరులో ఉన్నట్లు చెప్పారని,ప్రస్తుతం తాను హైదరాబాద్‌లో అందుబాటులో లేనని మెసేజ్ పెట్టారని తెలిపారు. అందుకే రాఖీ వేళ అన్నకు దూరంగా ఉండాల్సిన పరిస్థితి ఉందని చెప్పుకొచ్చారు. కెటిఆర్ బెంగుళూరులో ఉండటమే ఇందుకు కారణమా? లేక కొన్నాళ్లుగా పార్టీ పరంగా నెలకొన్న విబేధాలు కారణంగా నిలిచాయా? అని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.



శనివారం హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయిన ఎన్టీపిసి బృందం

## తెలంగాణలో ఎన్టీపిసి రూ.80వేల కోట్ల పెట్టుబడి

### సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎన్టీపిసి బృందం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు9:** తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు ఎన్టీపీసీ ముందుకు వచ్చింది. సోలార్,విండ్ విద్యుత్ ప్రాజెక్టుల్లో దాదాపు రూ.80 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఎన్టీపీసీ సీఎండి ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి వివరించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శనివారం ఎన్టీపీసీ సీఎండీ గురుదీప్ సింగ్ బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగంలో పెట్టుబడులకు సుముఖంగా ఉన్నట్లు ఈ సందర్భంగా ఎన్టీపీసీ బృందం సిఎంకు వివరించింది. ఫ్లోటింగ్ సోలార్ ఉత్పత్తికి సంబంధించి రాష్ట్రంలో 6700 మెగావాట్ల సామర్థ్యానికి అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎన్టీపీసీకి అన్ని విధాలా సహకరించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## బిసి సిఎం ఖాయం

>> కిషన్ రెడ్డి లాక్కున్నారని అన్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపికపై సర్వే జరుగుతుందని, నోటిఫికేషన్ వచ్చాకే అభ్యర్థి ఎంపిక ఉంటుందన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే చనిపోతే పోటీ పెట్టకుండా ఉండే సాంప్రదాయాన్ని కెసిఆర్ బ్రేక్ చేశారని, లోకల్ బాడీ ఎన్నికల్లో మా గెలుపు నల్లేరు మీద నడకే అన్నారు.

## సినీ కార్మికుల వేతనాలపై తొలగని ప్రతిష్టంభన

>> శాతం, రెండవ ఏడాది 5 శాతం, మూడవ ఏడాది మరో 5 శాతం చొప్పున వేతనం పెంచడానికి సుముఖత వ్యక్తం చేశారు. అదేవిధంగా, రోజుకు రూ. 1000 లేదా అంతకన్నా తక్కువ వేతనం పొందుతున్న కార్మికులకు మొదటి ఏడాది 20 శాతం, మూడవ ఏడాది 5 శాతం పెంచనున్నట్లు తెలిపారు. వీరికి రెండవ ఏడాది వేతన పెంపు ఉండదని స్పష్టం చేశారు. అయితే, చిన్న బడ్జెట్ సినిమాలకు పాత వేతనాలే కొనసాగుతాయని, నాలుగు షరతులకు ఒప్పుకుంటేనే ఈ పెంపు అమలవుతుందని నిర్మాతలు తెలిపారు. ఫిల్మ్ ఛాంబర్ సెక్రటరీ దామోదర్ ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ నిర్మాతలు ఇప్పటికే ఫెడరేషన్ ముందు ఉంచిన కొన్ని నిబంధనలకు వారు అంగీకారం తెలిపితేనే ఈ కొత్త వేతనాలు అమలవుతాయని స్పష్టం చేశారు.

ఈ నిర్ణయంతో బంతి ఫెడరేషన్ కోర్టులోకి వెళ్లినట్లయింది. ఈ మీడియా సమావేశంలో ప్రముఖ నిర్మాతలు విశ్వప్రసాద్, నాగవంశీ, మైత్రీ మూవీ మేకర్స్ నవీన్, సుధాకర్ చెరుకూరి, రాధామోహన్, సాహు గారపాటి, ఎస్.కె.ఎన్, బాపినీడు, చెర్రీ తదితరులు పాల్గొన్నారు. అయితే, నిర్మాతల షరతులు ఫెడరేషన్‌ను విభజించేలా, యూనియన్ల ఐక్యతను దెబ్బతీసేలా ఉన్నాయని ఫెడరేషన్ నేతలు ఆరోపించారు. 13 సంఘాలకు చెందిన రోజువారీ కార్మికులందరికీ ఒకే విధమైన వేతన పెంపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిర్మాతల ప్రతిపాదనలను తిరస్కరిస్తూ, తమ ఆందోళనను ఆదివారం నుంచి మరింత తీవ్రతరం చేయనున్నట్లు ఫెడరేషన్ నేతలు ప్రకటించారు.

**వేతనాల పెంపుపై ఎలాంటి హామీ ఇవ్వలేదన్న మెగాస్టార్**

టాలీవుడ్ సినీ కార్మికుల వేతనాల పెంపు అంశంలో తనపై జరుగుతున్న ప్రచారాన్ని మెగాస్టార్ చిరంజీవి తీవ్రంగా ఖండించారు. ఫిలిం ఫెడరేషన్ ప్రతినిధులతో సమావేశంలో, సినీ కార్మికులకు 30 శాతం వేతనాలు పెంపుపై తాను హామీ ఇచ్చినట్టు వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ఓ అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఫిలిం ఫెడరేషన్‌కు చెందిన కొందరు సభ్యులు తనను కలిశారనీ... వారి డిమాండ్లకు తాను అంగీకరించి, షూటింగ్స్ త్వరలో ప్రారంభిస్తానని హామీ ఇచ్చాననీ... మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందని చిరంజీవి తన ప్రకటనలో తెలిపారు. "నేను ఫెడరేషన్ నుంచి ఎవరినీ కలవలేదు. అసలు వాస్తవాలు వెల్లడించడానికే ఈ ప్రకటన చేస్తున్నాను" అని ఆయన స్పష్టం చేశారు. ఇది మొత్తం పరిశ్రమకు సంబంధించిన సమస్య అని, ఏ ఒక్క వ్యక్తి ఏకపక్షంగా హామీలు ఇచ్చి పరిష్కరించలేరని ఆయన అభిప్రాయపడ్డారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ఫిలిం ఛాంబర్ అత్యున్నత సంస్థ అని, ఆ సంస్థ మాత్రమే కార్మిక సంఘాలతో, ఇతర భాగస్వాములతో చర్చలు జరిపి న్యాయమైన పరిష్కారం కనుగొంటుందని చిరంజీవి వివరించారు. అలాంటి పరిష్కారం లభించే వరకు ఇలాంటి నిరాధారమైన, దురుద్దేశపూర్వకమైన ఆరోపణలు చేయడం సరికాదని ఆయన హితవు పలికారు. పరిశ్రమలో గందరగోళం సృష్టించే ఇలాంటి కథనాలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని ప్రకటనలో తేల్చిచెప్పారు.

## పహల్గాం ఘటనతో నిలిచిపోయిన పోస్టల్ సేవలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** ఓ వైపు దేశవ్యాప్తంగా ప్రజలందరూ రక్షాబంధన్‌ను వేడుకగా జరుపుకొంటున్నారు. మరో వైపు తన సోదరుడికి రాఖీ కట్టేందుకు ఓ సోదరి దాదాపు 14 ఏళ్లుగా ఎదురు చూస్తోంది. 14 ఏళ్లుగా పాక్‌లోని సెంట్రల్ జైల్లో మగ్గిపోతున్న తన సోదరుడు తిరిగొచ్చే వరకు ఎవరికీ రాఖీ కట్టకుండా అతడి కోసం ఎదురు చూస్తుంటానని భీష్మించుకుని కూర్చుంది. మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్‌కు చెందిన ప్రసన్నజిత్ రంగారీ అనే బిఫార్మసీ విద్యార్థి కొన్నేళ్ల క్రితం ఇంటి నుంచి అదృశ్యమయ్యాడు. ఎంత వెతికినా అతడి జాడ తెలియకపోవడంతో ఏదైనా ప్రమాదంలో మృతి చెంది ఉంటాడని కుటుంబం భావించింది. అయితే 2021లో పాక్ చెర నుంచి విడుదలైన ఓ భారత ఖైదీ ప్రసన్నజిత్ రంగారీ కుటుంబాన్ని కలిసి ప్రసన్నజిత్ మరణించలేదని 2019 నుంచి పాక్ చెరలో ఉన్నాడని తెలిపాడు. ప్రస్తుతం లాహోర్‌లోని కోట్ లఖ్‌పత్ జైల్లో ఉన్న అతడి పేరును కూడా అక్కడి అధికారులు మార్చేశారని పేర్కొన్నారు. ప్రసన్నజిత్ రంగారీ పాక్‌లోకి అక్రమంగా ప్రవేశించడానికి ప్రయత్నిస్తుండగా అధికారులు అతడిని అదుపులోకి తీసుకున్నట్లు సదరు వ్యక్తి పేర్కొన్నారు.

నాటి నుంచి తన సోదరుడిని విడిపించాలని కోరుతూ అతడి సోదరి సంఘమిత్ర విదేశాంగ కార్యాలయాల చుట్టూ తిరుగుతోంది. కొద్ది కాలం కిందట తమ తండ్రి చనిపోయాడని, తల్లి కూడా అనారోగ్యంతో బాధపడుతోందని ఆమె పేర్కొంది. పహల్గాం ఉగ్రదాడి కారణంగా పోస్టల్ సేవలు నిలిచిపోవడంతో తాను రాసిన లేఖను తన సోదరుడికి పంపించలేకపోయినట్లు సంఘమిత్ర ఆవేదన వ్యక్తం చేసింది.

## ఆర్జీకర్ మృతురాలి కేసులో న్యాయం చేయాలని జూనియర్ వైద్యుల నిరసన..

**కోల్‌కతా, ఆగస్టు 9:** తమ కుమార్తె కేసులో తగిన న్యాయం చేయాలని శాంతియుతంగా నిరసన చేపట్టిన తమపై పోలీసులు లాఠీఛార్జి చేశారని ఆర్జీకర్ మృతురాలి తల్లి ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం చేయాలని అడిగినందుకు వారు తమ రక్తాన్ని కళ్లచూశారన్నారు. వైద్యురాలి హత్యాచార ఘటన జరిగి ఏడాది కావడంతో 'నబన్నాఅభియాన్' పేరుతో జూనియర్ వైద్యులు శనివారం రాష్ట్రంలో పలుచోట్ల ర్యాలీలు నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆర్జీకర్ మృతురాలి తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమైన ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పదవి నుంచి దిగిపోవాలని డిమాండ్ చేస్తూ నిరసనకారులు రాష్ట్ర సచివాలయంలోకి ప్రవేశించడానికి ప్రయత్నించారు. పోలీసులు ఆందోళనకారులపై లాఠీ చార్జి చేశారు. ఇందులో మృతురాలి తల్లిదండ్రులు గాయపడినట్లు బిజెపి నేత సువేందు అధికారి తెలిపారు. శాంతియుత ర్యాలీ చేయడానికి కోర్టు అనుమతి తీసుకున్నప్పటికీ పలు ప్రాంతాల్లో పోలీసులు తమ ర్యాలీని అడ్డుకోవడానికి ప్రయత్నించినట్లు మృతురాలి తల్లి ఆరోపించారు. ఈ నిరసన కార్యక్రమంలో పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు. గతేడాది ఆగస్టు 9వ తేదీ రాత్రి ఆర్జీ కర్ ఆసుపత్రి ఆవరణలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన ప్రకంపనలు సృష్టించిన విషయం తెలిసిందే.

# గోవాలో టూరిస్టులపై ఆగని దాడులు

## హైదరాబాద్ జంటపై దాడికి దిగిన అద్దె వాహనాలిచ్చే కంపెనీ ఉద్యోగులు

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** గోవాలో టూరిస్టులపై స్థానిక వ్యాపారులు, హోటళ్ల నిర్వాహకులు, అద్దె వాహనాలు ఇచ్చే కంపెనీల సిబ్బంది దాడుల పరంపర కొన సాగుతూనే వుంది. యేదాది క్రితం ఏపీకి చెందిన ఓ జంటపై ఇదే విధంగా హోటల్‌కు చెందిన కొందరు దాడిచేయగా ఓ వ్యక్తి అన్యాయంగా చనిపోయాడు. ఈ దాడిలో అతని భార్య తీవ్రంగా గాయ పడింది. ఇక తాజాగా హైదరాబాద్‌కు చెందిన ఓ జంట సెలవుల కోసం రెండు రోజుల క్రితం గోవాకు వెళ్లగా శనివారం నాడు వారికి భయా నక అనుభవం ఎదురయ్యింది. దంపతులు ఓ ద్విచక్ర వాహనాన్ని అద్దెకు తీసుకుని కొంతదూరం వెళ్లి వచ్చాక ఆ వాహనాన్ని కంపెనీకి ఇచ్చారు. ఈ సందర్భంగా అదనంగా 200 రూపాయలు ఇవ్వాలని అక్కడి ఉద్యోగులు డిమాం డ్ చేయగా ఇందుకు దంపతులు అంగీకరించలేదు. దీంతో ఆ కంపెనీ ఉద్యోగులు దంపతులపై విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ దాడిలో భర్త తలకు గాయాలు తగలగా గర్భిణీ అయిన భార్య ముఖంపై గాయాల య్యాయి. దీనిపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని విచారణ చేబట్టారు. బాధితులను ఆసుపత్రికి తరలించారు.

# 73 యేళ్లు వచ్చాయి.. రాజకీయాలు వద్దు అనుకుంటున్నా

## మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే చామ కూర మల్లారెడ్డి రాజకీయాలపై ఆసక్తికర వ్యాఖ్య లు చేశారు. తాను ఇప్పటి కైతే బీఆర్ఎస్‌లోనే ఉన్నాను.. వచ్చే ఎన్నికల నాటికి రాజకీయాల నుంచి శాశ్వతంగా వైదొలిగే ఆలోచనతో ఉన్నానని మనసు లో మాట బయట పెట్టా రు. రాఖీ పండుగ సంద ర్భంగా తన అక్కా చెల్లెళ్లతో రాఖీ కట్టిం చుకున్న అనంతరం శని వారం తన కార్యా లయం లో మీడియాతో మాట్లా డారు. రాఖీ పండగనాడే తనకు ఎంతో ఇష్టమన్న మల్లారెడ్డి.. ఈ పండుగ నాడే తన ఇంజినీరింగ్ కళాశాలలు ప్రారంభించానని చెప్పారు. రాజకీయంగా బిజెపి వైపా, టీడీపీ వైపా, బీఆర్ఎస్ పార్టీల వైపా అన్నది కాదని.. తాను ఇప్పటికీ కూడా బిఆర్ఎస్‌లోనే ఉన్నానని మల్లారెడ్డి చెప్పారు. తనకు 73 సంవత్సరాలు వచ్చాయని.. ఇంకా ఏ వైపునకు చూడాల్సిన అవసరం ఏముందని మీడియా ప్రతినిధులను ప్రశ్నించారు. 'ఎంపి, ఎమ్మెల్యే, మంత్రిని అయ్యా. ఇంకా మూడేళ్లు రాజకీయాల్లో ఉంటా' అని చెప్పు కొచ్చారు. అసలు తాను రాజకీయమే వద్ద నుకుంటున్నానని తెలిపారు. కాలేజీలు, యూనివర్సిటీలు నడిపిద్దామని అనుకుంటున్నానని ఆయన అన్నారు.

# కవ్వాల్ అటవీప్రాంతంలో అధికారులు, గిరిజనుల మధ్య ఘర్షణ

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కవ్వాల్ అటవీ ప్రాంతంలో పులుల సంరక్షణ కేంద్రం పరిధిలో గల జన్నారం అటవీ డివిజన్‌లో గిరిజనులకు, అటవీ శాఖ అధికారులకు మధ్య శుక్రవారం సాయంత్రం పోడు భూమి విషయమై ఘర్షణ తలెత్తింది. కవ్వాల్ సెక్షన్‌లోని పాలగోరి అటవీ ప్రాంతంలో సిర్పూర్ (యు)కు చెందిన కొందరు గిరిజనులు గుడిశెలు వేసుకోవడం, వాటిని అటవీ శాఖ అధికారులు తొలగించ డం జరుగుతోంది. ఇదే క్రమంలో శుక్రవారం సాయంత్రం అటవీ శాఖ అధికారులు మరోసారి ఇక్కడ వెలసిన గుడిశెలను తొలగించేందుకు వెళ్లగా గుడిసెల్లో వున్న గిరిజనులు అధికారులపై దాడికి యత్నించారు.

దీంతో అటవీ శాఖ అధికా రులు కొంత వెనక్కు తగ్గి దీనిపై పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఫిర్యాదు మేరకు మంచిర్యాల డిఎస్‌పి భాస్కర్‌తోపాటు దండేపల్లి పోలీ సులు పెద్ద సంఖ్యలో ఘటనా స్థలికి చేరుకుని గిరిజనులను అదుపులోకి తీసుకున్నారు. ఇక్కడ గల సర్వే నంబర్ 112లో గల భూమి తమదేనని గిరిజనులు వాదిస్తుండగా ఈ భూమి రికార్డుల ప్రకారం అటవీ శాఖకు చెందినదని ఈ విభాగం అధికారులు చెబుతున్నారు.

చివరకు పోలీసుల జోక్యంతో గిరిజనులు శాంతించి అక్కడి నుంచి వైదొలగారు. దీనిపై అటవీ శాఖ అధికారులతో పాటు రెవెన్యూ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిం చుకోవాలని పోలీసులు గిరిజనులను కోరారు. అటవీ శాఖ అధికారులపై దాడులకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని డిఎస్‌పి భాస్కర్ హెచ్చరించారు.

# రాష్ట్రంలో సోలార్ టెండర్లకు స్టే

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సోలార్ టెండర్ల వ్యవహారంపై హైకోర్టు స్టే విధించింది. పీఎం సూర్యఘర్ కింద 2 కిలోవాట్ల రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లతో పాటు, పీఎం కుసుమ్ పథకంలో భాగంగా 7.5 కిలోవాట్ల సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు తెలంగాణ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (రెడ్కో) గత నెలలో ఈ టెండర్లను పిలిచింది. అయితే ఈ టెండర్లకు సంబంధించి నాలుగు బడా కంపెనీలకు కట్టబెట్టే ప్రయత్నం చేయడంపై తెలంగాణ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ అభ్యంతరం వ్యక్తం చేసింది.

ఈ టెండర్ల కేటాయింపు కోసం పలు గ్రామాలను కలిపి ఒకే క్లస్టర్‌గా రెడ్కో అధికారులు ఏర్పాటు చేశారు. ప్రతి క్లస్టర్‌కు ఇద్దరు బిడ్డర్లు మాత్రమే ఎంపిక చేశారు. ఫైనాన్షియల్ అర్హతల పేరుతో ఇతరులను పక్కనపెట్టారు. ఈ నేపథ్యంలో కొందరు బిడ్డర్లకు రెండు క్లస్టర్లను కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ హైకోర్టులో అసోసియేషన్ రిట్ పిటిషన్లు దాఖలు చేసింది. వాటిపై విచారించిన హైకోర్టు స్టే విధిస్తూ నిర్ణయం తీసుకుంది.


# రౌండ్‌ట్రిప్ ప్యాకేజీలో రైలుఛార్జీల్లో రాయితీ

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** దసరా పండుగ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని తగ్గించేందుకు రైల్వేశాఖ రౌండ్ ట్రిప్ ప్యాకేజీని ప్రకటించింది. 20శాతం వరకు ఛార్జీల్లో రాయితీ ఉంటుందని భారత రైల్వేశాఖ శనివారం పేర్కొంది. ఆగస్టు 14నుంచి ఈ కొత్త పథకం బుకింగ్‌లు ప్రారంభమవుతాయని, ఒకసారి కన్‌ఫర్మ్ అయితే రీఫండ్ ఉండదని తేల్చింది. ప్రయాణికులకు ఇబ్బందులు లేని బుకింగ్ అనుభవాన్ని అందించే లక్ష్యంతో రౌండ్‌ట్రిప్ ప్యాకేజీ సరికొత్త పథకాన్ని ప్రయోగాత్మకంగా ఏర్పాటుచేసినట్లు వివరించింది. ఈ పథకం కింద ప్రయోజనం పొందాలంటే ప్రయాణికులు కొన్ని నిబంధనలు పాటించాల్సి ఉంటుందని, వెళ్లే ప్రయాణానికి, తిరుగు ప్రయాణానికి ఒకేసారి టికెట్లు బుక్ చేసుకోవాలని వెల్లడించింది. ప్రయాణీకుల వివరాలు, క్లాస్, బయలుదేరే స్థానం,గమ్యస్థానం రెండింటికీ ఒకేలా ఉండాలని స్పష్టం చేసింది. నిర్దిష్ట తేదీలలో ప్రయాణించే వారికి స్కీం వర్తిస్తుంది. అక్టోబర్ 13 నుంచి 26 నడుమ వెళ్లే ప్రయాణీకులకు అందుబాటులో ఉంటుంది. అనంతరం నవంబర్ 17 నుంచి డిసెంబర్ 1 మధ్య తిరుగు ప్రయాణానికి కనెక్టింగ్ జర్నీ ఫీచర్‌ను ఉపయోగించి టికెట్లు రిజర్వ్ చేసుకోవాలి. అయితే అడ్వాన్స్ రిజర్వేషన్ పీరియడ్ (ఏఆర్‌పీ) వర్తించదని రైల్వే స్పష్టం చేసింది. రీఫండ్, టికెట్లలో ఎలాంటి మార్పులు చేయడానికి వీలుండదని, రెండు వైపులా కన్ఫర్మ్ అయిన టికెట్లకు మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుంది. ఫ్లెక్సీ ఫేర్ విధానం ఉన్న రైళ్లు మినహా అన్ని రైళ్లు, అన్ని క్లాసులలో ప్రయాణించవచ్చని వివరించింది.ఆన్‌లైన్, ఆఫ్‌లైన్.. ఏ పద్ధతిలోనైనా టికెట్లు బుక్ చేసుకోవచ్చు. అయితే రెండు టికెట్లనూ ఒకే విధానంలో బుక్ చేయాల్సి ఉంటుందని రైల్వేశాఖ వెల్లడించింది.

# లిథియం లోపం వల్లే అధికశాతం అల్జీమర్స్!

## హార్వర్డ్ శాస్త్రవేత్తల పరిశోధనల్లో వెల్లడి

**న్యూయార్క్, ఆగస్టు 9:** ప్రపంచవ్యాప్తంగా లక్షల మందిని వేధిస్తున్న మతిమరుపు వ్యాధి 'అల్జీమర్స్'కు శరీరంలో ఒక సాధారణ లోహం లోపించడమే కీలక కారణం కావచ్చని ఓ సంచలన అధ్యయనం వెల్లడిం చింది. దశాబ్ద కాలం పాటు సాగిన ఈ పరిశోధనలో హార్వర్డ్ మెడికల్ స్కూల్ శాస్త్రవేత్తలు కీలక సమస్యను గుర్తించారు. మెదడులో సహజంగా ఉండే లిథియం అనే లోహం తగ్గడమే అల్జీమర్స్‌కు దారితీసే తొలి మార్పులలో ఒకటని తేల్చారు. మెదడులోని అన్ని ప్రధాన కణాల సాధారణ పనితీరును లిథియం కాపాడుతుందని, నరాలు దెబ్బ తినకుండా నివారిస్తుందని ఈ అధ్యయనం మొదటి సారిగా చూపించింది. ఆరోగ్యవంతులు, మతిమరుపు తొలిదశలో ఉన్నవారు, అల్జీమర్స్ ముదిరిన వారి నుంచి మెదడు, రక్త నమూనాలను సేకరించి, సుమారు 30 రకాల లోహాల స్థాయిలను శాస్త్రవేత్తలు విశ్లేషించారు. అడ్వాన్స్‌డ్ మాస్ స్పెక్ట్రోస్కోపీ అనే పద్ధతిని ఉపయోగించి చేసిన ఈ పరిశీలనలో, కేవలం లిథియం స్థాయిలలో మాత్రమే స్పష్టమైన తేడాలు కనిపించాయి. అల్జీమర్స్‌కు సంకేతంగా భావించే అమైలాయిడ్ ఫలకాలతో లిథియం బందీ కావడం వల్ల మెదడులో దీని స్థాయిలు తగ్గుతున్నట్టు కొన్ని కేసుల్లో గుర్తించారు. అయితే, లిథియం ఒరొటేట్ అనే కొత్త రకం లిథియం సమ్మేళనం ఈ ఫలకాలకు చిక్కకుండా, ఎలుకల్లో జ్ఞాపకశక్తిని పునరుద్ధరించగలదని పరిశోధకులు తేల్చారు. సాధారణంగా మానసిక వ్యాధుల చికిత్సకు లిథియంను అధిక మోతాదులో వాడతారు. కానీ, అది వృద్ధులకు విషపూరితం కావచ్చు. ఇప్పుడు కనుగొన్న లిథియం ఒక రొటేట్ మోతాదులో వెయ్యోవంతుతోనే పనిచేస్తుం డటం విశేషం. వాతావరణం నుంచి మనకు లభించే ఐరన్, విటమిన్ సి వంటి పోషకాల మాదిరిగానే లిథియం కూడా ముఖ్యమైనదని తేలిందని అధ్యయన సీనియర్ రచయిత బ్రూస్ యాంక్నర్ తెలిపారు. లిథియం లోపం అల్జీమర్స్‌కు కారణం కావచ్చనే ఆలోచన కొత్తది. ఇది భిన్నమైన చికిత్సా విధానాన్ని సూచిస్తోందని ఆయన అన్నారు. ఈ ఫలితాల ఆధారంగా లిథియం స్థాయిలను కొలవడం ద్వారా అల్జీమర్స్‌ను ముందే గుర్తించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అయితే, ఎలుకలపై వచ్చిన ఫలితాలను మనుషులపై క్లినికల్ ట్రయల్స్ ద్వారా నిర్ధారించాల్సి ఉందని బ్రూస్ యాంక్నర్ స్పష్టం చేశారు. అయినప్పటికీ, ఇప్పటివరకు వచ్చిన ఫలితాలు చాలా ప్రోత్సాహకరంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ పరిశోధన వివరాలు ప్రఖ్యాత 'నేచర్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.



# ఇందిరాభవన్‌లో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

## పాల్గొన్న పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, డిప్యూటీసిఎం భట్టివిక్రమార్క, మంత్రులు



**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఇందిరా భవన్‌లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపి హనుమంతరావులు యువజన కాంగ్రెస్ పతా కాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీకి గుండెకాయ లాంటిదని కొనియాడారు. లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ దృష్టి, నిత్యం యువజన కాంగ్రెస్‌పై ఉంటుందని తెలిపారు. యువజన కాంగ్రెస్ నాయకులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. అనంతరం యువజన కాంగ్రెస్ మహిళా నాయకులు రాఖీ పౌర్ణమి సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్‌రెడ్డికి రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ అధ్యక్షులు, యువజనకాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ బస్సుల్లోనే అదనపు చార్జీలు

## స్పష్టత ఇచ్చిన టిజిఎస్ఆర్‌టిసి

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** రాఖీ పండుగ సందర్భంగా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ తరపున నడుపుతున్న స్పెషల్ బస్సుల్లో మాత్రమే అదనపు ఛార్జీలను వసూలు చేస్తున్నామని.. రెగ్యులర్ బస్సుల్లో కాదని ఆర్‌టిసి స్పష్టత ఇచ్చింది. రాఖీపౌర్ణమికి స్పెషల్ బాదుడు అంటూ పత్రికల్లో వచ్చిన కథనాలపై టిజిఎస్ ఆర్‌టిసి వివరణ ఇచ్చింది.

నిర్వహణ ఖర్చుల నిమిత్తం స్పెషల్ బస్సుల్లో మాత్రమే చార్జీలు పెంచినట్లు తెలిపింది. ఈ నెల 11 వరకు కొనసాగనున్న స్పెషల్ బస్సుల్లో మాత్రమే చార్జీలు పెంచినట్లు స్పష్టం చేసింది. 11 తర్వాత చార్జీలు సాధారణంగానే ఉంటాయని పేర్కొంది. రద్దీకి అనుగుణంగా స్పెషల్ బస్సులు నడుపుతున్నామని, ప్రయాణికులు లేకున్నా బస్సులు వెంటనే తిరిగి తీసుకురావాల్సి వస్తుందని.. ఈ నేపథ్యంలో నిర్వహణ ఖర్చుల నిమిత్తం స్పెషల్ బస్సుల్లో మాత్రమే చార్జీలు పెంచామని ఆర్‌టిసి సంస్థ ఒక ప్రకటనలో వెల్లడించింది. సోదర, సోదరీమణుల మధ్య ప్రేమ, అనుబంధాలకు ప్రతీకైనా రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా ప్రయాణికులకు రవాణాపరమైన అసౌకర్యం కలుగకుండా ఆర్‌టిసి అదనపు ఏర్పాట్లు చేసిన విషయం తెలిసిందే. ప్రతి ఏడాది మాదిరిగానే ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఈ ఏడాది కూడా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచింది. రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం రాఖీ పండుగకు నడిచే స్పెషల్ బస్సుల్లో టికెట్ ధరలను సంస్థ సవరించింది. ప్రత్యేక బస్సుల్లో మాత్రమే రూ.1.50 వరకు టికెట్ ధరలను సవరించింది. స్పెషల్ బస్సులు మినహా రెగ్యూలర్ బస్సుల్లో సాధారణ చార్జీలే అమల్లో ఉంటాయి. ఈ నెల 11 వరకు నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే ఈ సవరణ చార్జీలు వర్తిస్తాయని ప్రకటించింది. స్పెషల్ సర్వీసు బస్సులకు ముందు భాగంలో స్పెషల్ అని డిస్‌ప్లే బోర్డులను సంస్థ ఏర్పాటు చేసింది.రాఖీ పౌర్ణమికి ప్రైవేట్ వాహనాల్లో ప్రమాదకర ప్రయాణం చేయొద్దని ప్రజలకు టిజిఎస్ ఆర్‌టిసి సూచిస్తోంది. ఆర్‌టిసిలో ఎంతో అనుభవజ్ఞులైన సిబ్బంది ఉంటారని.. సొంతూళ్లకు వెళ్లే వారు తమ బస్సుల్లో సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించింది. ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తోందని తెలిపింది.

# మోస్ట్ వాంటెడ్ నేరగాడు సలీంపిస్టల్ అరెస్టు

## నేపాల్‌లో రహస్య ఆపరేషన్‌లో పట్టుకున్న ఢిల్లీ పోలీసులు



సలీం పిస్టల్

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** భారత్‌లో అనేక నేరాలకు పాల్పడి, పాక్ ఐఎస్ఐతోనూ, అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీంతో సంబంధా లు కలిగి, ఆయుధ స్మగ్లర్‌గా పేరొందిన మోస్ట్ వాంటెడ్ నేరగాడు సలీం పిస్టల్ (45)ను ఢిల్లీ పోలీసులు నేపాల్‌లో నిర్వహించిన రహస్య ఆపరేషన్ లో ఆదివారం నాడు అరెస్టు చేశారు. భారత్‌లో అక్రమ ఆయుధాలతో పాటు దోపిడీలు, దొంగతనాలకు పాల్పడ్డ ఇతని అసలు పేరు షేక్ సలీం. త న నేరకలాపాలు, ఆయుధ వ్యాపారం ద్వారి ఇతని పేరు సలీం పిస్టల్‌గా స్థిరపడింది. దావూద్ ఇబ్రహీంకు చెందిన డీ కంపెనీతో ఇతనికి సన్నిహిత సంబంధాలున్నాయి. ఇండియాలో మరో మోస్ట్ వాంటెడ్ నేరగాడు లారెన్స్ బిష్ణోయ్‌తో పాటు ఇంకో నేరాడు హాషీం బాబా సహా అనేక మంది నేర గాళ్లకు ఇతనే ఆయుధాలు సరఫరా చేస్తున్నాడు. పంజాబ్‌కు చెందిన ప్రముఖ గాయకుడు సిద్ధూ మూసేవాల హత్య కేసులో సలీం పిస్టల్ నిందితు డుగా వున్నాడు. ఢిల్లీలోని జఫ్రా బాద్‌కు చెందిన సలీం పిస్టల్ ఎనిమిదవ తరగతి వరకు చదివాడు. చదువును మధ్యలోనే మానేశాక కొంతకాలం డ్రై వర్‌గా పనిచేశాడు. 2000 నుంచి ఇతను నేరాలు చేయడం మొదలు పెట్టాడు. మొదట వాహనం చోరీ కేసులో 2000 మే నెలలో ఇతను అరెస్ట య్యాడు. మొదట్లో దొంగతనాలు, ఆ తరువాత బడా నేరగాళ్లతో దోస్తీ చేసి దోపిడీలు చేశాడు. ఆ తరువాత బడా గ్యాంగ్‌స్టర్లతో చేతులు కలిపి ఖ రీదైన వాహనాలను దొంగిలించసాగాడు. ఈ క్రమంలో 2011లో జఫ్రాబాద్ లో జరిగిన 20 లక్షల రూపాయల దోపిడీ కేసులో ఇతను కీలక నిందితుగా వున్నాడు. దీంతో పాటు ముంబాయిలో జరిగిన బాబా సిద్ధిఖీ హత్య కేసులోనూ ఇతను నిందితుడు. పాకిస్తాన్‌లోని నేరగాళ్లతో, ఐఎస్ఐ ఉగ్రవాదులతోనూ ఇతనికి సంబంధాలున్నాయి. 2018లో ఇతన్ని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేయగా కొన్ని రోజులకు బెయిలుపై విడుదలై విదేశాలకు దొంగచాటుగా పారిపోయాడు. కొన్నేళ్లుగా భారత్‌లో గ్యాంగ్‌స్టర్లకు ఆయుధాలు అమ్ముతున్న సలీం పిస్టల్ నేపాల్‌లో తలదాచుకున్నట్లు నిఘా వర్గాలకు సమాచారం అందగా ఢిల్లీ పోలీసులు, నేపాల్ పోలీసులతో కలిసి సంయుక్తంగా రహస్య ఆపరేషన్ నిర్వహించి పట్టుకున్నారు.

### తుర్కియే తయారీ జిగానా పిస్టల్ స్మగ్లింగ్.. ఇతని ప్రత్యేకత

ఇదిలా ఉండగా భారత్‌లో ఆయుధాల విక్రయంలో ఆరితేరిన సలీం పిస్టల్ ఈ క్రమంలో ఇతను పాకిస్తాన్‌లో తయారైన లోకల్ ఆయుధాలతో పాటు టర్కియే తయారీ జిగానా పిస్టల్‌ల స్మగ్లింగ్‌లో ఆరితేరినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ తరహా పిస్టళ్లకు భారత్‌లో గ్యాంగ్‌స్టర్లతో పాటు నేర గాళ్ల సామ్రాజ్యంలో మంచి డిమాండ్ వుంది. అధునాతన పిస్టల్‌గా దీనికి పేరుంది. ఒక్కో పిస్టల్‌ను ఇతను ఆరు లక్షల రూపాయలకు అమ్మేవాడు. ఈ పిస్టళ్లను తుర్కియే నుంచి అక్రమంగా నేపాల్‌కు తరలించి అక్కడి నుంచి భారత్‌లోని నేరగాళ్లకు ఇతను అమ్మేవాడు. కొన్నిసార్లు పిస్టళ్ల స్మగ్లింగ్ కోసం ఇతను డ్రోన్లు వాడడం గమనార్హం. కాగా సలీం పిస్టల్‌కు భార్య ఇద్దరు పిల్లలతో పాటు ఇద్దరు సోదరులు వున్నారు.

# నేడు మూడు 'వందే భారత్'లను ప్రారంభించనున్న ప్రధాని

**బెంగళూరు, ఆగస్టు 9:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం కర్ణాటక రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన బెంగళూరు నగర వాసులకు ఒకే రోజు రెండు కీలకమైన ప్రాజెక్టులు ప్రారంభించనున్నారు. నగరంలో అత్యంత కీలకమైన మెట్రో ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు, మూడు కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు పచ్చజెండా ఊపి ప్రారంభించనున్నారు. ఆదివారం ఉదయం 11 గంటలకు బెంగళూరులోని కేఎస్ఆర్ రైల్వే స్టేషన్‌లో ప్రధాని మోదీ 3 వందే భారత్ రైళ్లను ప్రారంభిస్తారు. వీటిలో బెంగళూరు-బెళగావి, అమృత్‌సర్-శ్రీ మాతా వైష్ణో దేవి, కాత్రా, నాగ్‌పూర్ (అజ్ని)పుణె మార్గాల్లో నడిచే రైళ్లు ఉన్నాయి. దాంతో, కర్ణాటక రాష్ట్రం నుంచి నడిచే వందే భారత్ రైళ్ల సంఖ్య 11కి పెరిగింది. అంతేకాకుండా బెంగళూరు-బెళగావి మధ్య ప్రీమియం రైలు సేవలకు సంబంధించి ప్రజల చిరకాల డిమాండ్ నెరవేరనుంది. ఈ కొత్త రైలుతో ఇరు నగరాల మధ్య ప్రయాణ సమయం దాదాపు గంట వరకు తగ్గనుంది.

ఈ రైలు ఉదయం 5:20 గంటలకు బెళగావిలో బయలుదేరి మధ్యాహ్నం 1:50 గంటలకు కేఎస్ఆర్ బెంగళూరుకు చేరుకుం టుంది. తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 2:20 గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి రాత్రి 10:40 గంటలకు బెళగావికి చేరుకుంటుంది. ఏసీ చైర్ కార్ టికెట్ ధర రూ. 1,575 కాగా, ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ ధర రూ. 2,905గా ఉంది. రైళ్ల ప్రారంభో త్సవం అనంతరం, మధ్యాహ్నం 1 గంటకు ప్రధాని మోదీ పట్టణ కనెక్టివిటీ ప్రాజెక్టు లపై దృష్టి సారిస్తారు. బెంగళూరు మెట్రో రెండో దశలో భాగంగా నిర్మించిన 'ఎల్లో లైన్'ను ఆయన జాతికి అంకితం చేస్తారు. సుమారు రూ. 7,160 కోట్ల వ్యయంతో, 19 కిలోమీటర్ల పొడవున 16 స్టేషన్లతో ఈ మార్గాన్ని నిర్మించారు. ఆర్వీ రోడ్ నుంచి ఎలక్ట్రానిక్ సిటీ మీదుగా బొమ్మసంద్ర వరకు ఈ లైన్ అందుబాటులోకి వస్తుంది. ఈ లైన్ ప్రారంభంతో బెంగళూరులో మొత్తం మెట్రో నెట్‌వర్క్ 96 కిలోమీటర్లకు పైగా విస్తరించనుంది.వీటితోపాటే సుమారు రూ. 15,610 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బెంగళూరు మెట్రో ఫేజ్3 ప్రాజెక్టుకు కూడా ప్రధాని మోదీ శంకుస్థాపన చేస్తారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 44 కిలోమీటర్ల పొడవున 31 ఎలివేటెడ్ స్టేషన్లను నిర్మించనున్నారు. ఈ కార్యక్రమాల అనంతరం ప్రధాని బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. ఈ కొత్త ప్రాజెక్టులతో ప్రాంతీయ అనుసంధానం మెరుగుపడటంతో పాటు, ప్రయాణికులకు వేగవంతమైన, ప్రపంచ స్థాయి ప్రయాణ అనుభూతి లభిస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు.



# ఇకపై నిమిషానికి లక్ష రైలు టిక్కెట్లు

## పిఆర్ఎస్ విధానంలో మార్పులు

## బుకింగ్ కష్టాలకు చెక్ పెట్టనున్న కేంద్రం

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** రైల్వే ప్రయాణీకులకు బుకింగ్ సౌకర్యం మరింత సులభతరం కానుంది. కేవలం నిమిషంలో లక్ష టిక్కెట్లు బుకింగ్ చేసుకునే వీలును పెంచనుంది. గతంలో ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టం (పీఆర్ఎస్) 25వేల చొప్పున ఉండేదని, అదే నాలుగురెట్లకు చేరువలో కేంద్ర యోచిస్తుంది. ఇప్పటికే ఈ అంశాన్ని కేంద్రమంత్రి కూడా ప్రకటించింది తెలిసిందే. 2010 నుంచి వాడుకలో ఉన్న పాత టెక్నాలజీ సర్వర్లు, సాఫ్ట్‌వేర్‌ల స్థానంలో అత్యాధునిక క్లౌడ్ టెక్నాలజీ ఆధారిత వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు.

హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, నెట్‌వర్క్, భద్రతాపరమైన అంశాలను పూర్తిగా ఆధునికీకరించనున్నారు. ప్రయాణికుల దృష్ట్యా మార్పులు చేయాల్సిన అవసరం ఎంతైన ఉంది. ఇక సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ (సీఆర్ఐఎస్) ఆధ్వర్యంలో ఈ మొత్తం వ్యవస్థను సమూలంగా మార్పు చేస్తున్నట్లు వెల్లడించారు. రైలు టికెట్ల అడ్వాన్స్ రిజర్వేషన్ పీరియడ్ (ఏఆర్‌పీ)ను 120 రోజుల నుంచి 60 రోజులకు తగ్గించింది. అదేవిధంగా టికెట్ బుకింగ్ ట్రెండ్‌ను పరిశీలించడం, ఊహించని కారణాల వల్ల ప్రయాణాలు రద్దు చేసుకునే వారి సంఖ్యను మరింత తగ్గించడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది.

ప్రయాణికులకు టికెటింగ్ సేవలను సులభతరం చేసేందుకు 'రైల్ వన్' అనే కొత్త మొబైల్ యాప్ ప్రవేశపెట్టింది తెలిసిందే.దీంతో రిజర్వ్‌డ్, అన్‌రిజర్వ్‌డ్ టికెట్లను నేరుగా స్మార్ట్‌ఫోన్లలో బుక్ చేసుకోవచ్చు. ప్రస్తుతం రైళ్లలో దాదాపు 70 శాతం కోచ్‌లు నాన్ ఏసీవే అని, రాబోయే ఐదేళ్లలో మరో 17,000 జనరల్, స్లీపర్ కోచ్‌లను అదనంగా తయారు చేయనున్నట్లు ప్రకటించింది. గత ఏడాదిలో దూరప్రాంత రైళ్లకు 1,250 జనరల్ కోచ్‌లను అదనంగా ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది.


హోమీ భాభా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్

టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్

నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రాం 2025-2026

అస్ట్రానమీ, బయోలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్‌లో

జూనియర్ సైన్స్

ఈ ప్రోగ్రాంలో పాల్గొనదలచిన విద్యార్థులందరూ, ది ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (IAPT) చే నవంబరు 22 మరియు 23, 2025న నిర్వహించబడుతున్న సంబంధిత నేషనల్ స్టాండర్డ్ ఎగ్జామినేషన్స్ (NSEs) (సైన్స్ సబ్జెక్ట్‌ల కొరకు)కు తప్పనిసరిగా హాజరు కావలెను.

2026 యొక్క సంబంధిత ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్‌లో పాల్గొనే వైపు, NSE లో అర్హత పొందడం మొట్ట మొదటి మెట్టు.

ఎన్‌రోల్ అవటానికి :

NSEs: https://www.iapt.org.in (ఆగస్ట్ 21- సెప్టెంబరు 14, 2025) మరిన్ని ఎక్కువ వివరాల కొరకు : https://olympiads.hbcse.tifr.res.inm, https://www.iapt.org.in

CBC 48143/12/0005/2526



హోమీ భాభా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్

టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్

నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రాం 2025-2026

అస్ట్రానమీ, బయోలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్‌లో

జూనియర్ సైన్స్

ఈ ప్రోగ్రాంలో పాల్గొనదలచిన విద్యార్థులందరూ, ది ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (IAPT) చే నవంబరు 22 మరియు 23, 2025న నిర్వహించబడుతున్న సంబంధిత నేషనల్ స్టాండర్డ్ ఎగ్జామినేషన్స్ (NSEs) (సైన్స్ సబ్జెక్ట్‌ల కొరకు)కు తప్పనిసరిగా హాజరు కావలెను.

2026 యొక్క సంబంధిత ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్‌లో పాల్గొనే వైపు, NSE లో అర్హత పొందడం మొట్ట మొదటి మెట్టు.

ఎన్‌రోల్ అవటానికి :

NSEs: https://www.iapt.org.in (ఆగస్ట్ 21- సెప్టెంబరు 14, 2025) మరిన్ని ఎక్కువ వివరాల కొరకు : https://olympiads.hbcse.tifr.res.inm, https://www.iapt.org.in

CBC 48143/12/0006/2526



**DEBTS RECOVERY TRIBUNAL- II HYDERABAD**

**1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001**

**OA No. 61 of 2025**

**Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A0 of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules,1993.**

**UNION BANK OF INDIA**

**VS**

**M/s Metal Crafts Hyderabad & others**

To:

**D1) M/s Metal Crafts Hyderabad,** Rep by its Partners,H.No.6-277-63, Post Balanagar, Kukatpally, Medchel, Hyderabad,Telangana - 500011

**D2) D. Naga Lakshmi W/o Sri Dkiran Kumar,** Plot No.139, Road No.3,Ravi Colony, Mahendra Hills, Secunderabad, Telangana 500026

**D4) Gondi Archana, W/o Gondi Naveen,** House No.5-35/326, Plot No.45, Baskara Apartments, Sai Baba Nagar Colony, Kukatpally, Telangana-500072

**SUMMONS**

Whereas,O.A.No.61 of 2025 is listed before the Hon'ble Presiding Officer on **24.07.2025.** Whereas the Hon'ble Tribunal was pleased to issue summons/notice of the said Application under Section 19(4) of the Act (OA) filed against you for Recovery of Debts of **Rs.26,04,161.46/-** together with current and future Interest and other reliefs. In accordance with sub-section (4) of Section 19 of the Act, you, the defendant(s) are directed as under:-

(i)To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;

(ii) To disclose particulars of properties or assets other than the properties and assets specified by the applicant under serial number 3A of the original application;

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such specified by applicant under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;

(v)You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposits such sale proceeds in the account maintained with the bank or financial institution holding security over such assets;

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and appear before Registrar on **15.09.2025 at 10.30 A.M** failing which the application shall be and decided in your absence.

Given under my hand and seal of the Tribunal on this the **24th day of July, 2025.**

**REGISTRAR**

**Debts Recovery Tribunal - II, Hyderabad**

ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ముమ్మరంగా సాగుతున్న తరుణంలో అందుకు అవసరమైన పెట్టుబడుల కింద రుణాలు మంజూరు చేయడంలో రైతులకు బ్యాంకులు షాక్ ఇస్తున్నాయి. లక్ష్యాలు ఘనంగా నిర్ణయించుకున్నా వాటిని పూర్తి స్థాయిలో అమలు చేయడంలో బ్యాంకులు చేతులెత్తేస్తున్నాయి. రైతులకుపంట రుణాలు పొందడంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రుణాల మంజూరులో తీవ్ర జాప్యం జరగడంతో పాటు, సిబిల్ స్కోరు పేరుతో పెట్టుబడిని ఇవ్వకపోవడమే కాకుండా రిజర్వుబ్యాంక్ నిబంధనలను సైతం పలు బ్యాంకులు తుంగలో తొక్కుతున్నాయి. బ్యాంకర్ల నుంచి సరైన సహకారం లేకపోవడం, వడ్డీ వ్యాపారులపై ఆధారపడటం వంటి ప్రాధాన్యతాంశాలు రైతులకు పెను సమస్యగా మారాయి. బ్యాంకులు రుణాలు మంజూరు చేయడంలో జాప్యం చేస్తుండడంతో రైతులు పెట్టుబడి కోసం ఇబ్బందులు పడుతున్నారు. ఇది రైతుల ఆర్థిక పరిస్థితిని మరింత దిగజార్చుతోంది.దీంతో రైతులు ప్రత్యామ్నాయంగా వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తుంది. గత్యంతరం లేని పరిస్థితుల్లో అధిక వడ్డీలకు ప్రైవేటు వ్యక్తులు,సంస్థల వద్ద అప్పులు చేస్తుండటంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. పంట రుణాలు అడుగుతుంటే ఎందుకు ఇవ్వట్లేదని ఇటీవల రైతులు బ్యాంకులు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలవద్ద నిరసనలుచేశారు.మరో పక్కకిసాన్ క్రెడిట్ కార్డుల గురించి రైతులకు సరైన అవగాహన లేకపోవడం, డబ్బును తిరిగి చెల్లించడంలో ఇబ్బందులు తలెత్తడంతో కార్డుల వినియోగం తక్కువగా ఉంది.ఇకపోతే రైతులపరిస్థితి దయనీయంగా ఉంది. దేశవ్యాప్తంగా అన్నిరాష్ట్రాల్లో అధిక జీఎస్‌డీపీ ఉన్న జిల్లాలకు ప్రాధాన్యతా రంగాల రుణాల పంపిణీలో అధిక ప్రాధాన్యమివ్వాలని, కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వాలని రిజర్వ్ బ్యాంక్‌స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా బ్యాంకులు వారికి మొండి చెయ్యి చూపుతున్నాయి.

# రైతులకు బ్యాంకుల షాక్

**సిహెచ్ వి వి రఘుబాబు**

వ్యవసాయంలో అత్యంత కీలకమైన ఖరీఫ్, రబీ సీజనకు సంబంధించి రుణాల విషయంలో రైతుల పట్ల బ్యాంకులు ఉదాసీన వైఖరి అవలంబిస్తున్నాయి. రిజర్వ్ బ్యాంకు మార్గదర్శకాల మేరకు ప్రధానంగా సన్న, చిన్నకారు రైతులకు రుణాలు అందించడంలో బ్యాంకులు ఘోరంగా విఫలమవుతున్నాయి. వార్షిక లక్ష్యాలను గొప్పగా ప్రకటిస్తున్నా వాటిని పూర్తిస్థాయిలో చేరుకోవడం లేదు. ఈ నేపథ్యంలో బ్యాంకుల నుండి అన్నదాతలకు సహకారం నామమాత్రంగానే ఉంటోంది. ప్రస్తుత యాసంగితో పాటు, వానాకాలం సీజను లో రైతులకు పంట రుణాలు ఇవ్వడంలో బ్యాంకులు మొండి చెయ్యి చూపించాయి. లక్ష్యాలు ఘనంగానున్నా, వాటి ఆచరణ లో మాత్రం వెనుకబడిపోతున్నాయి. ఈ సీజన్లో కలిపి ఎస్ఎల్‌బీసీ (స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ)రూ.90,795.19 కోట్ల పంట రుణాలు ఇవ్వాలని లక్ష్యాలను నిర్దారించింది. ఇందులో ఖరీఫ్ (వానాకాలం)లో 60 శాతం, రబీ (యాసంగి) లో 40 శాతం చొప్పున రైతులకు పంట పంపిణీ చేయాలని బ్యాంకర్లకు నిర్దేశించింది. అయితే గడచిన ఖరీఫ్‌లో రూ.54,480 కోట్ల లక్ష్యం పెట్టుకోగా, బ్యాంకులు 24 లక్షల 5 వేల 419 మంది రైతులకు రూ.44,438 కోట్ల రుణాలు మాత్రమే అందించాయి. దీంతో ఆ సీజన్లో లక్ష్యాల కంటే రూ.10 వేల కోట్లను కోత పెట్టింది. ఇక ఇటీవల ముగిసిన యాసంగి సీజనులో రూ.36,315.19 కోట్ల లక్ష్యం పెట్టుకోగా రూ.22,744.92 కోట్ల రుణాలు మాత్రమే ఇచ్చాయి. ఇలా 2 సీజన్లలో 39లక్షల 90 వేల191 మంది రైతులకు రూ.67,182.92 కోట్ల రుణాలు (74 శాతం) అందించాయి. అయితే ఈ మేరకు రుణాలు ఇచ్చినట్లు బ్యాంకులు చెబుతున్నా, వ్యవసాయ పెట్టుబడికి కొత్తగా రుణాలు ఇవ్వక, వడ్డీలు కట్టించుకుని ఎక్కువగా బుక్ అడ్జిష్‌మెంట్లు చేయడం విశేషం. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పట్టాదారుల సంఖ్య సుమారు 65 లక్షలు ఉండగా, బ్యాంకులు మాత్రం 33.85 లక్షల మంది రైతులకు మాత్రమే పంట రుణాలు అందచేస్తున్నాయి. ఇంకా 31 లక్షల మంది రైతుల పంట రుణాలు దూరంగా ఉంటున్నారు. ఇక జనవరి చివరి నాటికే జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు) కొత్త ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రుణ ప్రణాళికను విడుదల చేస్తోంది. అయితే బ్యాంకర్ల కమిటీ రుణ ప్రణాళికలో తీవ్ర జాప్యం జరుగుతోంది. అలాగే రాష్ట్ర బ్యాంకర్ల కమిటీ రాష్ట్ర రుణ ప్రణాళికను ఆలస్యంగా విడుదల చేస్తున్నా, జిల్లాల్లో లీడ్ బ్యాంకుల ఆధ్వర్యంలో జిల్లా రుణ ప్రణాళికలను ఆమోదించడంలో మరింత తీవ్ర జాప్యమవుతోంది. దీంతో పంట



రుణాలు ఇవ్వడం ఆలస్యంగా ప్రారంభమవడమే కాకుండా నిర్దేశించిన లక్ష్యాలను చేరక వెనుకబడి పోతున్నాయి. ఈ పరిస్థితుల్లో రైతులకు సాగు పెట్టుబడి ఖర్చుల కోసం అధిక వడ్డీలకు ప్రైవేటు అప్పులు చేయక తప్పడం లేదు. వరి, పత్తి లాంటి ఏ పంటలు సాగు చేయాలన్నా ఎకరానికి 40 వేల రూపాయలకు మించిన పెట్టుబడి అవుతోందని రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం రైతు భరోసా కింద ఎకరానికి 12 వేల రూపాయలు మాత్రమే ఇవ్వడంతో సాగు పెట్టుబడి ఖర్చుల కోసం అధిక వడ్డీలకు ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల వద్ద అప్పులు చేస్తున్నారు. ఫలితంగా రైతులు మరింత అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఇక కౌలు రైతులకూ రుణాలు అందే పరిస్థితి లేకుండా పోయింది. అయితే ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో అధిక జీఎస్‌డీపీ ఉన్న జిల్లాలకు ప్రాధాన్య రంగాల రుణాల (పీఎస్ఎల్) పంపిణీలో అధిక ప్రాధాన్యమివ్వాలని రిజర్వు బ్యాంకు పేర్కొంది. ఈ రుణాలు మంజూరుకు సంబంధించి వివిధ రాష్ట్రాలకు చెందిన 196జిల్లాలు ఈ జాబితాలో చోటు దక్కించుకోగా, అందులో తమిళనాడులో నుంచి అత్యధికంగా 34, హరియాణాలో 17, ఆంధ్రప్రదేశ్‌లో 15 జిల్లాలు, పంజాబ్‌లలో 15 చొప్పున,తెలంగాణలో 7 జిల్లాలుఉన్నాయి. రాష్ట్రంలోని ఈ ఏడు జిల్లాల్లో జనగామ, హన్మకొండ, సూర్యాపేట, మేడ్చల్,రంగారెడ్డి, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు ప్రాధాన్యమివ్వాలని తెలిపింది. పీఎస్ఎల్ అతి తక్కువగా ఉన్న 196 జిల్లాలను ప్రకటించగా వీటిలో తెలంగాణ నుంచి ఆదిలాబాద్, ఏపీలోని అల్లూరి సీతారామరాజు ఉన్నాయి.వడ్డీ వ్యాపారుల వద్ద ఎవరైనా ఒక వ్యక్తి అధిక వడ్డీకి అప్పు తీసుకుంటే అతడిని ఆదుకునేందుకు రూ.లక్ష రుణం కల్పించాలని నిర్దేశించింది. సన్న, చిన్నకారు రైతులకు పంట రుణాలను పీఎస్ఎల్ కింద ఇవ్వాల్సి ఉంటుంది. వ్యవసాయ కార్మికులకు, రాతపూర్వక ఒప్పందం లేకుండా నోటిమాటగా భూమి యజమాని నుంచి పొలం కౌలుకు తీసుకుని సాగుచేసే రైతులకూ, పంటను పంచుకునే ఒప్పందంతో సాగు చేసే రైతులకు కూడా సన్న, చిన్నకారు రైతులకు ఇచ్చినట్లే క్రాప్ లోన్ ఇవ్వాలి. అయితే బ్యాంకులు వీటిని పట్టించుకోవడం లేదు. అంతేకాకుండా పంట రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకులు సవాలక్ష నిబంధనలు విధిస్తున్నాయి. ఈ ఖరీఫ్ నుండి పంట రుణాలకూ బ్యాంకులు సిబిల్ స్కోర్ వర్తింప చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. పంటరుణాలను మంజూరు చేయడంలో బ్యాంకులు ఈ కొత్త నింబధనలను తెరముందుకు తెస్తున్నాయి. సిబిఎల్ (క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఇండియా లిమిటెడ్ (సిఐబిఐఎల్) స్కోరు ఉంటేనే పంట రుణాలు ఇస్తామని పలు బ్యాంకులు కఠినమైన నిబంధనలు అమలు చేస్తున్నాయి. కచ్చితంగా అమలు చేస్తున్న ఈ సిబిల్ స్కోర్ నిబంధన రైతులకు ఇబ్బందికరంగా మారింది. ఆర్‌బీఐ నిబంధన పేరుతో పంట రుణాలకు సైతం సిబిల్ స్కోర్‌ను బ్యాంకులు పరిగణనలోకి తీసుకుంటున్నాయి. సిబిల్ స్కోర్ కనీసం 700 నుంచి 650 పాయింట్లు ఉంటేనే రుణాలు ఇస్తున్నాయి. అది తక్కువ ఉన్న రైతులకు రుణాలు మంజూరు చేయడం లేదు. సిబిల్ స్కోర్ నిబంధనతో ప్రధానంగా చిన్న,సన్నకారు రైతులు రుణాలు పొందలేని పరిస్థితి ఏర్పడింది. రుణాల రిక వరీలో మూడేళ్ల ట్రాక్ రికార్డ్ చూస్తున్నామని,ఆ రికార్డు సరిగా ఉంటే రైతులకు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్నా రుణాలు ఇస్తున్నామని బ్యాంకు అధికారులు చెబుతున్నారు.గత రుణాల చెల్లింపుల్లో ఒకటి, రెండు నెలల వ్యత్యాసం ఉన్నా రుణాలుమంజూరు చేస్తున్నామని పేర్కొంటున్నారు. అయితే చిన్న, సన్నకారు రైతులు చాలామందికి ట్రాక్ రికార్డు ఉండడం లేదు. 2014లో రాష్ట్రవిభజన తర్వాత రాష్ట్రంలో రుణమాఫీ పథకం దశలవారీగా అమలు చేయడంతో పంటరుణాలు పొందిన రైతులందరికీ రుణా ల మాఫీకి ఐదేళ్ల సమయం పట్టింది. అదేవిధంగా వడ్డీల భారమూ ఎక్కువైంది.దీంతో పలువురు చిన్న,సన్నకారురైతులు వడ్డీలు చెల్లించలేక, రుణాలు రెన్యువల్ కూడా చేయించుకోలేక పోయారు. దీంతో ఫెనాల్టీలు కలుపుతూ వచ్చిన బ్యాంకర్లు ఆ రైతుల ఖాతాలను డీఫాల్టర్ కింద, నిరర్థక ఆస్తుల కింద ప్రకటించారు.దీంతో ఇటీవల జరిగిన రుణమాఫీ పథకంలో సైతం ఈ రైతుల పేర్లను జాబితాల్లో చేర్చకపోవడంతో వారంతా రుణమాఫీ పథకానికి దూరమయ్యారు. అదేవిధంగా ఈఏడాది అమలైన రుణమాఫీ పథకం సైతం విడతల వారీగా కొనసాగడంతో రైతులంతా సకాలంలో వడ్డీగానీ, అసలుగానీ చెల్లించలేదు. దీంతో రుణఖాతాల రెన్యూవల్ నిలిచిపోయింది. గత ఏడాదివరకు ఏటా రుణాలు చెల్లించిన రైతులు సైతం రుణ మాఫీ జమయ్యాక బ్యాలెన్స్ ఉంటే చెల్లిద్దామనే ఆలోచనతో వేచి ఉండడంతో వారందరి సిబిల్ స్కోర్ పడిపోయింది.దీంతో లక్షలాది మంది చిన్న, సన్నకారు రైతులు పంటరుణాలు పొందడానికి అనర్హులుగా తేలారు. బంగారం తాకట్టు పెట్టి తీసుకునే పంట రుణాలకు సైతం సిబిల్ స్కోర్ పరిగణనలోకి తీసుకుంటుండడంతో రైతుల్లో కలవరం మొదలైంది. ●

---

కర్ణాటక

# నేరము.. శిక్ష

**ఎ.వి.వి ప్రసాద్**

తప్పు చేసిన వారు తప్పించుకోలేరు. అది మామూలు వ్యక్తికైనా, సమాజంలో గౌరవ, హోదాలు ఉన్నవారికైనా వర్తించే న్యాయమే. పార్లమెంటు సభ్యునిగా, ఒక మాజీ ప్రధాని మనవడుగా సమాజంలో అత్యున్నత గౌరవ మర్యాదలు పొందుతూ తన స్థాయికి భిన్నమైన అనాగరిక చర్యలకు పాల్పడిన ప్రజ్వల్ రేవణ్ణ ఇవాళ ఊచలు లెక్కపెట్టుకోవలసిన పరిస్థితికి వచ్చాడు. అత్యాచార కేసులో అరెస్టయిన రేవణ్ణ ఏదోవిధంగా శిక్ష నుంచి తప్పించుకొనడానికి పెద్ద ప్రయత్నమే చేశాడు. పోలీసులకు, సిట్ అధికారులకు దొరికిన సాక్ష్యాధారాలను 'నకిలీ'విగా నమ్మించే ప్రయత్నం కూడా ఎక్కువే చేశాడు. తాను మాజీ ఎంపి, మాజీ ప్రధాని మనవడు కావడంతో తద్వారా లభించిన 'అదనపు గౌరవ, హోదా'లను దుర్వినియోగం చేసే ప్రయత్నాలు కూడా విరివిగానే చేశాడు. అయితే శిక్ష పడకుండా తప్పించుకోలేకపోయాడు. గత శనివారం (2, ఆగస్టు) ఆయనకు యావజ్జీవ కారాగార శిక్ష, రూ.11.35 లక్షల జరిమానా విధిస్తూ బెంగళూరులోని ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టు తీర్పు చెప్పడంతో దోషిగా ప్రజల ముందు నిలబడ్డాడు. అతడిది చిన్న వయసనీ (34), మెకానికల్ ఇంజినీరింగ్ చదివి రాజకీయాలపై ఆసక్తితో ఎంపిగా పోటీచేసి గెలిచాడనీ, రెండోసారి పోటీ చేసినప్పుడు (2024) ప్రత్యర్థులు కుట్ర పన్ని అతడిని రకరకాల కేసుల్లో ఇరికించారనీ,ప్రజ్వల్‌కు ఉన్న ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తప్పును సరిదిద్దుకునే అవకాశం ఇవ్వాలనీ, తక్కువ శిక్షవిధిస్తే పాప ప్రక్షాళన చేసుకుంటాడనీ అతడి తరఫున వాదించిన న్యాయవాది జి. అరుణ్ పేర్కొన్నారట. ఈ వాదన మరింత చోద్యంగా కనిపిస్తుంది. అతడు చేసిన నేరాలు సాధారణమైనవి కావు. ఏ చిల్లర దొంగతనమో అయితే న్యాయమూర్తి క్షమించి తక్కువ శిక్ష వేయవచ్చు. కానీ రేవణ్ణ నేరాలు అసాధారణమైనవి. పైగా అతడొక ఉన్నత స్థాయి పార్లమెంటేరియన్. కానీ పనిమనిషి పైనే అత్యాచారం జరిపిన అవినీతిపరుడు. మైసూరు జిల్లా కె.ఆర్. నగర్‌కు చెందిన బాధితురాలు ఇచ్చినఫిర్యాదుతో పోలీసులు కేసు పెట్టారు. ప్రజ్వల్ ఆమెపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడినట్లు అభియోగాలు నమోదయ్యాయి. ఆమెకు కొడుకు,కోడలు, మనవడు కూడా ఉన్నారు. హాసన్ జిల్లాలోఉన్న ఓ ఫాంహౌస్‌లోను, బెంగళూరు నివాసం లోను ప్రజ్వల్ ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడని కేసులు నమోదయ్యాయి. కేసు దర్యాప్తు మొదలవగానే బాధితురాలిని ప్రజ్వల్ తల్లిదండ్రులు కిడ్నాప్ చేసినట్లుగా అప్పట్లో వార్తలు వచ్చాయి. సిట్ పోలీసులు 2024 సెప్టెంబర్‌లో ఆమెను రక్షించడంతో కేసు కూడా అసలైన మలుపు తిరిగింది. పలువురు మహిళలపై లైంగికవేధింపులకు పాల్పడిట్లు ఆరోపణలున్నకొన్ని విడియోలు అంతకు ముందే వెలుగులోకి రావడంతో ప్రజ్వల్ జర్మనీకి పారిపోయాడు. అతడిని రప్పించడానికి రెడ్‌కార్నర్ నోటీసు కూడా జారీ అయింది. ఎట్టకేలకుతిరిగి



ప్రజ్వల్ రేవణ్ణ

వచ్చిన అతడిని బెంగళూరు విమానాశ్రయంలోనే పోలీసులు అరెస్టు చేశారు.తర్వాత సిట్ అతడిపై గల అన్ని కేసులను విస్తృతంగా దర్యాప్తు జరిపి 1632 పేజీల నివేదికను గత డిసెంబర్‌లో సమర్పించింది. దానిపై విచారణలు జరిగిన తర్వాత కోర్టు తీర్పుచెప్పింది. రెండువేలు పైగా విడియో సాక్ష్యాలు కోర్టుకు లభించడం,రేవణ్ణ నేర సంబంధాలను అవి బలహీనపరచలేకపోవడంతో కోర్టు కూడా శిక్షనుంచి అతడిని తప్పించలేకపోయిందనే భావించాలి. ఎంపీగా ఉన్నప్పుడు తనవద్దకు వివిధ సమస్యలతో వచ్చిన యువతులు, గృహిణులతో ప్రజ్వల్ పరిచయం పెంచుకొని వారితో 'సన్నిహితం'గా మెలిగేవాడనీ, కొందరిపై అత్యాచారాలకు పాల్పడ్డాడనీ ఆరోపణలు వచ్చాయి. ఒక ప్రజాప్రతినిధిగా అటువంటి నేరాలకు పాల్పడిన వారికి ఎలాంటి శిక్ష వేయాలి! ఎన్నికల వేళ ప్రత్యర్థులు ఈ రహస్యాలు బట్టబయలు చేశారన్నది నిజం కాదు.అంతకు ముందే రేవణ్ణపైకొన్ని కేసులు నమోదయ్యాయి. పోలీసులు, కేంద్రంలోని 'పెద్ద'నేతలు తనకు అనుకూలమే అనేఅధికార గర్వంతో చాలాఅనుచితాలకు ఆయనపాల్పడ్డాడు. ప్రజ్వల్ ఫోన్, పెన్‌డ్రైవ్‌లలో 2296 అశ్లీల విడియోలు, ఫొటోలను పోలీసులు గుర్తించారంటే అతడి మానసిక దౌర్బల్యమేమిటో తెలికగానే అర్థమవుతుంది.తానుచేసే లైంగిక దాడినిస్వయంగా విడియోలు తీయడం అతడికున్న మరో దురలవాటు కావడంతో అవే అతడి శిక్షకు కారణమయ్యాయి.పనిమనిషిని కిడ్నాప్ చేసిన కేసులో రేవణ్ణ తండ్రికూడా అరెస్టయి ప్రస్తుతం బెయిలు మీద ఉన్నారు. అరెస్టయిన తర్వాత గత 14 నెలలుగా జైల్లో ఉన్న రేవణ్ణ బెయిలు కోసం ఎంతో ప్రయత్నించినా సాధ్యం కాలేదు. చివరికి సుప్రీంకోర్టు కూడా ఆయన బెయిలు పిటిషన్‌ను తిరస్కరించింది. రేవణ్ణపై నాలుగు అత్యాచారం కేసులు నమోదు కాగా ఇది మొదటి కేసులో తీర్పు.మరోమూడు కేసుల విచారణ ఇంకా సాగుతోంది. అతడి తాత మాజీ ప్రధాని, పిన తండ్రి కేంద్ర మంత్రి,తండ్రి ఎమ్మెల్యే, తల్లి గతంలో కార్పొరేటర్. నిజానికి ఎంతోహుందాగా, మరెంతో గౌరవప్రదమైన జీవితం గడపడానికి ఎంతో అవకాశం ఉంది. రాజకీయ కుటుంబం కావడం వల్ల తానుకూడా ఎంపి కాగలిగాడు. దానితో గొప్ప అధికారం కూడా చేతుల్లోకి వచ్చింది. కానీ వాటన్నిటినీ అనేక రకాలుగా దుర్వినియోగం చేసుకొని ఇవాళ శాశ్వతంగా జైలులోనే గడపవలసిన దుస్థి తిని తెచ్చుకున్నాడు. హైకోర్టుకు అప్పీలు చేయ నున్నట్లు ప్రకటించాడు కానీ సాక్ష్యాధారాలతో నిరూపితమైన నేరాభియోగాలున్న అతడిని హైకోర్టు మాత్రం క్షమించగలదా! తర్వాత సుప్రీం కోర్టుకు వెళ్లినా శిక్ష నుంచి తప్పించుకోలేక పోవచ్చు. సమాజానికి ఆదర్శప్రాయంగా ఉండవ లసిన నాయకులే నేరగాళ్లయితే ఫలితం ఎలా ఉంటుందో చెప్పడానికి రేవణ్ణ ఉదంతమే ఉదా హరణ. ఇలాంటి గోముఖ వ్యాఘ్రాలు ఇంకా ఉన్నాయి. కోర్టులు వారికి కూడా తగిన శిక్షలు విధించవలసి ఉంది. ●

---

అమెరికా

# ట్రంప్ 'మాగా'కు వారసుడొచ్చాడు!

**గన్ని మోహన్**

అన్నీ నేనే, అంతానేనే ఉండాలని సర్వదా ప్రయత్నించే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఎట్టకేలకు తన రాజకీయ వారసుడిని ప్రకటించారు. అమెరికా పౌరులు, సెనేట్, ప్రతినిధుల సభల్లో ప్రజాప్రతినిధులందరూ విస్తుపోతున్నా ట్రంప్ మాత్రం తమ మేక్ అమెరికా గ్రేట్ అగైన్(మాగా)వారసత్వం కొనసాగించాలంటే ప్రస్తుత ఉపాధ్యక్షుడు జెడీ వాన్స్ ఒక్కరికే ఆ సమర్థత ఉందని ప్రకటించారు. అంతేకాకుండా జెడీవాన్స్ ఇటీవలి కాలంలో తాను కృషిచేసిన శాంతి ఒప్పందాలు, యుద్ధవిరమణ ఒప్పందాలు వంటి వాటికి కీలక భూమిక పోషించారని, ప్రపంచశాంతికి అవసరమైన కృషి చేయగలిగే సామర్థ్యం ఆయన ఒక్కరికే సొంతం అన్నట్లుగా ట్రంప్ చెప్పారు. ఆయనతోపాటు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియోకు సైతం ఆ సామర్థ్యాలు ఉన్నాయని, వీరిరువురూ కలిస్తే అమెరికాను తన నినాదం 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్'ను సార్థకం చేయగలుగుతారన్న విశ్వాసం తనకు ఉందన్నట్లు ట్రంప్ చెప్పారు. న్యాయంగా చెప్పాలంటే జెడీవాన్స్ మాగా ఉద్యమానికి సుస్పష్టమైన వారసుడని అన్నారు. అధ్యక్ష పదవిలోకి వచ్చి ఆరునెలలు పూర్తిచేసుకున్న ట్రంప్ వివిధ దేశాలపై అంటే సుమారు 90కిపైగా దేశాలపై సుంకాలు విధించి వివాదాస్పదుడయ్యారు. అమెరికా కోశాగారాన్ని నింపడమే పనిగా పెట్టుకున్న ట్రంప్ చివరకు తన మిత్రదేశాలు, వ్యూహాత్మక భాగస్వామ్య దేశాలను కూడా వదల్లేదు.దీనిపై అటు రిపబ్లికన్స్, సెనేట్‌లలో తీవ్రనిరసన వ్యక్తం అవుతున్నా తన ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులతో ఈ సుంకాల అమలుకు శ్రీకారం చుట్టారు. ఇక రాజకీయంగా చూస్తే ఎన్నికలకు ముందునుంచి కూడా ఫక్తు అమెరికన్ రాజకీయాలను అమలు చేస్తున్న జెడివాన్స్ భారత మూలాలున్న ఉషా చిలుకూరినివివాహం చేసుకున్న తర్వాత క్రియాశీల రాజకీయాల్లోకి రావడం ప్రారంభించారు. 2023నుంచి 2025 వరకూ అమెరికాలోని ఒహియో నుంచి సెనేట్‌లో ప్రాతినిధ్యం వహించారు. అమెరికాకు 50వ ఉపాధ్యక్షుడిగా అనూహ్యంగా వచ్చారు. జేమ్స్ డేవిడ్ వాన్స్ 1984 ఆగస్టు 2వ తేదీన వాన్స్ జన్మించిన తర్వాత విద్యా అనంతరం రిపబ్లికన్ పార్టీలో చేరి అమెరికా క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించారు. రాజకీయ నాయకుడేకాకుండా రచయిత, అటార్నిగాను మైరైన్‌కార్ప్స్‌లో పనిచేసిన ప్రముఖుడైన వాన్స్ సెనేట్ ప్రతినిధిగా రాజకీయాల్లో వెలుగులోకి వచ్చారు. రిపబ్లికన్ నేషనల్ కమిటీకి ఆర్థికవిభాగం చీఫ్‌గా కూడా వ్యవహరించారు. యేల్ లాస్కూలు నుంచి లా డిగ్రీ పొందిన తర్వాత కార్పొరేట్ లాయర్‌గా కొన్నాళ్లే కొనసాగారు. వెంచర్ క్యాపిటలిస్ట్‌గా కూడా ఉన్నారు. 2016లో ఆయన రచించి హిల్‌బిల్లీ ఎలిగీ పుస్తకంతో ఒక్కసారిగా అమెరికా పౌరుల దృష్టిని ఆకర్షించారు. అమెరికా చరిత్రలో అత్యంత పిన్నవయసులో ఎన్నికైన మూడో ఉపాధ్యక్షుడిగా కూడా ఆయన రికార్డు సాధించారు. అమెరికా మెరైన్ కార్ప్స్‌లో ఆయన మిలిటరీ జర్నలిస్టుగాపనిచేస్తూ 2005లో జరిగిన ఇరాక్ యుద్ధభూమిలో కూడా పనిచేసారు. యుద్ధఫోటోలు తీసి వ్యాసాలు రాస్తుండేవారు.లాస్కూలులో చదివిన తర్వాత వాన్స్ రిపబ్లికన్ సెనేటర్ జాన్ కార్నిన్‌కకు పనిచేసారు. జడ్జి డేవిడ్ బన్నింగ్‌వద్ద లా గుమస్తాగా కూడాచేసారు.ఆ తర్వాత శాన్ ఫ్రాన్సిస్కోకుమకాం మార్చి టెక్ ఇండస్ట్రీలో చేరి వెంచర్ క్యాపిటలిస్ట్‌గా పనిచేసారు. 2016లో ఒహియోకు మకాం మార్చి ఇక అక్కడి నుంచి క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించారు. విద్య, మాదకద్రవ్యాల నిరోధకం, ఇతర సామాజిక దుష్ఫలితాలపై ఎక్కువ పనిచేసారు. ఇక రిపబ్లికన్ నేషనల్ కన్వెన్షన్ లో ట్రంప్ ఉపాధ్యక్షుడిగా వాన్స్ పేరునుప్రకటిం చిన వెంటనే ఇక అమెరికా రాజకీయాల్లో జేమ్స్‌డేవిడ్ వాన్స్ పేరు మారుమోగిపోయింది. ఫ్లోరిడా సెనేటర్ మార్కో రుబియోతోపాటు దక్షిణ కరోలినా సెనేటర్‌టిమ్‌స్కాట్ పేర్లు కూడా వచ్చినా చివరకు వాన్స్‌కే ట్రంప్



జెడివాన్స్

మొగ్గు చూపించడంతో ఎన్నిక అనివార్యంగాజరిగి పోయింది.ఇక అప్పటినుంచి ట్రంప్‌నుఅంటిపెట్టుకునే నడిచిన వాన్స్ అమెరికా రిపబ్లికన్ రాజకీయాల్లో కీలకనేతగామారిపోయారు.అమెరికా అధ్యక్షుడిని కలిసేందుకు ఏ ఇతర ప్రపంచదేశాధినేత వచ్చినా ట్రంప్‌తోపాటే ఉంటూ తమ దేశ ప్రయోజనాలుచెడిపోని రీతిలోవ్యూహాత్మక బంధాల్లో కీలకంగా నిలిచారు.యువతరంలో జెడివాన్స్ ధోరణులు ఇతరసీనియర్లనే అబ్బురపరిచే స్థాయికి చేరాయంటే వాన్స్‌లో రాజకీయ పరిపక్వత మెండుగా కనిపిస్తోంది. ఒకదశలో ట్రంప్ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులపై వివిధ కోర్టుల్లో జడ్జిలు వ్యతిరేకంగా ఉత్తర్వులు జారీచేస్తే వాన్స్ నిర్మొహమాటంగా తన అభిప్రాయాలు చెప్పారు. జడ్జిలు కార్యనిర్వాహక వ్యవస్థపై నియంత్రణ సాధించే వీలులేదని పాలకవ్యవస్థదే ఫైనల్ అని తేల్చిచెప్పేసారు. గ్రీన్‌ల్యాండ్‌ను సొంతంచేసుకుంటామని చెప్పిన ట్రంప్ ఆకాంక్షకు అనుగుణంగానే ఉపాధ్యక్షుడుగా మొట్టమొదటి పర్యటన గ్రీన్‌ల్యాండ్‌లో జరిపారు. చైనా, రష్యాలు గ్రీన్‌ల్యాండ్‌ను ఆక్రమించాయని ఆరోపణలు కూడా చేసారు. డెన్మార్క్‌ను తీవ్రంగా హెచ్చరించారు కూడా. మ్యూనిచ్ భద్రతా సదస్సుల్లో కూడా యూరోప్ రక్షణాత్మక విధానాలపైనా కలవరం వ్యక్తం చేసారు. చైనా, రష్యాల నుంచే కాకుండా ఇరుగుపొరుగునుంచి కూడా ముప్పు ఉంటుందని తేల్చిచెప్పారు. అన్నింటికంటే కీలకంగా యుద్ధమోడుతున్న ఉక్రెయిన్ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అమెరికా పర్యటనలో శ్వేతసౌధం చర్చల్లో వాన్స్‌లో జరిపిన సంవాదం కూడా ప్రపంచ వ్యాప్తంగా మీడియాను ఆకర్షించింది. నిరంతరం తనను వెన్నంటే నడుస్తున్న వాన్స్‌కు ట్రంప్ ప్రాధాన్యత నివ్వడానికి ఇవే కారణాలై ఉండొచ్చన్న భావన కూడా వ్యక్తమవుతోంది. మొత్తంగా చూస్తే జెడివాన్స్ ట్రంప్ ప్రకటించిన 'మాగా' వారసత్వ పగ్గాలు చేపడతారన్నది మాత్రం స్పష్టమైంది. అయితే ట్రంప్ కొనితెచ్చుకున్న వివాదాలు కొనసాగిస్తారా,తనదంటూ ప్రత్యేక శైలిని ప్రదర్శిస్తారా అన్నదే ఇప్పుడు వేచిచూడాల్సిన అంశం. ●

---

# డిజిపిన్ తో పిన్ కోడ్ కు చెల్లుచీటీ

**యేచన్ చంద్ర శేఖర్**

సాంకేతిక విప్లవం పుణ్యమా అన్ని వాణిజ్య కార్యకాలాపాల తీరుతెన్నులు పూర్తిగా మారిపోతున్న నేటి తరుణంలో ఆన్‌లైన్ కొనుగోళ్లు సర్వసాధారణమైపోతున్నాయి. ఆన్‌లైన్‌లో వస్తువులు బుక్ చేసిన వెంటనే కొన్ని రోజుల్లో లేదా గంటల్లోనే, ప్యాకేజీలు మన ఇంటికి వచ్చి చేరుతున్నాయి. అయితే, సమాచార వ్యవస్థ అంతగా వృద్ధి చెందని గతంలో పరిస్థితులు ఇంత సౌకర్యవంతంగా ఉండేవి కావు. ఘనమైన చరిత్రగల భారతీయ తపాలా వ్యవస్థ కూడా మోర్యుల కాలం నాటి మాదిరిగానే దూతలు (మెసెంజర్) పావురాల నుండి నేటి ఆధునిక నెట్‌వర్క్ వరకు విప్లవాత్మక పరిణామాలకు గురైంది. 18, 19వ శతాబ్దాలలో తపాలా కార్యాలయాలు ఏకరీతి తపాలా రేట్లను ప్రవేశపెట్టిన బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీతో అధికారికీకరణ ప్రారంభమైంది. భారతదేశంలోని తపాలా వ్యవస్థ తూర్పు ఇండియా కంపెనీ ఆధ్వర్యంలోని ప్రాథమిక వ్యవస్థ నుండి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగతపాలా సేవ అయిన ఆధునిక ఇండియా పోస్ట్ గా పరిణామం చెందింది. 1852లో మొట్టమొదటి తపాలా బిళ్ల విడుదల, 1854లో పోస్ట్ ఆఫీస్ చట్టం రూపకల్పన, అంచెలంచలుగా 160,000కు పైగా తపాలా కార్యాలయాల విస్తరణ, అంతకు మించి ఆగస్టు 15, 1972న ప్రవేశపెట్టబడిన ఆరు అంకెల పిన్ కోడ్ (పోస్టల్ ఇండెక్స్ నంబర్) వ్యవస్థ భారతీయ తపాలా వ్యవస్థలో ముఖ్యమైన మైలురాళ్లుగా అభివర్ణించవచ్చు. దాదాపు ఐదున్నర దశాబ్దాల 'పిన్ కోడ్' మనుగడ అనంతరం, దాని కొన్ని పరిమితుల దృష్ట్యా, మే 27, 2025న దేశవ్యాప్తంగా ప్రతి 44 చదరపు మీటర్ల ప్రాంతానికి 10 సంఖ్యల అంకెలు,అక్షరాల గుర్తింపును (ఆల్ఫాన్యూమరిక్ ఐడెంటిఫైయర్) ఉపయోగించే 'డిజిపిన్ అనే డిజిటల్ అడ్రస్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖలో అదనపు కార్యదర్శిగా ఉన్న శ్రీరామ్ భికాజీ వేలంకర్ చొరవతో భారతీయ పిన్ కోడ్ వ్యవస్థను ప్రవేశపెట్టగా ఈ వ్యవస్థను దేశవ్యాప్తంగా ఉత్తరాలు పార్సిళ్ల విభజన (మెయిల్ సార్టింగ్) బట్వాడాను (డెలివరీ) క్రమబద్ధీకరించడానికి ఆగస్టు 15, 1972న ప్రవేశపెట్టారు. స్థలాల పేర్లలో సారూప్యత, అక్షర దోషాలు చిరునామాలలో ఉపయోగించే విభిన్న భాషల వల్ల ప్రాంతాల వారీగా ఉత్తరాలు పార్సిళ్ల విభజన ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడానికి ఇది అభివృద్ధి చేయబడింది. పిన్ కోడ్‌తో విస్తారమైన భౌగోళిక ప్రాంతాలను చిన్న, జోన్‌లు, సబ్‌జోన్‌లు, జిల్లాలు, వ్యక్తిగత పోస్టాఫీస్ ప్రాంతాలుగా విభజించడంతో పోస్టల్ కార్మికులు ఆటోమేటెడ్ సిస్టమ్‌లు మెయిల్ గమ్యస్థానాన్ని త్వరితగతిన గుర్తించి సంబంధిత ప్రాంతీయ కార్యాలయానికి తరలించేలా మొత్తం విభజన ప్రక్రియను వేగవంతం చేస్తుంది. ప్రతి పిన్ కోడ్ నిర్దిష్ట డెలివరీ పోస్టాఫీసుకు ప్రత్యేకమైనది కావడంతో స్థలాల పేర్లలో సారూప్యత, అక్షర దోషాలు చిరునామాలలో ఉపయోగించే విభిన్న భాషల వల్ల కలిగే అస్పష్టతను ఇది చాలా వరకు కట్టడి చేయగలిగింది. యంత్రంచదవగలిగే ఆధునిక ఆటోమేటెడ్ మెయిల్‌సార్టింగ్ వ్యవస్థల ప్రవేశం మాన్యువల్ సార్టింగ్‌లో లోపాలు తగ్గించి మెయిల్ సరైన చిరునామాదారుకు చేరవేయడంలో ఎంతో కీలకంగా మారింది. పిన్ కోడ్‌లు, ప్రధానంగా మెయిల్ డెలివరీ కోసం రూపొందించబడినప్పటికీ, ఇప్పుడు ఇకామర్స్ వంటి ఇతర రంగాలలో షిప్పింగ్ ఖర్చులను మదింపు వేసేందుకు చిరునామా లను ధృవీకరించడానికి కూడా ఉపయోగించబడడం గమనార్హం. డిజిపిన్ అనేది ఓపెన్‌సోర్స్, జియోకోడెడ్, గ్రిడ్‌ఆధారిత డిజిటల్ అడ్రస్ వ్యవస్థ. ఇది పిన్ కోడ్‌ల కంటే మరింత ఖచ్చితత్వంతో స్థానాలను గుర్తించడంలో ఉపకరిస్తుంది. ఈ అధునాతన వ్యవస్థ ఇండియన్ పోస్టల్ డిపార్ట్‌మెంట్, ఐఐటి హైదరాబాద్ ఇస్రో నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌ల ఉమ్మడి భాగస్వామ్యంతో అభివృద్ధి చేయబడుతోంది. లాస్ట్‌మైల్ కనెక్టివిటీ, ఇకామర్స్, విపత్తు ప్రతిస్పందన ప్రజా సేవాడెలివరీ వంటి సేవలను మెరుగు పరచడం ఈ వ్యవస్థ ప్రధాన లక్ష్యం. డిజిపిన్‌లను




అధి కారిక పోర్టల్ 'నో యువర్ డిజిపిన్' కానీ (మాపల్స్) యాప్ ద్వారా కానీ ఏదైనా చిరునామాను గుర్తించవచ్చు. ప్రభుత్వ లింకును ఉపయోగించి మొదట మొబైల్ ఫోన్ లేదా కంప్యూటర్‌లో ఒక స్థానం ఖచ్చితమైన స్థాన ప్రాప్యతను మ్యాప్ ఇంటర్‌ఫేస్‌ని ఉపయోగించడం ద్వారా కానీ లేదా చిరునామాను మాన్యువల్‌గా నమోదు చేయడం ద్వారా కానీ గుర్తించవచ్చు. స్థానాన్ని ఖచ్చితంగా గుర్తించిన తర్వాత, సిస్టమ్ ఆ 4 4 చదరపు మీటర్ల నిర్దిష్ట స్థానానికి అక్షాంశం రేఖాంశం ఆధారంగా ప్రత్యేకమైన 10అక్షరాల ఆల్ఫాన్యూమరిక్ డిజిపిన్‌ను స్వయంచాలకంగా ఉత్పత్తి చేస్తుంది. డిజిపిన్‌ను రూపొందించే ప్రక్రియ అత్యంత సరళంగా ఉండేలా రూపొందించబడినప్పటికీ, సరైన డిజిపిన్ ఉత్పత్తి కావడానికి స్థానాన్ని ఖచ్చితంగా నమోదు చేయడం లేదా పిన్ పాయింట్ చేయడం చాలా ముఖ్యం. ఈస్ట్ ఇండియా కంపెనీ, మొదట వారి స్వంత పరిపాలనా అవసరాల కోసం భారతదేశంలో 1766లో మొట్టమొదటి తపాలా వ్యవస్థను స్థాపించింది. 1766లో రాబర్ట్ క్లైవ్ ఒక సాధారణ తపాలా వ్యవస్థను ఏర్పాటు చేయగా వారెన్ హేస్టింగ్స్ 1774లో కలకత్తా జనరల్ పోస్ట్ ఆఫీస్ (జిపిఒ) ను స్థాపించాడు. దీంతో రుసుముతో కూడిన తపాలా (పోస్టల్) సేవలు క్రమంగా ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. దేశంలో మొదటి పోస్టాఫీసులు కలకత్తా1774, మద్రాస్1786, బొంబాయి 1794లలో స్థాపించబడ్డాయి. లార్డ్ డల్హౌసీ ప్రవేశపెట్టిన 1854 పోస్ట్ ఆఫీస్ చట్టం, పోస్టల్ రేట్లను ప్రామాణికం చేయడంతో పాటు ఏకరీతి పోస్టల్ స్టాంపులను ప్రవేశపెట్టడంతో అది పోస్టల్ వ్యవస్థ పరిధిని గణనీయంగా విస్తరించింది. భారతీయులకు 160 సంవత్సరాల పాటు అత్యవసర మంచి చెడు వార్తలను అందించిన టెలిగ్రామ్ సేవలు ఏప్రిల్ 27,1854న ముంబై నుండి పూణేకు పంపబడిన మొదటి టెలిగ్రామ్‌తో ప్రారంభమైంది.ముఖ్యంగా 1980 దశకం భారతదేశంలో టెలిగ్రామ్ సేవలకు స్వర్ణయుగమని చెప్పవచ్చు. కేవలం ఒక్క ఢిల్లీ ప్రధాన పోస్టాఫీసులోనే రోజుకు ఒక లక్ష టెలిగ్రామ్‌లు పంపించడం అందుకోవడం జరిగేది. ఇండియా పోస్ట్‌మరొక ప్రజాదరణ పొందిన 'మనీ ఆర్డర్' వ్యవస్థ జనవరి 1, 1880న తొలినాళ్లలో నిధుల బదిలీని సులభతరం చేయడానికి, ముఖ్యంగా ఆదాయాలు అద్దె చెల్లించాల్సిన వ్యక్తుల కోసం ప్రవేశపెట్టబడింది. కాలక్రమంలో,ఇది పోస్టల్ వ్యవస్థ ద్వారా డబ్బు పంపడానికి విస్తృతంగా ఉపయోగించే పద్ధతిగా మారింది. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రకారం, 1854లో దాదాపు 700 ఉన్న పోస్టాఫీసుల సంఖ్య, 1900 నాటికి 12,970కి పైగా పెరిగింది. ముఖ్యంగా క్లిష్ట ప్రాంతాలలో మెయిల్ డెలివరీ చేయడంలో డాక్ రన్నర్లు (దూతలు) కీలక పాత్ర పోషించగా రైల్వేలు డెలివరీ సమయాలను మరింత మెరుగుపరిచింది. ఆసియాలోని మొట్టమొదటి అతికించే పోస్టల్ స్టాంపులు, సిండే డాక్, 1852లో సిండే (సింధ్) ప్రావిన్స్‌లో ప్రవేశపెట్టబడిందని ది పోస్టల్ మ్యూజియం ద్వారా తెలుస్తోంది. భారతదేశం 1876లో యూనివర్సల్ పోస్టల్ యూనియన్‌లో చేరడం ద్వారా ప్రపంచ నెట్‌వర్క్‌లో తన ఉనికిని మరింతగా చాటుకుంది.1947లో స్వాతంత్ర్యానంతరం భారత ప్రభుత్వ నియంత్రణలోకి వచ్చిన తపాలా వ్యవస్థ తన నెట్‌వర్క్ సేవలను మరింతగా విస్తరించి పట్టణ, గ్రామీణ ప్రాంతాలను అనుసంధానించడంలో కీలక పాత్ర పోషించింది. 1986లో 'స్పీడ్ పోస్ట్', ఆ తర్వాత ఎక్స్‌ప్రెస్ పార్సెల్ పోస్ట్,ఇతర సేవలు ప్రవేశపెట్ట బడ్డాయి. ఇండియాపోస్ట్ ఏప్రిల్ 1,2015న దేశవ్యాప్తంగా దాని అత్యంత ప్రజాదరణ పొందిన సాంప్రదాయ మనీ ఆర్డర్ వ్యవస్థను నిలిపివేసింది.దీనితో పోస్టాఫీసుల ద్వారా నిధులను ఇంటింటికి చేరవేసే 135సంవత్సరాల పురాతన సేవకు కాలం చెల్లిపోయింది.అయితే, ఇండియా పోస్ట్ సాంప్రదాయ మనీ ఆర్డర్‌వ్యవస్థను ఎలక్ట్రానిక్ మనీ ఆర్డర్లు (ఈఎంఒ) ఇన్‌స్టంట్ మనీ ఆర్డర్లు (ఐఎంఒ)తో భర్తీచేసింది. 1990 దశకం ఆరంభంలో డిజిటల్ సమాచారవ్యవస్థ ఇంటర్నెట్ విజృంభణతో టెలిగ్రామ్ సేవలద్వారా తపాలాశాఖకు అనేక నష్టాలు సంభవించడంతో 160సంవత్సరాల పాటు ఎంతో విలువైన సేవలను అందించిన ఈ సేవను భారత ప్రభుత్వం జూలై 15, 2013న శాశ్వతంగా నిలిపివేసింది. అభివృద్ధి చెందుతున్న సాంకేతికపరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూఇండియా పోస్ట్ ఇ చెల్లింపు సేవలు, ఇకామర్స్ డెలివరీ, డిజిటల్ పరిష్కారాలతో పోస్టాఫీసులను ఆధునీకరించింది. ●

# చెలామణిలో లేని 334 పార్టీలు రద్దు

## రాజకీయ వ్యవస్థ నప్రక్షాళన దిశగా ఇసి

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** దేశంలోని రాజకీయ వ్యవస్థ ప్రక్షాళన దిశగా కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. గత ఆరేళ్లుగా కనీసం ఒక్క ఎన్నికలో కూడా పోటీ చేయని, దేశంలో చెలామణీలోలేని 334రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తున్నట్లు శనివారం అధికారికంగా ప్రకటించింది. కేవలం కాగితాలకే పరిమితమైన ఈ పార్టీలపై వేటు వేయడం ద్వారా ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంచాలని ఈసీ లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఎన్నికల సంఘం నిబంధనల




ప్రకారం, రిజిస్టర్ అయిన పార్టీలు క్రమం తప్పకుండా ఎన్నికల్లో పోటీ చేయాల్సి ఉంటుంది. అయితే, 2019 నుంచి ఇప్పటివరకు ఈ 334 పార్టీలు ఏ ఎన్నికలోనూ తమ అభ్యర్థులను నిలబెట్టలేదు. అంతేకాకుండా, ఈ పార్టీలు రిజిస్ట్రేషన్ సమయంలో ఇచ్చిన చిరునామాలలో వాటి కార్యాలయాలు భౌతికంగా లేవని క్షేత్రస్థాయి పరిశీలనలో తేలిందని ఈసీ స్పష్టం చేసింది. ఈ రెండు కీలక నిబంధనలను పాటించడంలో విఫలమైనందుకే వాటి గుర్తింపును రద్దు చేసినట్లు వివరించింది. ఈ ప్రక్షాళన చర్యకు ముందు దేశంలో మొత్తం 2,854 రిజిస్టర్డ్ గుర్తింపు లేని పార్టీలు ఉండేవి. తాజా నిర్ణయంతో 334 పార్టీలను జాబితా నుంచి తొలగించగా, ప్రస్తుతం వాటి సంఖ్య 2,520కి తగ్గింది. ఈ చర్య దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నమోదైన పార్టీలకు వర్తిస్తుంది. అయితే, ఈ నిర్ణయం కేవలం గుర్తింపు లేని, క్రియారహితంగా ఉన్న పార్టీలకు మాత్రమే వర్తిస్తుందని ఈసీ తెలిపింది. ప్రస్తుతం దేశంలో చురుకుగా ఉన్న 6 జాతీయ పార్టీలు, 67 రాష్ట్ర స్థాయి పార్టీల కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావం ఉండదని స్పష్టం చేసింది. ఎన్నికల వ్యవస్థలో జవాబుదారీతనం పెంచేందుకు భవిష్యత్తులోనూ ఇలాంటి చర్యలు కొనసాగుతాయని ఎన్నికల సంఘం వర్గాలు సూచించాయి. గుర్తింపులేని పార్టీల జాబితాలో తెలుగు రాష్ట్రాలనుంచి 18 పార్టీలున్నాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి ఐదు, తెలంగాణ నుంచి పదమూడు పార్టీలున్నట్లు ఈసీ తెలిపింది. ఆరు జాతీయ పార్టీలపరంగా బిజెపి, ఐఎన్‌సి అంటే కాంగ్రెస్ పార్టీ, సిపిఎం, బహుజన్‌సమాజ్ పార్టీ, ఆమ్ ఆద్మీపార్టీ, నేషనల్ పీపుల్స్ పార్టీలున్నాయి.




## భారతీయ పౌరసత్వం వదిలేసిన రెండులక్షలమంది పౌరులు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** భారత పౌరసత్వాన్ని వదులుకుని విదేశీ పౌరసత్వం స్వీకరిస్తున్న వారి సంఖ్యఏటా పెరుగుతూనే ఉంది. గతేడాది కూడా రెండు లక్షల మందికి పైగా భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకున్నారని కేంద్ర ప్రభుత్వం శుక్రవారం లోక్‌సభకు తెలియజేసింది. వరుసగా మూడో ఏడాది కూడా ఈ సంఖ్య రెండు లక్షల మార్కును దాటడం గమనార్హం. కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ అడిగిన ప్రశ్నకు కేంద్ర విదేశాంగశాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఆయన వెల్లడించిన గణాంకాల ప్రకారం, 2024లో 2,06,378 మంది భారత పౌరసత్వాన్ని వదులుకున్నారు. గత నాలుగేళ్ల గణాంకాలను పరిశీలిస్తే, 2020లో 85,256 మంది, 2021లో 1,63,370 మంది, 2022లో అత్యధికంగా 2,25,620 మంది, 2023లో 2,16,219 మంది పౌరసత్వాన్ని త్యజించారు. దశాబ్దం క్రితంతో పోలిస్తే ఈ సంఖ్య దాదాపు రెట్టింపు అయింది. 2011 నుంచి 2014 మధ్య ఏటా సుమారు 1.2 లక్షల మందే పౌరసత్వాన్ని వదులుకున్నారు. అయితే, పౌరసత్వాన్ని వదులుకోవడానికి గలకారణాలు పూర్తిగా వ్యక్తిగతమైనవని, అవి ఆయా వ్యక్తులకు మాత్రమే తెలుస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సుమారు 3.43 కోట్ల మంది ప్రవాస భారతీయులు ఉన్నారని, వారిలో 1.71 కోట్లు భారత సంతతికి చెందిన వారు కాగా, మరో 1.71 కోట్ల మంది ప్రవాస భారతీయులు ఎన్‌ఆర్‌ఐలని ప్రభుత్వం తెలిపింది.




## ఎయిరిండియా ఉద్యోగులు,పైలట్ల వయోపరిమితి పెంపు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిరిండియా సంస్థ తమ ఉద్యోగులకు సంబంధించి ఒక కీలక నిర్ణయం తీసుకుంది. సంస్థలోని పైలట్లు, ఇతర సిబ్బంది పదవీ విరమణ వయసును పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయంతో పైలట్ల రిటైర్మెంట్ వయసు 65 ఏళ్లకు, ఫైలట్లు కాని ఇతర సిబ్బంది (నాన్ ఫ్లయింగ్ స్టాఫ్) రిటైర్మెంట్ వయసు 60 ఏళ్లకు పెరగనుంది. ప్రస్తుతం ఈ రెండు విభాగాల ఉద్యోగుల పదవీ విరమణ వయసు 58 ఏళ్లుగా ఉంది. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, ఇటీవల జరిగిన ఒక టౌన్‌హాల్ సమావేశంలో ఎయిరిండియా సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ క్యాంప్‌బెల్ విల్సన్ ఈ విషయాన్ని స్వయంగా వెల్లడించారు.

## బైద్యనాథ్ ఆలయంలోకి చొచ్చుకెళ్లిన బిజెపి ఎంపిలపై కేసు

**రాంచీ,ఆగస్టు 9:** బీజేపీ ఎంపీలు నిశికాంత్ దూబే, మనోజ్ తివారీతో పాటు మరికొంత మందిపై జార్ఖండ్ పోలీసులు కేసు నమోదు చేశారు. దేవఘడ్‌లోని బాబా బైద్యనాథ్ జ్యోతిర్లింగ క్షేత్రంలోని ప్రధాన గర్భగుడిలోకి ఆ ఎంపీలు చొచ్చుకెళ్లినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆగస్టు 2వ తేదీన ఆ ఎంపీలు మతపరమైన మనోభావాలను గౌరవించకుండా ప్రవర్తించినట్లు కేసులో పేర్కొన్నారు. భారతీయ న్యాయ సంహితలోని పలు సెక్షన్ల కింద కేసు బుక్ చేశారు. ఆలయ ప్రధాన పూజారి కార్తీక్ నాథ్ ఠాకూర్ ఆ ఇద్దరు ఎంపీలపై ఫిర్యాదు చేశారు. ఆగస్టు 2వ తేదీన రాత్రి 8.45 నిమిషాల నుంచి 9 మధ్య వీఐపీలకు కానీ, వీఐపీలకు కానీ ఎంట్రీ లేదు. శ్రావణ మాసం సందర్భంగా ఆ సమయంలో గర్భగుడిలో ప్రత్యేక పూజాలు నిర్వహిస్తుంటారు. ఎంపీలు ఇద్దరూ దూసుకు రావడం పట్ల బాబా బైద్యనాథ్ మందిర్ పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. విధుల్లో ఉన్న పోలీసులతోనూ దురుసుగా ఆ ఎంపీలు ప్రవర్తించినట్లు ఆరోపణలు ఉన్నాయి.

# రాహుల్ విందులో చివరి వరుసలో థాకరేలు

## అస్త్రంగా మలుచుకున్న బిజెపి, షిండే సేన!

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇటీవల ఏర్పాటు చేసిన విందు సమావేశంలో శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ థాకరే చివరి వరుసలో కూర్చోవడం మహారాష్ట్ర రాజకీయాల్లో పెను దుమారం రేపింది. ఈ ఫొటోను ఆధారంగా చేసుకుని బీజేపీ, ఏక్‌నాథ్ షిండే వర్గాలు ఉద్ధవ్‌పై తీవ్ర విమర్శలకు దిగగా, శివసేన (యూబీటీ) అంతే దీటుగా బదులిచ్చింది. దీంతో ఇరు వర్గాల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. ఇటీవల జరిగిన 'ఇండియా' కూటమి సమావేశంలో భాగంగా రాహుల్ గాంధీ ఇచ్చిన విందులో ఉద్ధవ్ థాకరే, ఆయన కుమారుడు ఆదిత్య థాకరే, ఎంపీ సంజయ్ రౌత్ చివరి వరుసలో కూర్చున్నారు. ఎన్నికల కమిషన్ పక్షపాతంగా వ్యవహరిస్తోందని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ ఫొటోను మహారాష్ట్ర బీజేపీ తమ సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేసి ఈ చిత్రంలో ఆత్మగౌరవాన్ని వెతకండి అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించింది. ఈ విషయంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఘాటుగా స్పందించారు. శివసేన ఎన్డీఏలో ఉన్నప్పుడు ఉద్ధవ్ థాకరేకు ఎప్పుడూ ముందు



వరుసలోనే గౌరవం దక్కేది. ఢిల్లీకి తలవంచేది లేదని చెప్పిన ఆయన పరిస్థితి ఇప్పుడు ఎలా ఉందో చూడండి. ఇది మాకు బాధ కలిగిస్తోందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కూడా స్పందిస్తూ బాలాసాహెబ్ థాకరే ఆశయాలను, ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన వారికి ఇలాంటివి ఏమీ అనిపించవు. కాంగ్రెస్ వారికి వారి స్థానం ఏమిటో చూపించింది అని ఎద్దేవా చేశారు. బీజేపీ, షిండే వర్గాల విమర్శలపై శివసేన యూబీటీ నేతలు తీవ్రంగా స్పందించారు. ఎంపీ సంజయ్ రౌత్ మాట్లాడుతూ నిజానికి మాకు ముందు వరుసలోనే సీట్లు ఇచ్చారు. కానీ ప్రజెంటేషన్ ఇస్తున్న టీవీ స్క్రీన్ సరిగా కనిపించకపోవడంతో మేమే వెనక్కి వెళ్లి కూర్చున్నాం. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ మాకు ఎంతో గౌరవం ఇచ్చారు. బిజెపి అనవసరంగా ఎవరు ఎక్కడ కూర్చున్నారనే దానిపై రాద్ధాంతం చేస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆదిత్య థాకరే స్పందిస్తూ కొంత మంది ముందు వరుసలో సీటు కోసం పాకులాడుతారు. కానీ అది మాకు అవసరం లేదు. అక్కడ స్నేహపూర్వక వాతావరణం ఉంది. ఎన్నికల కమిషన్ బిజెపికార్యాలయం నుంచి నడుస్తోందన్న నిజం రాహుల్ గాంధీ ప్రజెంటేషన్‌లో బయటపడటమే వారి ఆగ్రహానికి కారణమని విమర్శించారు.

# భారీ వర్షాలకు గోడకూలి ఎనిమిది మంది మృతి

## ఇద్దరు చిన్నారులు, మహిళలు కూడా..

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** దేశ రాజధాని ఢిల్లీలో కురుస్తున్న కుండపోత వర్షాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. శనివారం ఉదయం ఆగ్నేయ ఢిల్లీలోని జైత్‌పూర్ ప్రాంతంలో ఓ గోడ కూలిపోవడంతో ఇద్దరు చిన్నారులు, మహిళలతో సహా ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, జైత్‌పూర్‌లోని హరినగర్ మురికివాడలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి అక్కడి ఓ ఆలయం సమీపంలోని గోడ పూర్తిగా నానిపోయింది. ఉదయం ఒక్కసారిగా పెద్ద శబ్దంతో గోడ కూలిపోవడంతో సమీపంలో నివసిస్తున్న వారు శిథిలాల కింద చిక్కుకుపోయారు. మృతులను ముట్టు అలీ (45),



రబీబుల్ (30), షబీబుల్ (30), రుబీనా (25), డాలీ (25), హాషిబుల్, రుఖ్సానా (6), హసీనా (7)గా గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీసి ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ, మార్గమధ్యంలోనే వారు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. పాత ఇనుము వ్యాపారులు నివసించే ఈ మురికివాడలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు అధికారులు ముందుజాగ్రత్త చర్యగా ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించారు. స్తంభించిన జనజీవనం, విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా ఢిల్లీఎన్‌సీఆర్ పరిధిలో జనజీవనం పూర్తిగా స్తంభించింది. రాఖీ పండుగ రద్దీకి తోడు వర్షం కూడా తోడవడంతో పలు ప్రధాన రహదారులపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. మధుర రోడ్, కన్నాట్ ప్లేస్ సహా అనేక ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షం ప్రభావం విమాన సర్వీసులపైనా పడింది. ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రాకపోకలు సాగించాల్సిన 130కి పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నట్లు ఫ్లైట్‌రాడార్ డేటావెల్లడించింది. ఇండిగో, స్పైస జెట్, ఎయిర్ ఇండియా వంటి విమాన యాన సంస్థలుప్రయాణికులకుసూచనలు జారీ చేశాయి. ప్రయాణానికి ముందు విమానస్టేటస్ చెక్ చేసుకోవాలని, తగినంత సమయంతో విమా నాశ్రయానికి చేరుకోవాలని ఎక్స్ వేదికగా కోరాయి.

# తనను తానే నాశనం చేసుకుంటున్న ట్రంప్

## జాన్ హాప్‌కిన్స్ వర్సిటీ ప్రొఫెసర్ స్టీవ్ హాంకే

**వాషింగ్టన్, ఆగస్టు 9:** భారత్‌తో వాణిజ్య యుద్ధానికి దిగిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తనను తానే నాశనం చేసుకుంటున్నారని ప్రముఖ అమెరికన్ ఆర్థికవేత్త, జాన్ హాప్‌కిన్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ స్టీవ్ హాంకే తీవ్రంగా విమర్శించారు. ప్రపంచ దేశాలపై ట్రంప్ ఏకపక్షంగా విధిస్తున్న టారిఫ్‌లు అర్థరహితమని, ఆయన ఆర్థికవిధానాలు పూర్తిగా తప్పని ఆయన అభిప్రాయపడ్డారు. భారత ఉత్పత్తులపై ట్రంప్ విధించిన టారిఫ్‌లు పూర్తిగా చెత్త నిర్ణయమని, అది ఇసుక మీద కట్టిన మేడలాంటిదని ఆయన టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. నెపోలియన్ చెప్పినట్టు, శత్రువు తనను తాను నాశనం చేసుకుంటున్నప్పుడు మనం జోక్యం చేసుకోకూడదు. ప్రస్తుతం ట్రంప్ అదే పని



చేస్తున్నారని హాంకే అన్నారు. ట్రంప్ పేకమేడ త్వరలోనే కూలిపోతుందని, కాబట్టి ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి జైశంకర్ కాస్త వేచి చూసే ధోరణి అవలంబించాలని ఆయన సూచించారు. రష్యా నుంచి భారత్ నిరంతరాయంగా చమురు దిగుమతి చేసుకుంటుండటాన్ని కారణంగా చూపుతూ, భారత వస్తువులపై అమెరికా మొదట 25 శాతం, ఆ తర్వాత దానిని అదనంగా మరో 25 శాతం పెంచి మొత్తం 50 శాతానికి చేర్చింది. బ్రెజిల్‌తో పాటు భారత్ కూడా ఇప్పుడు అమెరికా నుంచి అత్యధికంగా 50 శాతం టారిఫ్‌లను ఎదుర్కొంటున్న దేశంగా నిలిచింది. అమెరికా చర్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఇది అన్యాయమైన, అసమంజసమైన చర్య అని పేర్కొంది. ఈ నిర్ణయం వల్ల దేశంలోని టెక్స్‌టైల్స్, మెరైన్, లెదర్ వంటి రంగాలు తీవ్రంగా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఆర్థిక ఒత్తిళ్లకు తలొగ్గే ప్రసక్తే లేదని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. మరోవైపు, భారత్‌పై అక్రమంగా ఒత్తిడి తెస్తున్నారంటూ రష్యా, చైనాలు కూడా ట్రంప్‌పై విరుచుకుపడ్డాయి. అయితే, ఈ విమర్శలను ట్రంప్ తోసిపుచ్చారు. టారిఫ్‌ల వల్ల దేశ ఖజానాకు వందల బిలియన్ డాలర్లు వస్తున్నాయని, స్టాక్ మార్కెట్‌పై కూడా సానుకూల ప్రభావం చూపుతోందని ఆయన ట్రూత్ సోషల్ వేదికగా పేర్కొన్నారు. టారిఫ్‌లపై వివాదం పరిష్కారమయ్యే వరకు భారత్‌తో ఎలాంటి వాణిజ్య చర్చలు ఉండవని కూడా ఆయన తేల్చి చెప్పారు.

# ట్రంప్‌కు నోబెల్ ఇవ్వాలని ఐదుదేశాల మద్దతు

**వాషింగ్టన్, ఆగస్టు 9:** నోబెల్ శాంతి బహుమతి అందుకోవాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆకాంక్షకు రోజురోజుకూ మద్దతు పెరుగుతోంది. అధ్యక్షుడిగా పాలనా బాధ్యతలు చేపట్టిన ఆరు నెలల్లోనే ట్రంప్ అద్భుతాలు చేశారని పలు దేశాధినేతలు పేర్కొంటున్నారు. ఆయనకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు అమెరికా అధ్యక్ష భవనంకూడా ఇటీవలే మీడియాకు ఓ ప్రకటనకూడా విడుదల చేసింది. ఆరు నెలల కాలం లో దాదాపు నెలకు ఓ యుద్ధం చొప్పున ఆరు యుద్ధాలను ట్రంప్ నివారించారని, ప్రపంచ శాంతి కోసం ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొంది. తాజాగా ట్రంప్ కు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలంటూ అజర్ బైజాన్, ఆర్మేనియా దేశాధినేతలు ప్రతిపాదించారు. దీంతో ట్రంప్‌కు మద్దతు తెలుపుతున్న దేశాల సంఖ్య ప్రస్తుతం ఐదుకు చేరింది. పాకిస్థాన్, ఇజ్రాయెల్ దేశాలు చాలా రోజుల క్రితమే ట్రంప్‌కు నోబెల్ ఇవ్వాలని ప్రతిపాదించాయి. రెండు రోజుల క్రితం కాంబోడియా కూడా ఇదే విధమైన ప్రకటన చేసింది. ట్రంప్ నివారించిన యుద్ధాలు ఇవేనని కూడా వైట్‌హౌస్ ప్రకటించింది. థాయ్ లాండ్– కాంబోడియా,



అజర్ బైజాన్–ఆర్మేనియా, ఇండియా– పాకిస్థాన్, ఇజ్రాయెల్– ఇరాన్, రువాండా– కాంగో, సెర్బియా– కొసావో, ఈజిప్ట్– ఇథియోపియా దేశాల్లో జరుగుతున్న యుద్ధాలను ఆపి హింసను నివారించినట్లు శ్వేతసౌధం ప్రతినిధి ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే.

## భోపాల్‌లో చెట్టుకు రాఖీ కట్టిన కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్

**భోపాల్, ఆగస్టు 9:** దేశవ్యాప్తంగా అన్నాచెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి వేడుకలు శనివారం ఘనంగా జరుగుతున్నాయి. ఈ పండుగ సందర్భంగా మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో కేంద్ర మంత్రి



శివరాజ్ సింగ్ చౌహాన్ ఓ వినూత్న కార్యక్రమంతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఆయన సంప్రదాయానికి భిన్నంగా ఓ చెట్టుకు రాఖీ కట్టి ప్రకృతి పరిరక్షణ ప్రాముఖ్యతను చాటారు. భోపాల్‌లో జరిగిన రాఖీ వేడుకల్లో పాల్గొన్న శివరాజ్ సింగ్ చౌహాన్, ఓ వృక్షానికి రెండు రాఖీలు కట్టి, హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'వృక్షాలు మనకు ప్రాణ వాయువైన ఆక్సిజన్‌ను అందిస్తాయి. పక్షులు, ఇతర జీవరాశులు కూడా చెట్లనే జీవనాధారంగా చేసుకుని బతుకుతాయి. అలాంటి ప్రకృతిని కాపాడుకోవడం మనందరి బాధ్యత' అని సందేశమిచ్చారు. మానవ సంబంధాలతో పాటు ప్రకృతితో బంధాన్ని కూడా పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం, అక్కడికి వచ్చిన పలువురు మహిళలు, యువతులు కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కురాఖీలుకట్టారు. ఆయన వారిని ఆప్యాయంగా ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈవేడుకలో సంప్రదాయం, సామాజిక సందేశం కలగలిసి ఉండటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



# శాంతి కోసం భూభాగాన్ని వదులుకోం: జెలెన్‌స్కీ


## డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలపై ఉక్రెయిన్ అధ్యక్షుడి మండిపాటు

**కీవ్, ఆగస్టు 9:** మూడున్నరేళ్లకు పైగా కొనసాగుతోన్న రష్యా–ఉక్రెయిన్ యుద్ధానికి తెర పడేలా చేసేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగానే వచ్చేవారం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో భేటీకి సిద్ధమవుతున్న ఆయన శాంతి ఒప్పందంలో భూభాగాల మార్పిడి ఉంటుందనే సంకేతాలిచ్చారు. అయితే దీనిని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తోసిపుచ్చారు. శాంతి కోసం భూభాగాన్ని వదులుకోబోమని తేల్చిచెప్పారు. ఈ నెల 15న అలస్కా వేదికగా పుతిన్‌తో భేటీ కానున్నట్లు ట్రంప్ తన ట్రూత్ ఖాతాలో వెల్లడించారు. దీనిపై తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'అందుకు (శాంతి ఒప్పందం కోసం) కొన్ని భూభాగాలు వెనక్కి తీసుకోవడం, మార్చుకోవడంజరుగుతుంది. ఇరుపక్షాలకు మేలు జరిగేలా ఈ భూభాగాల మార్పిడి ఉంటుంది' అని ట్రంప్‌వెల్లడించారు. అయితే, ఏయే ప్రాంతాలను మార్చుకుంటారు? ఎవరు ఏ భూభాగాలను తీసుకుంటారు? అనే వివరాలను ఆయన చెప్పలేదు. వాస్తవానికి అలస్కాలో పుతిన్, జెలెన్‌స్కీతో త్రైపాక్షిక భేటీ నిర్వహించాలని ట్రంప్ భావించారు. ఇటీవల యుఎస్ ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ రష్యా పర్యటన సమయంలోనూ ఇదే విషయాన్ని ప్రతిపాదించారు. కానీ, దీనిపై క్రెమ్లిన్ నుంచి ఏ స్పందన రాలేదని సమాచారం. దీంతో తొలుత పుతిన్‌తో ద్వైపాక్షిక భేటీజరిపి కాల్పుల విరమణ ఒప్పందానికి ఒప్పించాలని ట్రంప్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

**అవి ఫలితం లేని చర్చలే: జెలెన్‌స్కీ**

ట్రంప్–పుతిన్ భేటీ వార్తలపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్పందిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఉక్రెయిన్ ప్రాదేశిక సమగ్రతను దెబ్బతీసే చర్చలను ఆమోదించబోం. శాంతి స్థాపన కోసం నిర్వహించే సమావేశాల్లో మా గళాన్ని వినిపించాల్సిందే. అంతేగానీ, ఆక్రమణదారులకు ఉదారంగా మా భూభాగాన్ని వదులుకోలేం. ఉక్రెయిన్ లేకుండా జరిపే చర్చల్లో ఏ పరిష్కారాలు నిర్ణయించినా అవన్నీ శాంతికి వ్యతిరేకమే. వాటితో సమస్య తీరదు. ఆ నిర్జీవ పరిష్కారాలు ఏమాత్రం పనిచేయవు' అని జెలెన్‌స్కీ మండిపడ్డారు.

# గగనతలం మూసివేతతో పాక్‌కు రూ.126 కోట్ల నష్టం



**ఇస్లామాబాద్, ఆగస్టు 9:** జమ్మూ కాశ్మీర్‌లో పహల్గాం ఉగ్రదాడి అనంతర పరిణామాల నేపథ్యంలో భారత విమానాలు తమ గగనతలం మీదుగా వెళ్లకుండా పాకిస్థాన్ ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ నిర్ణయంతో దాయాదికే భారీ నష్టం ఎదురైంది. దీని వల్ల పొరుగు దేశానికి దాదాపు రూ. 126 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. పాక్ రక్షణ మంత్రిత్వ శాఖ అసెంబ్లీలో సమర్పించిన నివేదికలు ఈ విషయాన్ని వెల్లడిస్తున్నాయని పలు మీడియా కథనాలు వెలువడుతున్నాయి. ఏప్రిల్ 24 నుంచి జూన్ 20 వరకు పాక్ తమ గగనతలాన్ని మూసివేయడంతో 4.10 బిలియన్‌ల పాక్ రూపాయలు (భారత కరెన్సీలో దాదాపు రూ.126 కోట్లు) నష్టం వాటిల్లిందని పాక్ ఎయిర్‌పోర్ట్సు అథారిటీ పేర్కొన్నట్లు తెలుస్తోంది. భారత్‌పై ఆంక్షల నేపథ్యంలో రోజుకు 100–150 విమానాలపై ప్రభావం పడిందని తెలిపింది. దీని కారణంగా విమానాల రాకపోకలు 20 శాతం తగ్గిపోయాయని వెల్లడించింది. ఫలితంగా పాక్ గగనతలాన్ని వినియోగించుకున్నందుకు భారత విమానాలపై విధించే ఛార్జీలపై వచ్చే ఆదాయంపై తీవ్ర ప్రభావం పడినట్లు వివరించింది. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం చోటుచేసుకున్న దౌత్యపరమైన ఉద్రిక్తతల్లో భారత్ సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేయడంతో తాము గగనతలాన్ని మూసివేసిన విషయాన్ని గుర్తు చేసింది. ఈ ఆంక్షలను ఈ నెల 24 వరకు పొడిగించారు. దీనికి ప్రతిగా భారత్ కూడా పాక్ విమానాలకు తమ గగనతలాన్ని మూసివేసింది.

పహల్గాంలో ఉగ్రదాడి ఘటనపై దేశమంతా ఆందోళన వ్యక్తమైన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఉగ్రవాదులను పోషిస్తున్న పాక్‌పై కఠినచర్యలు తీసుకుంది. అందులో భాగంగా సింధూజలాల ఒప్పందాన్ని నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్‌ను విడిచి వెళ్లాలని ఆదేశించింది. అనంతరం భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టి పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసింది.

# సంక్షిప్తంగా..

## రజనీ స్టయిల్‌లో సింగపూర్ పోలీసు పవర్‌హౌస్.. నెటిజన్లు ఫిదా

**సింగపూర్‌సిటీ,ఆగస్టు 9:** అగ్రహీరో రజనీకాంత్‌కు ఉన్న ఫేమ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కరలేదు. దేశంలోనే కాకుండా విదేశాల్లోనూ తలైవాకు అభిమానులు ఉన్నారు. సినిమాల్లో రాజకీయ నేతగా, పోలీసు ఆఫీసర్‌గా ఆయన నటనలోని స్టయిల్, గ్రేస్ మరెవరికీ సాధ్యం కాదు. తాజాగా సింగపూర్ నేషనల్ డే పెరేడ్ సందర్భంగా అక్కడి పోలీస్ ఫోర్సు రూపొందించిన వీడియో తలైవాకు ప్రపంచ దేశాల్లో ఉన్న అభిమానాన్ని మరోసారి చాటిచెప్పింది. సింగపూర్ పోలీసులు విడుదల చేసిన వీడియోలో త్వరలో ప్రజల ముందుకు రానున్న రజనీకాంత్ 'కూలీ' చిత్రంలోని పవర్‌హౌస్ మ్యూజిక్ ప్లే అవుతుండగా




అక్కడి పోలీసు అధికారులు ఒకరి తర్వాత ఒకరు తలైవా శైలిలో పోజులిస్తున్న దృశ్యాలు వైరల్‌గా మారాయి. పోలీసుల పరాక్రమానికి గుర్తుగా రూపొందించిన ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో రజనీ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## 'రుద్రాస్త్ర' గూడ్స్ రైలు 4.5 కి.మీల పొడవు

**హైదరాబాద్, ఆగస్టు9, ప్రభాతవార్త:** భారత రైల్వేశాఖ చరిత్రలో తొలిసారిగా 'రుద్రాస్త్ర' పేరిట అతిపెద్దగూడ్స్ రైలునుప్రారంభించారు. సుమారు 4.5కిలోమీటర్ల పొడవు, 354వ్యాగన్లు, ఏకంగా ఏడు ఇంజిన్లతో ప్రత్యేకంగా తయారు చేశారు. 200కి.మీటర్ల దూరం రవాణ సామర్థ్యం పెంచేందుకు ప్రయోగాన్ని అమలు చేశారు. కేంద్ర రైల్వేమంత్రి అశ్వినివైష్ణవ్ నప్రశంసించిన రైల్వే యంత్రాగానికి కితాబునందించారు. భారత రైల్వేచరిత్రలో రికార్డుఅని, పొడవైన గూడ్స్ రైలును విజయవంతంగా నడిపి సరికొత్త అధ్యయమని పేర్కొన్నారు. అయితే ఈస్ట్ సెంట్రల్ రైల్వేపరిధిలోని పండిత్‌దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ డివిజన్ ఈ ఘనతనుసాధించింది. గంజ్ కవాజా స్టేషన్‌నుంచి గర్వా రోడ్‌స్టేషన్ వరకు 200కిలోమీటర్ల దూరాన్ని ఈరైలు కేవలం ఐదుగంటల్లోనే పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఆరు ఖాళీ బాక్సన్ ర్యాక్‌లను అనుసంధానించి సిద్ధం చేశారు. గంటకు సగటున 40 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించిందని వివరించారు.

## పాక్ జెట్‌లను ఐదింటిని కూల్చేశాం: ఎయిర్‌ఫోర్స్ చీఫ్ అమర్‌ప్రీత్ సింగ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** ఆపరే షన్ సిందూర్‌తో పాకి స్థాన్‌కు భారీగా నష్టం వాటిల్లిందని భారత వాయుసేన చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ తాజాగా వెల్లడించారు. పక్కా ప్రణాళికతో పాక్ భూభాగంలోని ఉగ్రవాద క్యాంపులను ధ్వంసం చేయడా నికి క్షిపణులు వినియోగించామని చెప్పారు. ప్రతి దాడులు చేసేందుకు పాకిస్థాన్ ప్రయత్నించగా మన సేనలు సమర్థమంతంగా అడ్డుకున్నాయని వివరించారు. ఈ క్రమంలో పాకిస్థాన్ యుద్ధ విమానాలు మన సరిహద్దుల్లోకి రాగా ఐదు ఫైటర్‌జెట్లను కూల్చేశామని చెప్పారు. రష్యా నుంచి కొనుగోలు చేసిన ఎస్–400 డిఫెన్స్ మిసైల్ లాంచర్‌తో ఈ ఐదు విమానాలతో పాటు మరో భారీ విమానాన్ని కూడా కూల్చేశామని అమర్ ప్రీత్ సింగ్ వివరించారు. వీటన్నింటినీ గాల్లోనే ఎదుర్కొన్నామని చెప్పారు. అదే సమ యంలో ఎయిర్ బేస్‌లో పార్క్ చేసిన మరో రెండు విమానాలను కూడా మన క్షిపణులు ధ్వంసం చేశాయని వివరించారు.

## ఉగ్రదాడిలో ఇద్దరు సైనికులు మృతి

**కుల్గాం, ఆగస్టు 9:** జమ్మూకశ్మీర్ లో ఉగ్రవాదులతో జరుగుతున్న పోరులో మరో ఇద్దరు భారత సైనికులు ప్రాణాలు అర్పించారు. దక్షిణ కశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో గత తొమ్మిది రోజులుగా కొనసా గుతున్న ఆపరేషన్ అఖల్‌లో శనివారం ఈ విషాదం చోటుచేసుకుంది. ఈ ఎదురు కాల్పుల్లో మరో ఇద్దరు భద్రతా సిబ్బంది కూడా గాయ పడ్డారు.

హోమీ భాభా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్
టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్
నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రాం 2025-2026
అస్ట్రానమీ, బయోలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్‌లో
జూనియర్ సైన్స్

ఈ ప్రోగ్రాంలో పాల్గొనదలచిన విద్యార్థులందరూ, ది ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (IAPT) చే నవంబరు 22 మరియు 23, 2025న నిర్వహించబడుతున్న సంబంధిత నేషనల్ స్టాండర్డ్ ఎగ్జామినేషన్స్ (NSEs) (సైన్స్ సబ్జెక్ట్‌ల కొరకు)కు తప్పనిసరిగా హాజరు కావలెను.
2026 యొక్క సంబంధిత ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్‌లో పాల్గొనే వైపు, NSE లో అర్హత పొందడం మొట్ట మొదటి మెట్టు.
ఎన్‌రోల్ అవటానికి :
NSEs: https://www.iapt.org.in (ఆగస్ట్ 21- సెప్టెంబరు 14, 2025) మరిన్ని ఎక్కువ వివరాల కొరకు : https://olympiads.hbcse.tifr.res.inm, https://www.iapt.org.in
CBC 48143/12/0005/2526



## మంత్రి సీతక్కకు బట్టలు పెట్టి కాళ్లు మొక్కిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** మినిస్టర్ క్వార్టర్స్‌లోని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో శనివారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆయన సోదరులు, వారి సోదరీమణులతోపాటు మంత్రి సీతక్క రాఖీ కట్టారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్కకు పొన్నం ప్రభాకర్ బట్టలు పెట్టి కాళ్లు మొక్కారు. అలాగే సోదరీమణులకు బట్టలు పెట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. రాఖీ పండగ సందర్భంగా ఉమ్మడి కుటుంబంలో రాఖీ పండుగ అన్న చెల్లెలు, అక్క తమ్ముడు అనుబంధాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేసుకున్నారు.

**రాఖీ పండుగవేళ ఆర్టీసి సిబ్బంది పనితీరు భేష్**

రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా రాష్ట్రంలోని ఆర్టీసి సిబ్బంది అద్భుతంగా పని చేస్తున్నారని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. గత రాఖీ పండుగనాడు ఒక్క రోజే 63 లక్షల మంది ప్రయాణీకులను ఆర్టీసి బస్సుల్లో సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేశారని తెలిపారు. గత రాఖీకి మూడు రోజుల్లో రికార్డు స్థాయిలో 1.77 కోట్ల మంది ఆర్టీసి బస్సుల్లో రాకపోకలు సాగించారన్నారు. అలాగే ఈ రాఖీకి కూడా అదే రీతిలో సిబ్బంది పనిచేస్తున్నారని మంత్రి ప్రశంసించారు. సోదరభావానికి ప్రతీకైన రాఖీ పండుగను త్యాగం చేసి, నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నారని ఆర్టీసి సిబ్బందిని మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా మహాలక్ష్మి పథకాన్ని మహిళలు వినియోగించుకుంటూ.. ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించి సోదరులకు రాఖీలు కడుతున్నారని, వారందరికీ తన అభినందనలు తెలిపారు. ప్రజా రవాణా వ్యవస్థను ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలతోపాటు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



కేంద్రమంత్రి బండి సంజయ్‌కి రాఖీ కడుతున్న ఆయన సోదరి

## అక్క-చెల్లెళ్లకు శ్రీరామరక్షగా రాఖీ వేడుకలు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా పరిధిలోని హుజురాబాద్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలు, గ్రామాల్లో హుజురా బాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్, శంకరపట్నం, సైదాపూర్ మండలాల పరిధిలో శనివారం రక్షబంధనం కార్యక్రమం జరిగింది. ఇది ఇలా ఉండగా, రాఖీ పండుగ సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్రమంత్రి బండి సంజయ్‌కు తన సోదరి రాఖీ కట్టి మిఠాయిలు తినిపించారు. ఆయన భద్రత బలగాలకు బండి సంజయ్ సతీ మణి రాఖీ కట్టి, మిఠాయిలు తినిపించారు. హుజురాబాద్ శాసన సభ్యు లు పాడి కౌశిక్‌రెడ్డి ఆయన సోదరిమణితోపాటు బిఆర్ఎస్ పార్టీ మహిళా నా యకురాలు పలువురు రాఖీకట్టి మిఠాయిలుతినిపించి, ఆశీర్వచనం తీసుకున్నారు.

**అంబరాన్నంటిన రాఖీ వేడుకలు**

రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో గత 2-3 రోజులుగా రాఖీ పౌర్ణమి వేడుకలకు రాష్ట్ర నలుమూలాల ఎక్కడక్కడో ఉన్న అక్కలు, చెల్లెమ్మలు తమ తొబుట్టువులకు రాఖీ కట్టడానికి సంతోషంతో అంబరాన్నంటే సంబరంతో పట్ట ణాలు, పల్లెలకు చేరుకున్నారు. ఎక్కడ చూసిన అర్టీసీ బస్సులు మహిళలతో కిటకిటలాడిపోయాయి.

## సోదరీమణుల ప్రేమ, ఆప్యాయత నాకు ఎప్పటికీ ప్రత్యేకం : హారీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఆగస్టు 9:** రాఖీ పండుగ సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హారీశ్‌రావు నివాసంలో సందడి వాతావరణం నెలకొంది. అన్నా చెల్లెళ్ల బంధానికి ప్రతీకగా జరుపుకునే ఈ వేడుకలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ తుల ఉమతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అక్కాచెల్లెమ్మలు ఆత్మీయంగా రాఖీ కట్టారు. ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించారు.

## విద్యుత్ షాక్‌తో ఇద్దరు రైతులు మృతి

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వేర్వేరు జిల్లాల్లో విద్యుత్ షాక్‌తో ఇరువురు రైతులు ప్రాణాలు కోల్పోయారు. పంట పొలానికి నీరుపెట్టేందుకు వెళ్లిన ఆ ఇద్దరు రైతులు బోరు మోటారు వద్ద వైర్లను సరిచేస్తుండగా విద్యుత్ షాక్ కొట్టి మృతి చెందారు. రాష్ట్రంలోని వికారాబాద్ జిల్లా యాలాల మండలం ముద్దాయిపేట్‌కి చెందిన పాలేపల్లి రమేశ్ (38) పొలంలో నారుకు నీరు పెట్టేందుకు ఉదయం పొలానికి వెళ్లాడు. పొలంలో ఉన్న బోరు మోటారును ఆన్ చేయగా అది పనిచేయలేదు. దీంతో తెగి కిందపడిపోయిన సర్వీస్ వైరును సరిచేస్తుండగా విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. అలాగే నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలం పగిడిమారినికి చెందిన అస్లాం (33) తన పొలంలో పత్తి పంటను సాగు చేసుకున్నాడు. సాయంత్రం పంటకు నీరు పెట్టేందుకు పొలంలోని బోరు మోటారును ఆన్ చేయడానికి వెళ్లి విద్యుత్ వైర్లు తెగిపడటాన్ని గమనించాడు. వాటిని సరిచే స్తుండగా షాక్‌తో చనిపోయాడు.

# దోస్త్ స్పాట్ అడ్మిషన్లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు అవకాశం కల్పించాలి

### టిజిసిజిటిఎ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సురేందర్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించి వివిధ కారణాల చేత ఇప్పటివరకు డిగ్రీ అడ్మిషన్లు పొందని విద్యార్థులకు కల్పిస్తున్న స్పాట్ అడ్మిషన్లలో అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు అవకాశం కల్పించాలని తెలంగాణ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపక సంఘం (టిజిసిజిటిఎ) డిమాండ్ చేసింది. రాష్ట్రంలో దోస్త్ ప్రక్రియ ద్వారా డిగ్రీ కోర్సుల్లో జరుగుతున్న అడ్మిషన్లలో భాగంగా స్పాట్ అడ్మిషన్లకు ఈ నెల 13, 14 తేదీల్లో అవకాశం కల్పిస్తూ దోస్త్ కన్వీనర్ షెడ్యూల్‌ను ప్రకటించారని.. అందులో కేవలం ప్రైవేట్ కళాశాలలకు మాత్రమే అవకాశం కల్పించారని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గోపి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సురేందర్ రెడ్డి గుర్తు చేశారు. ఇది పూర్తిగా అర్థరహితమని, అనాలోచితమని, అసంబద్ధమని స్పాట్ అడ్మిషన్లలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం పది సంవత్సరాలు పూర్తయినందున, ఈ విద్యాసంవత్సరంలో రాష్ట్రంలోని కళాశాలల్లో అడ్మిషన్లకు తెలంగాణ విద్యార్థులకు మాత్రమే అవకాశం కల్పిస్తూ, ఇప్పటివరకు నాన్‌లోకల్ కింద గుర్తించబడిన విద్యార్థులకు డిగ్రీ అడ్మిషన్లలో అవకాశం ఇవ్వలేదన్నారు. ఇప్పటివరకు అవకాశం ఇవ్వకపోవడంతో సీటు పొందలేని విద్యార్థులు కేవలం ప్రైవేటు కళాశాలల్లో చేరాల్సి రావడం వల్ల చాలామంది విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల్లో అధిక ఫీజులు చెల్లించడానికి ఇబ్బందిపడే అవకాశం ఉందని, అలాగే ప్రభుత్వ కళాశాలల్లో మిగిలిపోయిన సీట్లు ఖాళీగానే ఉండి ప్రభుత్వ వ్యయం నిరుపయోగమవుతుందన్నారు. తప్పకుండా స్పాట్ అడ్మిషన్లలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఉన్నత విద్యామండలి చైర్మన్, దోస్త్ కన్వీనర్ బాల కిష్టారెడ్డితో మాట్లాడినప్పుడు వారు అంగీకరించారని, కళాశాల విద్యా కమిషనర్ దేవసేన కూడా సానుకూలంగా ఉన్నప్పటికీ కొంతమంది కళాశాల విద్యశాఖాధికారులు వారిని మిస్‌గైడ్ చేస్తూ.. తప్పుదోవ పట్టిస్తున్నారని దానివల్ల పేద, బలహీన వర్గాల విద్యార్థులు, ప్రభుత్వ కళాశాలలు నష్టపోయే అవకాశం ఉందన్నారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి తెలంగాణ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపక సంఘం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అధ్యాపకులు వాల్ పోస్టర్ల ద్వారా, కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తూ విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలియజేస్తూ, వాళ్లను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. దోస్త్‌లో 820 కళాశాలలు ఉండగా వాటిలో కేవలం ప్రభుత్వ కళాశాలలు 149 మాత్రమేనని.. 149 ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో 36 శాతం మంది విద్యార్థులు చేరడం తమ అధ్యాపకుల కృషి ఫలితమేనన్నారు. స్పాట్ అడ్మిషన్లలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

# దేశ రక్షణ కోసం పనిచేస్తోన్న కాంగ్రెస్ పార్టీ

### పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

### క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ



శనివారం క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా గాంధీభవన్‌లో పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఈ దేశరక్షణ కోసం పని చేస్తుదని పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. శనివారం క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా గాంధీ భవన్‌లో పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపి వి.హను మంతరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవాదళ్ చైర్మన్ జితేందర్ ఆధ్వర్యంలో నాయకులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమం ఏ విధంగా జరిగిందో నేటి యువత తెలుసుకోవాలన్నారు. 1942లో బ్రిటీష్ పాలకులు తరిమి కొట్టాలని అనేక ఉద్యమాలు జరిగినప్పటికి అందులో క్విట్ ఇండియా ఉద్యమం కీలకమైందని అన్నారు. డూ ఆర్ డై నినాదంతో మహాత్మా గాంధీ క్విట్ ఇండియా ఉద్యమం చేశారన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి పార్టీ కాంగ్రెస్ చరిత్ర తుడిచి వేయాలని చూస్తుందని, బిజెపి, ఆర్ఎస్ఎస్ నెహ్రూ, సర్దార్, సుభాష్ చంద్రబోస్ చరిత్రలో లేకుండా చేద్దాం అని కుట్రలు చేస్తుందన్నారు. రా జ్యాంగం మార్చాలని బిజెపి చూస్తుందని, స్వ తంత్ర సంస్థలు వాడుకొని ప్రతిపక్షాలపై కుట్ర పూరిత దాడి చేస్తున్నా యని మండిపడ్డారు. ఎల క్షన్ కమిషన్ అంటే బిజెపి ఫ్రంటల్ ఆర్గనేషన్‌గా మారిందన్నారు. ప్రశ్నిస్తే దేశ ద్రోహుల ముద్ర వేస్తున్నారని, క్విట్ బిజెపి అంటేనే దేశానికి భవిష్యత్తు అని అన్నారు. కులాలు, మతాల పేరిట భవిష్యత్తు లేకుండా చేస్తుందన్నారు. బిజెపి దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక్కరూ అంటే ఒక్క బిజెపి ఆర్ఎస్ఎస్ నాయకుడు లేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశ స్వాతంత్ర్యం కోసం ఉద్యమం చేసిందన్నారు.

# నా భార్యకు రాజకీయాలంటే ఇంట్రెస్ట్ లేదు

### నేడు బిజెపిలో చేరనున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 9:** తన సతీమణి రాజకీయ ప్రవేశంపై వస్తున్న ఊహాగానాలకు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ తెరదిం చారు. తన భార్యకు రాజకీయాలపై ఏమాత్రం ఆసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు. ఒకవేళ ఆమెకు ఆసక్తి ఉంటే గతంలోనే తనకు పదవి ఇచ్చుకునేవాడినని ఆయన అన్నారు. తన సతీమణిని రాజకీయాల్లోకి బలవంతంగా తీసుకురావాలనే ఆలోచన తనకు లేదని ఆయన చెప్పారు. ప్రజాసేవలో తాను విజయం సాధించడమే తన భార్యకు ఇష్టమని, ఆమె తనకు అండగా ఉంటుందని వివరించారు. సోషల్ మీడియాలో తన భార్యపై జరుగుతున్న ట్రోలింగ్స్ గురించి బాలరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళ అని కూడా చూడకుండా తన భార్యపై దారుణంగా ట్రోల్స్ చేస్తున్నారని, ఇది చాలా బాధాకరమని ఆయన అన్నారు. తాను పాత బలరాజుని అయితే ఇలాంటి వారి పళ్ళు రాలగొట్టేవాడినని హెచ్చరించారు. ప్రజా జీవితంలో ఉన్నవారిపై విమర్శలు సహజమే అయినప్పటికీ, కుటుంబ సభ్యులను ఇందులోకి లాగడం సరికాదని ఆయన సూచించారు. ఈ విషయంలో సంయమనం పాటించాలని ట్రోలర్లకు విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా, మాజీ ఎమ్మెల్యే గువ్వల బలరాజ్, పలువురు అచ్చం పేట నియోజకవర్గ నాయకులు సోమవారం ఉదయం 10-30 గంటలకు బిజెపి కార్యాలయానికి చేరుకోనున్నారు. బిజెపి రాష్ట్ర అధ్య క్షుడు రామచందర్‌రావు సమక్షలో ఆయనతోపాటు వరంతా బిజెపిలో చేరనున్నారు.

# స్వదేశీ వస్తువులనే వాడాలని అందరూ సంకల్పాన్ని తీసుకోవాలి

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** స్వదేశీ వస్తువులనే వాడాలని ప్రతి ఒక్కరు సంకల్పన్ని తీసుకోవాలంటూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా రక్షా బంధన్ జరుపుకుంటున్న హిందూ బంధువులందరికి రక్ష బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. హిందూ భావజాలాన్ని సనాతన ధర్మాన్ని, సంస్కృతిని సాంప్రదాయాల్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి భారత పౌరుడిపై ఉందన్నారు. భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతుందన్నారు. దేశం పురోగమిస్తున్న నేపథ్యంలో విదేశీ వస్తులవులకు స్వస్తి పలికి భారత్ మరింత స్థిరపడాలంటే స్వదేశీ వస్తువులనే వాడాలని పిలుపునిచ్చారు. రక్షబంధన్ సందర్భంగా స్వదేశీ వస్తువులను ఉపయోగించాలని ప్రతి కుటుంబానికి విజ్ఞప్తి చేశారు.

**బిజెపి కార్యాలయంలో**

**రక్షాబంధన్ వేడుకలు**

బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి నేతృత్వంలో వేడుక నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్‌రావు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డికి రాఖీ కట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధానకార్యదర్శి (సంస్థా గత) చంద్రశేఖర్ తివారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్ ప్రకాష్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ వి సుభాష్, రాణిరుద్రమ, మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ పద్మతోపాటు పెద్దఎత్తున మహిళా కార్యకర్తలు పాల్గొని రాష్ట్ర నాయ కులకు, కార్యకర్తలకు రాఖీలు కట్టి అభినందనలు తెలియజేశారు.

# రేపటితో ముగియనున్న కామన్ పిజి ఎంట్రన్స్ పరీక్షలు

### శనివారం పరీక్షలకు 86.83 శాతం హాజరు

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లోని పిజి కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే తెలంగాణ కామన్ పిజి ఎంట్రన్స్ టెస్ట్(టిజిసిపిజిఈటి)-2025 పరీక్షలు రేపటి(సోమవారం)తో ముగియను న్నాయి. ఈ నెల 4 నుంచి పరీక్షలు జరుగుతున్న విషయం తెలిసిందే. శనివారం నిర్వహించిన 5 సబ్జెక్టులకు సంబంధించిన పరీక్షలకు 86.83 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్టు కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్(సిపిజిఈటి)-2025 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం 5 సబ్జెక్టులకి సంబంధించిన పరీక్షలు జరిగాయి. పరీక్షలకి 13,969 మంది దరఖాస్తు చేసుకోగా .. వారిలో 12,129 మంది హాజరయ్యారు. పరీక్షలకి దరఖాస్తు చేసుకున్న వారిలో 86.83 శాతం మంది అభ్యర్థులు పరీక్షలకి హాజరయ్యారని కన్వీనర్ తెలిపారు. పిజి కోర్సులైన ఎంఎ, ఎంఎస్సీ, ఎంకామ్, ఎంఈడి, ఎంపిఈడి వంటి పోస్ట్ గ్రాడ్యుయేట్ (పిజి) ప్రోగ్రామ్‌లతోపాటు 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి సిపిజిఈటీ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

రాష్ట్రంలోని ఉస్మానియా విశ్వవిద్యాలయం, కాకతీయ విశ్వ విద్యాలయం, శాతవాహన విశ్వవిద్యాలయం, తెలంగాణ విశ్వవిద్యాలయం, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం, పాలమూరు విశ్వవిద్యాలయం, వీరనారి చాకలి ఇలమ్మ మహిళా విశ్వవిద్యా లయం, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ (జెఎన్‌టియుహెచ్)లో ప్రవేశాల కోసం సిపిజెట్‌ను నిర్వ హించనున్నారు.

ఈ నెల 4న ప్రారంభమైన పరీక్షలు 11 వరకు కొన సాగను న్నాయి. అయితే ఇప్పటికే కొన్ని సబ్జెక్టులకి సంబంధించిన పరీక్షలు ముగి యగా.. వాటికి సంబంధించిన ప్రాథమిక కీని అధికారులు విడుదల చేశారు. వాటిపై అభ్యంతరాలను సైతం ఈ నెల 12 వరకు స్వీక రించనున్నట్టు ప్రకటించారు. రేపటి (సోమవారం)తో పరీక్షలు ముగియనుండగా.. అన్ని పరీక్షలకు సంబంధించిన ప్రాథమిక కీలను అధికారులు విడుదల చేయనున్నారు.

# అడవితల్లి బిడ్డలకు ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు

### రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అటవీ తల్లి బిడ్డలకు ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. కొండకోనల్లో అడవుల మధ్య బతుకుతూ.. ప్రకృతితో మమేకమైన జీవనం వారిదన్నారు. కల్మషంలేని మనస్సు వారి సొంతమని.. డోలు చప్పు ల్లు, నృత్యాలు, గుస్సాడి వేషధారణల మేళవింపు గిరిజనుల జీవన శైలి అని కొనియాడుతూ.. ఆ అడవి తల్లి బిడ్డలకు 'ఆదివాసీ దినోత్సవ' శుభాకాం క్షలు తెలిపారు. శ్రమైక సమైక్య జీవనానికి, స్వశక్తికి, సంస్కృతి సంప్రదా యాలకు ప్రతిరూపాలన్నారు. అడవిని అమ్ముకొని కాకుండా .. నమ్ముకొని ప్రకృతి ప్రసాదించిన పర్యావరణాన్ని పరిరక్షించే కల్మషం ఎరుగని గిరిజన సోదర సోదరీమణులకు ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసులు ఈ దేశానికి మూల వాసులని.. ప్రజా పాలన ప్రభుత్వంలో వారి హక్కులను కాపాడుకుంటున్నామన్నారు. ఆదివాసీ గూడెలలో విద్యా, వైద్యం, మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ పథకాలు అట్టడుగు వర్గాలకు చేరుకునేలా ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# అంబేద్కర్ ఓపెన్ వర్సిటీలో పిహెచ్‌డి అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ

### 30వ తేదీ తుదిగడువు

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో పిహెచ్‌డి అడ్మిషన్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 30వ తేదీ తుదిగడువుగా వర్సిటీ ప్రకటించింది. ఓపెన్ యూనివర్సిటీలో 2024-25 విద్యాసంవత్సరానికి పలు విభాగాలైన కామర్స్, ఇంగ్లీష్, తెలుగు, ఆర్థికశాస్త్రం, చరిత్ర, ప్రజాపరిపాలన, సామాజికశాస్త్రం, భౌతిక శాస్త్రం, రసాయనశాస్త్రం, గణితం సబ్జెక్టులో పిహెచ్‌డి ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్ ప్రొఫెసర్ పుష్ప చక్రపాణి వెల్లడించారు. ప్రవేశపరీక్షను కంప్యూటర్ ఆధారంగా నిర్వహిస్తామని తెలిపారు. యుజిసి/సిఎస్ఐఆర్-జేఆర్ఎఫ్/ఎన్ఈటి/ఎస్ఎల్ఈటి/ఎస్ఈటిలో అర్హత సాధించిన, ఎంఫిల్ పట్టా పొందిన అభ్యర్థులు నేరుగా ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఈ నెల 30 తుది గడువని తెలిపారు. ఆలస్యరుసుంతో సెప్టెంబరు 4 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. ప్రవేశపరీక్ష హైదరాబాద్‌లో మాత్రమే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. త్వరలోనే ప్రవేశపరీక్ష తేదీని విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో ప్రకటిస్తామని తెలిపారు.

# నేడు ఎడ్‌సెట్ మొదటి విడత సీట్ల కేటాయింపు

### 11 నుంచి 14 వరకు కాలేజీల్లో చేరాలి

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్-2025 కౌన్సెలింగ్‌లో భాగంగా నేడు(ఆదివారం) మొదటి విడత సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. వాస్తవానికి శనివారమే సీట్ల కేటాయింపు చేపట్టాల్సి ఉన్నప్పటికీ దానిని కాస్త నేటికి వాయిదా వేసినట్టు ఎడ్‌సెట్ అడ్మిషన్స్ కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీట్లు పొందిన వారు ఈ నెల 11 నుంచి 14 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని ప్రకటనలో తెలిపారు. ఎడ్‌సెట్ కౌన్సెలింగ్ మొదటి విడత సీట్ల కేటాయింపు నేడు చేపట్టనున్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు ట్యూషన్ ఫీజు చెల్లించి.. ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఈ నెల 11 నుంచి 14 వరకు కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది.

# మార్కెట్ యార్డుల్లో పెరిగిన ఎండుమిర్చి ధరలు

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎండుమిర్చి ధర క్రమక్రమంగా పెరుగుతోంది. ముఖ్యంగా రాష్ట్రంలో ఉన్న ఖమ్మం, వరంగల్ వ్యవసాయ మార్కెట్ యార్డులలో ఎండుమిర్చి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. గత నెలతో పోలిస్తే ఇప్పుడు మిర్చి క్వింటాలకు 500 రూపాయలు పెరిగింది. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ ఏడాది మిర్చి ధర క్రమక్రమంగా పెరుగుతోంది. ఖమ్మం మార్కెట్ యార్డులో నాణ్యమైన తేజా రకం క్వింటాల్‌కు ఏకంగా 14,500 వరకు పలుకుతోందని అధికారులు వెల్లడించారు.

ఇక సగటు ధరలు 13,500 రూపాయల నుంచి 14 వేల రూపాయల వరకు పలుకుతుందని మిర్చి యార్డ్ అధికారులు చెబుతున్నారు. విదేశాలకు ఎగుమతులు విపరీతంగా పెరిగాయని, అందువల్లే ఎండిమిర్చి ధరలు క్రమక్రమంగా పెరుగుతున్నట్లు వెల్లడించారు. అలాగే మిర్చి దిగుబడి కూడా కాస్త తగ్గిందని, అయినా ఈసారి మిర్చి పంట పండించిన రైతుకు నిజంగా కలిసొస్తోందని తెలిపారు. రాష్ట్రంలో నిల్వ ఉన్న రైతులు ఈ సమయంలోనే మిర్చి పంటను మార్కెట్‌లకు తీసుకువెళ్లి విక్రయించుకుంటే లాభపడతారని సూచిస్తున్నారు.



18 బిసి సంఘాల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

### బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలుచేస్తూ

# స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి

### బిజెపికి బిసిలపైన వ్యతిరేకత లేదు

### ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 9, ప్రభాతవార్త:** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకువెళ్లాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య సిఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఘర్షణ పద్ధతిలో కాకుండా ప్రత్యామ్నాయ పద్ధతి ఆలోచించి రిజర్వేషన్‌లను పెంచే మార్గాన్ని ఆలోచించాలని ఆయన కోరారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బిసి రిజర్వే షన్‌లపై జరిగిన 18 బిసి సంఘాల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించి ధర్నాలు చేస్తే సరిపోదని, బిసి సంఘాలు, ప్రజా సంఘాల చేయవలసిన కార్యక్రమం బిసి రిజర్వేషన్ సాధన కోసం కేంద్రంతో సానుకూలంగా ఉండి అఖిల పక్షంతో, అన్ని రాజకీయ పార్టీలతో మాట్లాడి పరిష్కారించి సాధించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి ఇష్టం లేక పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నదన్నారు. కామారెడ్డిలో 42 శాతం రిజర్వేషన్‌లు ఇస్తామని ప్రకటించింది కాంగ్రెస్ పార్టీ అని, అమలు చేసే బాధ్యత కూడా కాంగ్రెస్‌దేనని స్పష్టం చేశారు. బిజెపికి బిసిలపైన వ్యతిరేకత లేదని, బిసినే ప్రధానమంత్రిగా చేసిందని, దేశవ్యాప్తంగా కుల గణన చేపడుతున్నదన్నారు. సమావేశానికి తెలం గాణ బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సి.రాజేందర్‌ముదిరాజ్ అధ్యక్షత వహిం చగా, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు భూపేష్‌సాగర్, బిసి నేతలు రాందేవ్, నిఖిల్‌పటేల్, రమ, కార్మిక నేత చిక్కుడు బాలయ్యముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### పండుగ సెలవులతో జనం పల్లెబాట

### జాతీయ రహదారులపై భారీగా ట్రాఫిక్ రద్దీ

### స్పెషల్ బస్‌ల పేరిట ఆర్టీసీ, ట్రావెల్స్ బస్సుల వడ్డన

# రాష్ట్రవ్యాప్తంగా రాఖీ పండగ సందడి

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** రాఖీ పండగ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా శనివారం నాడు సందడి వాతావరణం నెలకొంది. వరుసగా రెం డు రోజులు సెలవు రావడంతో జంట నగరాలు, శివార్లలో వున్న వారు పల్లెబాట పట్టడంతో జాతీయ రహదారులతో పాటు అన్ని రహదారులపై ఒ క్కసారిగా వాహనాల రద్దీ పెరిగి అనేకచోట్ల ట్రాఫిక్ జాం ఏర్పడింది. సాధారణంగా దసరా, దీపావళి, సంక్రాంతి పండగల సమయంలోనే రాష్ట్రం లోని జాతీయ రహదారులు, ముఖ్యమైన మార్గాల్లో వాహనాల రద్దీ ఏర్పడుతుండగా దానికి భిన్నంగా తొలిసారిగా రాఖీ పండగ సమయంలోనూ ఈ పరిస్థితి నెలకొనడంతో అన్ని ప్రాంతాల పోలీసులు రోడ్లపై చేరి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నారు. మరోవైపు దూర ప్రాంతాలకు వెళ్లేవారి నుంచి ప్రైవేటు ట్రావెల్స్‌తో పాటు ఆర్టీసీ కూడా అధికంగా ఛార్జీలు వసూలు చేస్తూ సామాన్యుల నడ్డి విరిచింది. ఈ కారణంగా తెలంగాణ నుంచి ఎపికి వె ళ్లే టోల్ గేట్ల వద్ద వాహనాల రద్దీ విపరీతంగా పెరి గింది. తెలంగాణలో రాఖీ పండగ కారణంగా అన్నిచోట్ల బస్ స్టేషన్లు క్రిక్కిరిసి పోగా సొంతూళ్లకు వెళ్లే ప్రజలతో అన్ని రహదారులు ట్రాఫిక్ జాలంతో నిండి పోయా యి. శని వారం రాఖీ పండగ రావడం, మరుసటి రోజు ఆదివారం సెలవు రోజు వుండడంతో పట్నంవాసులు పల్లెబాట పట్టగా దీని కారణంగా ఉదయం నుంచి ఎంజిబిఎస్, జెబిఎస్ సహా అన్ని బస్ స్టేషన్లు ప్రయాణీకులతో నిండిపోయాయి. ఇదే సమయంలో గ్రేటర్ పరిధిలో ని ప్రజలు సొంత వాహనాలలో తమ ఊళ్లకు పయనమవడంతో నగరం నుంచి రాష్ట్రం నలు మూలలకు దారితీసే అన్ని రహదారులు వాహనాలతో నిండిపోయాయి. రాఖీ పండగ నాడు రహదారులు ఇంతగా ట్రాఫిక్ జాలంతో నిండిపోవడం ఇదే తొలిసారిగా పోలీసులు చెబుతున్నారు.

గ్రేటర్ హై దరాబాద్ నుంచే సొంత ఊళ్లకు 30లక్షల మంది వరకు ప్రజలు పల్లెలకు తరలివెళ్లినట్లు అంచనా. ఈ నేపథ్యంలో నగరంలోని అన్ని బస్ స్టేషన్లతో పాటు రహదారులు రద్దీతో నిండిపోయాయి. దీని కారణంగా గ్రేటర్ పరిధిలోని అన్ని మార్గాలతో పాటు విజయవాడ, బెంగళూరు, ముంబాయి జాతీయ రహదారులు వాహనాలతో క్రిక్కిరిసి పోయాయి. ఈ క్రమంలో టోల్ గేట్ల వద్ద వాహనాల రద్దీ బాగా కనిపించింది. బెంగళూరు, ముంబాయి, నిజామాబాద్ జాతీయ రహదారు లపైనా ఇదే పరిస్థితి నెలకొంది. కొన్నిచోట్ల కిలోమీటర్ దూరం వెళ్లేందుకు వాహనదారులు గంటకు పైగా సమయం వెచ్చించాల్సి వస్తోంది. కాగా ట్రాఫిక్ జాలంతో రహదారులపై నెలకొన్న పరి స్థితులను చక్కదిద్దేందుకు ఆయా ప్రాంతాలలోని ట్రాఫిక్ పోలీసులతో పాటు శాంతి భద్రతల పోలీసులు సైతం రంగంలోదిగారు. రాచకొండ పోలీ సు కమిషనర్ సుధీర్‌బాబు విజయవాడ జాతీయ రహదారిపై పలుచోట్ల స్వయంగా ట్రాఫిక్‌ను చక్క దిద్దారు. పల్లెలకు వెళ్లిన వారు సోమ వారం ఉదయం నగరానికి వచ్చే అవకాశాలు వుండడంతో అందుకు తగినట్లుగా ముందుగా ఏ ర్పాట్లు చేయాలని, ఎక్కడా ట్రాఫిక్ జాం లేకుండా చూడాలని ఆయా ప్రాంతాల పోలీసులను ఉన్నతాధికారులు ఆదేశించారు.

## గాజా స్వాధీనం కాదు.. హమాస్ నుంచి విముక్తి కల్పిస్తాం!

### ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు

**జెరూసలెం, ఆగస్టు 9:** గాజా స్వాధీనానికి ఇజ్రాయెల్ కేబినెట్ ఆమోద ముద్రపడటం గాజా వాస్తగతం చేసుకుంటామని ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రకటించడంపై తీవ్ర నిరసనలు వ్యక్తం కావడంతో ప్రధాని కొంత మేర సడలింపులు ఇచ్చారు. స్వాధీనానికి సంబంధించిన తన ప్రణాళికను వివరిస్తూ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. తాము గాజాను ఆక్రమించు కోవడం లేదని.. హమాస్ నుంచి విముక్తి ప్రసాదించనున్నట్లు స్పష్టం చేశారు.



'మేము గాజాను ఆక్రమించు కోవడం లేదు. హమాస్ నియంత్రణ నుంచి విముక్తి ప్రసాదించనున్నాం. భవిష్యత్తులో అక్కడ ఎలాంటి సైనిక కార్యకలాపాలు జరగకుండా చేయడమే మా ప్రణాళికలో భాగం. శాంతియుత పౌర పరిపాలనను నెలకొల్పడానికి కట్టుబడి ఉన్నాం. పాలస్తీనా, హమాస్ సహా ఇతర ఉగ్రవాద సంస్థలతో కూడిన పరిపాలన ఆ ప్రాంతంలో ఉండదు. ఈ చర్య హమాస్ చెరలో బందీలుగా ఉన్న పౌరులను విడిపించడంలో దోహదపడుతుంది. అలాగే భవిష్యత్తులో గాజా నుంచి ఇజ్రాయెల్‌కు ఎటువంటి భద్రతా ముప్పు రాకుండా చేస్తుందని నెతన్యాహు ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్టు వైరల్ అవుతోంది. హమాస్‌తో 22 నెలలుగా సాగుతున్న యుద్ధానికి ముగింపు పలికేందుకు ఐదు అంశాలతో కూడిన ప్రత్యేక ప్రణాళికను ఇజ్రాయెల్ భద్రతా మంత్రివర్గం గురువారం ఆమోదించింది. అయితే, ఈ నిర్ణయాన్ని ప్రపంచ దేశాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. బ్రిటన్, చైనా, సౌదీ అరేబియా, ఆస్ట్రేలియా, బెల్జియం వంటి అనేక దేశాలు టెల్‌అవీవ్ నిర్ణయాన్ని ఖండించాయి. టెల్‌అవీవ్ యుద్ధ సామగ్రి సరఫరా చేయబోమని జర్మనీ స్పష్టం చేసింది. దీంతో నెతన్యాహు పైవిధంగా స్పందించారు. గాజాపై తన నిర్ణయాన్ని స్పష్టం చేశారు.



జూరాల నుంచి దిగువకు విడుదలవుతున్న వరద

## జూరాలకు 1,25,000 క్యూసెక్కుల వరద

### 13 గేట్లు ఎత్తి దిగువకు నీటివిడుదల

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 9,ప్రభాతవార్త:** ఉమ్మడి పాలమూరులోని జూరాల ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టు నిండుకుండలా మారింది. గురువారం డ్యాంకు 1,25,0000 ఇన్‌ఫ్లోనమోదు అయింది. దీంతో 13గేట్లు ఎత్తి శ్రీశైలానికి నీటిని విడుదల చేశారు. మధ్యాహ్నం 3గంటల వరకు 88వేల ఇన్‌ఫ్లో నమోదు కాగా 8గేట్లు ఎత్తారు. సాయంత్రానికి వరద పెరగడంతో 6గంటల అనంతరం 1,14,360 క్యూసెక్కులు గేట్ల ద్వారా దిగువకు వదిలారు. జూరాల పవర్ హౌజ్‌కు 31913 క్యూసెక్కులు, కోయిల్‌సాగర్‌కు 315 క్యూసెక్కులు, ఆర్డీఎస్ కాలువకు 50క్యూసెక్కులు, జూరాల కుడి కాలువకు 700క్యూసెక్కులు విడుదల చేశారు.

## న్యూయార్క్ టైమ్స్‌స్క్వేర్‌లో కాల్పులు


### ముగ్గురికి తీవ్రగాయాలు

**న్యూయార్క్, ఆగస్టు 9:** న్యూయార్క్‌నగరంలోని సుప్రసిద్ధ టైమ్స్ స్క్వేర్‌లో కాల్పుల కలకలం రేగింది. ఈ ఘటనలోముగ్గురు తీవ్రగాయాలపాలయ్యారు. కాల్పులతో ఒక్కసారిగా అలజడి రేగడంతో జనం భయంతో పరుగులు తీసారు. అనుమానితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 17 ఏళ్ల యువకుడు కాల్పులుజరిపాడని పోలీసులు తెలిపారు. ముగ్గురు గాయపడగా వారిలో ఒక యువతికూడా ఉంది. వారిని బెల్లెవ్యూ ఆసుపత్రికి తరలించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణలో ఆతడినుంచి ముందు ఆయుధం స్వాధీనంచేసుకున్నారు. నగరంలో గన్‌కల్చర్ తగ్గుతున్నదని పోలీసులు ప్రకటించిన కొద్దిరోజుల్లోనే మళ్లీ ఈసంఘటన చోటుచేసుకుంది. అమెరికాలో గన్‌కల్చర్‌కు అమాయకులు బలైపోతున్నారు. గత జులై 29న న్యూయార్క్‌లోని మన్‌హట్టన్ ఆఫీస్‌భవనంలో జరిగిన కాల్పుల్లో ఐదుగురు మృతిచెందారు ఎన్‌వైపిడి అధికారి సహా ఐదుగురు మృతిచెందారు. కాల్పులుజరిపిన వ్యక్తిని లాస్‌వెగాస్‌కు చెందిన 27 ఏళ్ల షేన్ తమురాగా గుర్తించారు. నిందితుడు కూడా తీవ్ర గాయాలతో మృతిచెందాడని పోలీసులు తెలిపారు. అలాగే గత మేనెల 27న ఫిలడెల్ఫియాలోని ఫెయిర్‌మౌంట్ పార్క్ కాల్పులుకారణంగా ఇద్దరు మైనర్లు మృతిచెందారు. ఈఘటనలో ఎనిమిది మంది గాయపడ్డారు. మెమోరియల్‌డే సందర్భంగాజ నసంచారం ఎక్కువగా ఉండగా రాత్రి 10.30 గంటలసమయంలో కాల్పులు జరిగాయి.

# వర్షాన్ని ఒడిసిపట్టి భూమిలోకి..

## ఇక ప్రజాస్థలాల్లో ఇంకుడు గుంతల నిర్మాణాలు

## జిపిఎస్ అనుసంధానంతో డ్యాష్‌బోర్డు ద్వారా పర్యవేక్షణ




**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగరంలో వర్షపు నీటిని ఒడిసి పట్టి భూమిలోకి ఇంకేలా చేద్దాం... భూగర్భజలాలను పెంపొందిద్దాం అనే నినాదంతో ఇంకుడు గుంతల జలయజ్ఞం-2025కు జలమండలి సిద్ధమైంది. గత యేడాదితో పోలిస్తే ప్రస్తుతం సంవత్సరం భూగర్భ జలాలు దారుణంగా పడిపోయారు. చాలా ప్రాంతాలలో రెడ్‌మార్క్ ప్రాంతాలుగా మారాయి. ఈ ప్రాంతాలలో నీటి సమస్యలు దారుణంగా ఉంది. అందుకే జలమండలి భూగర్భ జలాలను పెంచేందుకు ఇంకుడు గుంతల యజ్ఞానికి సిద్ధమైంది. ఇప్పటికే అమలు చేస్తున్న 90 రోజుల ఇంటింటా ఇంకుడుగుంత కార్యక్రమంలో భాగంగా 50 రోజుల ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందన్నారు. నగరంలో సాధారణం కన్నా అధికంగా వర్షపాతం నమోదవు తున్నా... పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విస్తరిస్తున్న నివాస, వాణిజ్య సముదాయలతోపాటు ఖాళీ స్థలాలు, బహిరంగ ప్రదేశాలన్నింటిని కాంక్రీట్‌తో కప్పేస్తుండటంతో వర్షపు నీరు భూమిలోకి ఇంకే పరిస్థితి లేక భూ గర్భజలాలు అడిగంటిపోతున్నాయి. ఫలితంగా తాగు నీటి కంటే నిత్యావసరాల నీటికోసం ట్యాంకర్ల డిమాండ్ పెరుగుతుంది. నగర తాగు నీటి అవసరాల కోసం జలాలను సుదూర ప్రాంతాల జలాశయాల నుంచి తరలించి శుద్ధిచేసి సరఫరా చేస్తుందుకు కోట్లాది రూపాయలు ఖర్చు అవుతుండగా నగరంలో కురుస్తున్న వర్షపు మిలియన్ కొద్ది చుక్కలు వరద ప్రవాహంగా మారి మురుగు నాలల్లో వృధాగ కలిసి పోతుండ డాన్ని జలమండలి తీవ్రంగా పరిగణించింది. భూగర్భజలాలను పెంచితే సీజన్‌తో సంబంధం లేకుండా నిత్యావసరాల కోసం సరఫరా చేసే ట్యాంకర్ తాకిడి తగ్గుతుందని జలమండలి భావిస్తుంది. నీటి సంరక్షణలో భాగంగా వర్షపు నీటిని ఒడిసి పట్టి భూమిలోకి ఇంకేలా చేసేందుకు భూగర్భజలాల పెంపు లక్ష్యంగా వచ్చే వారం నుంచి సెప్టెంబర్ 30 వరకు నాలుగు రకాల గ్రౌండ్‌వాటర్ రీచార్జ్ ప్రణాళిక అమలుకు సిద్ధమైంది. ఇప్పటికే జలమండలి ఎండి ఆశోక్ రెడ్డి జూమ్ మీటింగ్ ద్వారా డివిజన్ జీఎం నుంచి మేనేజర్ల వరకు జారీ క్షేత్ర స్థాయిలో రంగంలోకి దిగేవిధంగా ఆదేశాలు జారీ చేవారు.

నల్లా కనెక్షన్ క్యాన్ నెంబర్ ఆధారంగా సీజన్‌తో సంబంధం లేకుండా ప్రతి నెలా 20 కంటే ఎక్కువ ట్యాంకర్లను బుక్ చేసుకునే ప్రాంగణాలను గుర్తిం చింది. ఇప్పటికే సుమారు 42,784 క్యాన్ నెంబర్లను గుర్తించి 40,209 నివాససముదాయలపై సర్వే నిర్వహించగా, కేవలం 22,825 నివాసాల్లో నే ఇంకుడు గంతలు ఉన్నట్లు,17,384 నివాసాల్లో ఇంకుడు గుంతలు లేనట్లు బహిర్గతమైంది. దీంతో ఇప్పటివరకు16,196 గృహాలకు నోటీసులు చేసి ఇంకుండు గుంత తప్పని సరిగా ఏర్పాటు చేసుకునేవిధంగా చర్యలు చేపట్టింది. ప్రాంగణంలో కాలానుగుణంగా ఒకే ఒక బోర్ బావి పనిచేస్తుంటే ఇంజెక్షన్ బావి కోసం 60 మీటర్లు లేదా 200 లోతు వరకు భూమి మట్టానికి దిగువన డ్రిల్లింగ్‌కి కొత్త బోర్ బావి ఏర్పాటు చేసుకునే విధంగా సిఫార్సు చేయాలని నిర్ణయించింది. భూగర్భజలాల పెంపు కోసం ప్రజాస్థలాల్లో ఇంకుడు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ప్రజా స్థలాలు, కాలనీలు, ప్రభుత్వ సముదాయాలు, విద్యా సంస్థలు, రోడ్డు పక్కన గల నివాస, వాణిజ్య సముదాయల రూఫ్ టాప్ నుండి కిందికి పడే వర్షపు నీటిని పైపుల ద్వారా సంరక్షణ కోసం ప్రజా ఇంకుడు గుంతల ఏర్పాటుకు సిద్ధమైంది.

నిరుపయోగంలో ఉన్న బోరు బావులను హార్వెస్టింగ్ పిట్‌లతో ఇంజక్షన్ బోర్‌వెల్‌గా మార్చాలని నిర్ణయించింది. ఇప్పటికే సుమారు 3,222 బోర్ వెల్స్‌లను జలమండలి గుర్తించింది. అందులో పవర్ బోర్‌వెల్స్ 1,045 ఉండగా, వాటిలో కోర్ సిటీ పరిధిలో 246, శివారు పరిధిలో 7,99 బోర్లు ఉన్నట్లు గుర్తించింది. హ్యాండ్ బోర్‌వెల్స్ 2,177 ఉండగా వాటిలో కోర్‌సిటీలో 1,665, శివార్లలో 1,557 బోర్లు ఉన్నాయి.

### ఇంకుడు గుంతల జలయజ్ఞంలో భాగస్వామ్యం అవసరం: అశోక్‌రెడ్డి

భూగర్భజలాల పెంపు కోసం ఇంకుడు గుంతల జల యజ్ఞం-2025లో ప్రతి నివాస సముదాయలు తమ కర్తవ్యంగా భావించి భాగస్వామ్యం అవసరం అని జల మండలి ఎండి అశోక్‌రెడ్డి అన్నారు. నగరంలో నెలను కాంక్రీట్ కప్పేస్తుండటంతో వర్షపు నీరు భూమిలో ఇంకే పరిస్థితి కనిపించడం లేదు.

భూగర్భజలాలు దిగవకు పడిపోయి పైకి చుక్కనీరు రావడం లేదు. వర్షపు నీటి సంరక్షణతోనే భూగర్భజలాలు పెంచవచ్చు. వృధాగా పో తున్న వర్షపు నీటిని ఒడిసిపట్టి భూమిలోకి ఇంకేలా చెయ్యాలి. ప్రతి ఇంటింటా ఇంకుడు గుంతలు తప్పని సరి. దీంతో భూగర్భజలాలు పెరుగుతాయి. నిత్యావసర నీటిఎద్దడి సమస్య తగ్గుతుందని ఎండి పేర్కొన్నారు.

# హిమాయత్‌సాగర్ వద్ద ఓఆర్ఆర్‌పై గ్రేటర్‌సిటీ ముఖద్వారం

## గాంధీ సరోవర్‌కు స్వాగతతోరణం.. అత్యంత ఎత్తుగా ఐకానిక్ టవర్

## బహుళ ప్రయోజనాలుండేలా మూసీ పునరుజ్జీవం: అధికారులకు సీఎం ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 9:** హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియాలో చేపట్టే మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్‌ను బహుళ ప్రయోజనాలుండేలా అత్యంత అధునాతనంగా నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అదేశించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు స్వాగతం పలికేలా హైదరాబాద్ ముఖద్వారంగా హిమాయత్ సాగర్, గాంధీ సరోవర్ దగ్గర ఓఆర్‌ఆర్‌పై గేట్‌వే ఆఫ్ హైదరా బాద్ నిర్మించాలని శనివారం సూచించారు. ఓఆర్‌ఆర్ కు ఒక వైపున ఎకో థీమ్ పార్క్ అభివృద్ధి చేసి మరోవైపున బాపూ ఘాట్ వైపు భారీ ఐకానిక్ టవర్ నిర్మించాలని, అందుకు తగిన విధంగా డిజైన్లు రూపొందించాలని సీఎం అదేశించారు. ఓఆర్‌ఆర్‌కు ఒక వైపున ఉండే ఎకో థీమ్ పార్క్.. మరో వైపున నిర్మించే ఐకానిక్ టవర్‌కు చేరుకునేందుకు ప్రయాణాలకు వీలుగా ఎలివేటెడ్ గేట్ వే నిర్మించి దాన్ని గేట్ వే అఫ్ హైదరాబాద్‌గా డిజైన్ చేయాలని అదేశించారు. బాపూఘాట్ చుట్టూ ఉన్న ఏరియాను వరల్డ్ క్లాస్ జోన్ గా అందరిని ఆకట్టుకునేలా డిజైన్ చేయాలని చెప్పారు. హిమాయత్ సాగర్ దగ్గర అప్రోచ్ రోడ్ నుంచి అత్తాపూర్ వైపు వెళ్లేందుకు కొత్త ఫ్లైఓవర్ నిర్మించాలని, గాంధీ సరోవర్ చుట్టూ ఈ ఫ్లైఓవర్ కనెక్టివ్ కారిడార్‌లా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఎయిర్ పోర్ట్ నుంచి నేరుగా గాంధీ సరోవర్‌కు చేరుకునేలా ఈ కనెక్టివిటీ ఉండాలన్నారు. గాంధీ సరోవర్ వద్ద నిర్మించే ఐకానిక్ టవర్ ప్రపంచం లోనే ఎత్తయిన టవర్‌గా నిర్మించాలని సీఎం సూచించారు. సాధ్యా సాధ్యాలు పరిశీలించాలని, అక్కడ ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ఎంత ఎత్తున నిర్మించాలనేది అంచనాకు రావాలని సీఎం సూచించారు. తాగు నీటితో పాటు వరద నీటి నిర్వహణకు వీలుగా మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్ ఉండాలని, వివిధ దేశాల్లో అమల్లో ఉన్న ప్రాజెక్ట్ నమూనాలు పరిశీలించాలని చెప్పారు. ఉస్మాన్ సాగర్ హిమాయత్ సాగర్ తాగు నీటిని హైదరాబాద్ నగర అవసరాలు తీర్చేందుకు మరింత సమర్థంగా వినియోగించుకునేలా ప్లానింగ్ చేయాలన్నారు. స్థలం వృధా కాకుండా మూసీ పరివాహక ప్రాంతం ఇరువైపులా అండర్ గ్రౌండ్‌లో భారీగా వాటర్ స్టోరేజ్ సంప్ నిర్మించే సదుపాయాలు.. అక్కడి నుంచి వాటర్ ట్రాన్స్ పోర్ట్ జరిగేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. గాంధీ సరోవర్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసే పనులకు వాటర్ ఫ్లో స్టడీస్ పక్కాగా చేసుకోవాలని అధికారులను అప్రమత్తం చేశారు. రెండు నెలల్లో టెండర్లు పిలిచేందుకు వీలుగా పనుల వేగం పెంచాలని ముఖ్యమంత్రి అధికారులను అదేశించారు.

# రాష్ట్రాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా రూపొందిస్తాం

## పారిశ్రామికవేత్తల నుండి 15 వేల కోట్ల పెట్టుబడులకు ప్రణాళికలు

## మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. అందుకనుగుణంగా అంతర్జాతీయ పారిశ్రామికవేత్తల నుండి రూ.15,000 కోట్లు పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక విధానం రూపొందించిందని తెలిపారు. తద్వారా పర్యాటక రంగంలో మూడు లక్షల ఉద్యోగాలను సృష్టిస్తామని ఆయన వెల్లడించారు. శనివారం లకిడికాపూల్ వద్ద ఒక ట్రావెల్స్ ప్రాంతీయ కార్యాలయాన్నీ సహచర మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం మార్చి 17 నుండి అమలులోకి వచ్చిన 2025-30 పర్యాటక రంగం పాలసీనీ అమలు పరచి అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణా రాష్ట్రాన్ని టాప్ 5లో ఉంచడమే తమ ముందున్న లక్ష్యమని వెల్లండించారు. ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడడంతో పాటు పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించడం ఈ పాలసీలో భాగమని ఆయన తెలి పారు. ప్రస్తుతం గుర్తింపు పొందిన పర్యాటక స్థలాలలో మౌలిక సదుపాయాలను వృద్ధి చేయడం, జలపాతాలు, ఆధ్యాత్మిక కేంద్రాలు, వారసత్వంగా గుర్తింపు పొందిన ప్రాంతాలు, ఏకోటూరిజం కేంద్రాలు, వెల్‌నెస్ కేంద్రాలతో పాటు క్రాఫ్ట్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. ఇవి గాక మరో 27 ప్రాంతాల్లో పర్యాటక కేంద్రాల ఏర్పాటుకు రూట్ మ్యాప్ రూపొందించినట్లు వెల్లడించారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో తెలంగాణాకు తలమానికంగా నిలిచిపోయేలా ప్రతిష్టాత్మక ప్రాజెక్టు, పాటు ప్రాంతీయ రింగ్ రోడ్ల వెంట డ్రైపోర్టులు, గోదావరి, కృష్ణా నదులపై రివర్ బెస్ట్ టూరిజం, నగరాలలో వాటర్ ఫ్రంట్ హబ్‌లు వంటి ప్రత్యేకతలతో కూడిన పర్యాటక కేంద్రాలను రూపొందించేందుకు ప్రభుత్వం యోచిస్తోందన్నారు.

దేశీయ, అంతర్జా తీయ ట్రావెల్ సంస్థలు కుటుంబ సభ్యులతో నిర్వహించే యాత్రలకు తెలంగాణా రాష్ట్రం కేంద్రంగా నిలిచేలా పాలసి రూపొందించబడిందన్నారు. పర్యాటక కేంద్రాలను వేగవంతంగా పూర్తి చేసేం దుకు రాయితీలు, ప్రోత్సాహకాలు అందించడమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక కేంద్రాల ప్రాముఖ్యతను వివరించి ప్రపంచస్థాయిలో నిలబడేలా చేయడం ప్రభుత్వ సంకల్పమన్నారు. అందుకు అనుగుణంగా పతిష్టమైన పర్యాటక కార్యవర్గాన్ని నియమించి డెస్టినేషన్ మేనేజ్మెంట్ బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వం ప్రతిపాదించిందన్నారు. భారతదేశంలో అత్యంత నమ్మకమైన నెట్ వర్క్ కలిగి ఉండి యాత్రికుల మన్ననలు పొందిన సంస్థగా ఈ సంస్థకు పేరు ఉందన్నారు. అటువంటి సంస్థ హైదరాబాద్ కేంద్రంగా ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభించడం శుభపరిణామంగా ఆయన అభివర్ణించారు. రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తాను రాష్ట్రపతి భవన్‌లో పనిచేస్తున్నపుడు ఈ సంస్థను దగ్గర ఉండి చూసానన్నారు. ఇప్పటికే ఢిల్లీ, జైపూర్, అమరావతిలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈ సంస్థ హైదరాబాద్ లో ప్రాంతీయ కార్యాలయం ప్రారంభించడం ద్వారా రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన నాగార్జునసాగర్, రామప్ప, లక్నవరం వంటి పర్యాటక కేంద్రాల ప్రమోషన్‌కు ఉపకరిస్తుందన్నారు. పర్యాటక రంగంలో అభివృద్ధికిగాను రూపొందించిన పాలసీలో సంస్థ భాగస్వామ్యం కావాలని మంత్రి నిర్వాహకులకు సూచించారు.

## కోర్ట్ ఆఫ్ వార్డ్స్ కింద ప్రభుత్వానికి లక్షల కోట్ల ఆదాయం వచ్చే అవకాశం: గోనె ప్రకాశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఆగస్టు9:** తెలంగాణలో కోర్ట్ ఆఫ్ వార్డ్స్ కింద రాష్ట్ర ప్రభుత్వానికి లక్షల కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్ రావు అన్నారు. రాష్ట్రంలో ఆరు రాజ కుటుంబాల ఆస్తులు, ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన ఆస్తులు ప్రైవేట్ వారి చేతుల్లో ఉన్నాయని ఆయన తెలిపారు. బ్రిటీష్ చట్టం కాబట్టి దీనిపై ఎవరూ ఏమీ చేయలేకపోతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టి ల్యాండ్ క్రూజర్లు, ఇన్నోవా కార్లపై మాత్రమే ఉందని... ప్రతి మంత్రి హెలికాప్టర్‌లో తిరగాలని ప్లాన్ చేస్తున్నారని... తాను మాత్రం ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చాలని చూస్తున్నానని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి అపాయింట్ మెంట్ ను తాను కోరానని... వారిని కలిసి అన్ని వివరాలను వివరిస్తానని గోనె చెప్పారు. ఏఐసీసీ పెద్దలకు కూడా తన వద్ద ఉన్న వివరాలను అందిస్తానని తెలిపారు.

## శ్రీకృష్ణస్వామికి విశేష స్నపన తిరుమంజనం

**తిరుమల,ఆగస్ట్9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణపౌర్ణమి సందర్భంగా శ్రావణ ఉపకర్మ నూతన యజ్ఞోపవీతధారణ వైభవంగా జరిగింది. ఉదయం 6గంటలకు శ్రీవారి ఆలయం నుండి శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తిని భూవరాహస్వామివారి ఆలయానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. అక్కడ పాలు, పెరుగు,తేనె,చందనం, కొబ్బరిజలం,నీళ్ళు, పసుపుతో అభిషేకం చేశారు. అనంతరం శ్రీకృష్ణస్వామికి నూతన యజ్ఞోపవీతాన్ని సమర్పించి, ఆస్థానం నిర్వహించారు. అక్కడ నుండి శ్రీకృష్ణస్వామి ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి, ఆలయ అర్చకులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి ప్రధానంగాఏపి ప్రభుత్వం కృషి

### మంత్రి డోలాబాలవీరాంజనేయస్వామి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి



**తిరుమల, ఆగస్ట్ 9 ప్రభాతవార్తప్ర తినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను సంక్షేమం అభివృది దిశగా ముఖ్యమంత్రి చంద్రబా బునా యుడు చొరవతీసుకున్నారని, ఇందుకు ఆయన ప్రత్యేకంగా శ్రమిస్తున్నారని రాష్ట్రమంత్రి డోలాబాలవీరాంజనేయ స్వామి, స్వచ్ఛాం ధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి అభివృద్ధి పనులు పున: ప్రారంభమయ్యాయన్నారు. కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అన్నీ మంచిజరగాలని, ముఖ్యమంత్రికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వేడుకున్నామన్నారు. రాష్ట్రప్రజలు సుభిక్షంగా ఉండాలని ,అందరూ సంతోషంగా ఉండాలని పి4 అమలుచేయడం సంతోషకరమన్నారు. ఆ దిశగా పూర్తిశక్తిసామర్థ్యాలు ఇవ్వాలని స్వామివారిని వేడుకున్నట్లు చెప్పారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్‌లో కుటంబసభ్యులతో కలసి ఆలయంలోనికి చేరుకున్న వీళ్ళు శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వృద్ధురాలిపై 20 యేళ్ల కామాంధుడి అత్యాచారం

### ఆదిలాబాద్‌లో దారుణం

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** ఆదిలాబాద్‌లో దారుణం వెలుగుచూసింది. కామంతో కళ్లు మూసుకుపోయిన 20 యేళ్ల యువకుడు వావివరసలు మరచి 78 యేళ్ల వృద్ధురాలిపై అత్యాచారానికి పాల్పడడంతోపాటు ఆమెను గాయపరిచి పారిపోయాడు. గురువారంరాత్రి జరిగిన ఈ ఘటన స్థానికంగా సంచలనం రేపింది. పట్టణంలో బిక్షాటన చేసే ఓ వృద్ధురాలు ఎప్పటిలాగే రోడ్డుపక్కనే ఫుట్‌పాత్‌పై నిద్రించింది. అయితే అర్ధరాత్రి సమయంలో ఓ యువకుడు ఆమె నోట్లో గుడ్డలు కుక్కి బలవంతంగా చీకటిగా వున్న మరో నిర్జన ప్రదేశంలోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ సందర్భంగా ఆ వృద్ధురాలు ప్రతి ఘటించగా ఆమెను ఎత్తి కిందపడేశాడు. ఈ ఘటనలో ఆ వృద్ధురాలి తలతోపాటు ఒంటిపైన గాయాలయ్యాయి. తెల్లవారుజామున ఆ మార్గంలో వెళుతున్న వ్యక్తులు అపస్మారకస్థితిలో పడివున్న వృద్ధురాలిని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు రంగంలో దిగి ఆ వృద్ధురాలిని రిమ్స్ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. దీనిపై వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదుచేసి విచారణ చేబట్టారు. నిందితుడి కోసం గాలిస్తున్నారు.

# మహానగరాలను వణికిస్తున్న అతి భారీవర్షాలు

## మొన్న ముంబయి, ఢిల్లీ, నిన్న చైన్నై, బెంగళూరు నేడు హైదరాబాద్

## గంట, రెండు గంటల వ్యవధిలోనే కుండపోత వాన

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** దేశంలోని మహా నగరాలను ప్రతీయేటా వర్షాకాలంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు హడలెత్తిస్తున్నాయి. ఇ దివరకు ముంబాయి, ఢిల్లీ నగరాలకే ఈ సమస్య వుండగా పదేళ్లుగా దక్షిణాది నగరాలైన చెన్నై, బెంగళూరు, ముంబాయిలకు మెరుపు వానల సమస్య అధికమయ్యింది. చెన్నై, బెంగళూరు నగరాలు ఐదేళ్లలో పలుమార్లు అతి భారీ వర్షాల కారణంగా నిండా మునగగా ఇప్పుడు భాగ్య నగరం వీటి సరసన చేరింది. హైదరాబాద్ నగరం ఈ వారంలో రెండుసార్లు అతి భారీ వర్షాలను చవిచూసింది. వచ్చే నవంబర్ నెల వరకు అంటే మరో మూడు నెలల పాటు బంగాళా ఖాతంలో వాయుగుండాల సీజన్ వుండనుండడంతో దక్షిణాది నగరాలను మరిన్ని భారీ వర్షాలు ముంచెత్తే వీలుందని వాతావరణ విభాగం అధికారులు హెచ్చరిస్తున్నారు. భారీ వర్షాలు కురిసే సమయంలో తలెత్తే వరద నీటి సమస్యపై వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరికలు చేస్తున్నా ముంపు తప్పడం లేదు. ఈ విషయంలో సర్కారీ విభాగాలు పాఠాలు నేర్వక పోవడం గమనార్హం.

దేశంలో రుతుపవనాల్లో వస్తున్న అనూహ్య మార్పులకు తోడు వాతావరణంలో చోటుచేసుకుంటున్న తేడాల వల్ల ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశా లు ఓవైపు అతివృష్టి ఇంకోవైపు అనావృష్టిని చవిచూస్తుండడం తెలిసిందే. ఇది భారత్‌లోనూ తీవ్ర ప్రభావం చూపుతుండడం విదితమే. ఈ ఏడాది యూరప్ దేశాలతో పాటు అనేక దేశాలు కరువుతో విలవిలలాడుతుండగా ఇదే సమయంలో ఆస్ట్రేలియా, భారత్, పాకిస్తాన్ సహా పలు ఆసియా దే శాలు కుండ పోత వానలతో తడిసి ముద్దవుతున్నాయి. గడచిన కొన్నేళ్లుగా వర్షా కాలంలో కురుస్తున్న అతి భారీ వర్షాలు గ్రామీణ ప్రాంతాలతో పా టు మహా నగరాల ప్రజల జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ఈ విషయంలో ముంబాయి మహా నగరం మొదటి స్థానంలో వుందని చెప్పాలి. కొన్నిసార్లు గంటల వ్యవధిలోనే 50 నుంచి వంద సెంటీమీటర్ల వరకు వర్షం కురుస్తుండడం ఇక్కడ పరిపాటిగా మారిందంటే అక్కడ రుతుపవనాల్లో వచ్చిన మార్పులు, అనూహ్య వాతావరణ పరిస్థితులను ఊహించుకోవచ్చు. దేశంలో అత్యధిక వర్షపాతం నమోదయ్యే అస్సాంలోని చిరపుంజి, వర్షాకాలంలో ఎక్కువ వర్షపాతం నమోదయ్యే తమిళనాడులోని ఊటీ ప్రాంతాలను ముంబాయి ఇప్పుడు మించి పోయింది. ఇక దక్షిణాది నగరాలైన చె న్నై, హైదరాబాద్, బెంగళూరు నగరాలు వరుసగా గడచిన ఐదేళ్లుగా భారీ వర్షాల ధాటికి వణికిపోతున్నాయి. ఇందులో హైదరాబాద్‌లో 2020, 2021, 2022, 2024 సంవత్సరాలలో వానలు దంచి కొట్టడం తెలిసిందే. ముఖ్యంగా 2021 సెప్టెంబర్, అక్టోబర్ నెలల మధ్య కురిసిన అతి భారీ వర్షాలు ఎంతటి బీభత్సం సృష్టించాయో అందరికి తెలిసిందే. అప్పట్లో రాష్ట్ర వ్యాప్తంగా భారీ నంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శా ఖ ముందుగానే హెచ్చరించినా గంటల వ్యవధిలో 30 సెంటీమీటర్లకు మించి భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు ఊహించలేక పోవడంతో భారీ నష్టాన్ని మిగిల్చింది. జంట నగరాలలో గత ఏడాది ఐదారుసార్లు వరుసగా మూడు రోజులు అంతకు ఎక్కువ రోజుల పాటు వర్షాలు కురిశాయి. చె న్నై, బెంగళూరులోనూ ఇలాంటి పరిస్థితులే వున్నాయి.

### మారుతున్న రుతుపవనాల సీజన్

ఇదిలావుండగా దేశ వ్యాప్తంగా రుతుపవనాల సీజన్ కొన్నేళ్లుగా గతి తప్పుతోంది. భారత్‌లో నైరుతీ రుతుపవనాలు, ఈశాన్య రుతు పవనాల వల్ల వానలు కురుస్తుండగా ఈ సమయంలో కచ్చితంగా వర్షాలు పడే నమ్మకం కలగడం లేదని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. రుతుపవ నాల సమయంలో కొన్నిసార్లు వానలు కురవక పోగా కొన్నిసార్లు అతిభారీగా కురుస్తున్నాయని వారు చెబుతున్నారు. వాతావరణంలో చోటుచేసుకున్న, చేసుకుంటున్న మార్పుల వల్ల ఇలా జరుగుతున్నాయని వారంటున్నారు. ఇక మహా నగరాలలో కురుస్తున్న భారీ, అతిభారీ వర్షాలను తట్టుకునేందుకు పాతకాలంలో నిర్మించిన గొలుసుకట్టు చెరువులు, కుంటలను పునర్నిర్మించాలని నిపుణులు కోరుతున్నారు. మెరుపువానల వల్ల వచ్చే వరద నీటిని తట్టుకునేందుకు వాటికి ఒక క్రమ పద్ధతిన దిశ, దశ ఇచ్చేందుకు గొలుసుకట్టు చెరువులే మార్గమని వారంటున్నారు. వరద నీటి కాలువలు, వరదనీటిని ఒడిసి ప ట్టేందుకు నిర్మించిన గొలుసు చెరువులు కబ్జాలకు గురయ్యాయని, వీటిని వెంటనే పునరుద్ధరించాలని నిపుణులు అంటున్నారు.

# ఈపాత్ర చేయడం ఎంతో గౌరవంగా భావిస్తున్నా..

బొల్లమ్మ కానిస్టేబుల్ కనకం థ్రిల్లింగ్ ట్రైలర్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరోయిన్ వర్ష బొల్లమ్మవర్ష బొల్లమ్మ టైటిల్ రోల్ లో నటించిన యాక్షన్ థ్రిల్లర్ కానిస్టేబుల్ కనకం. ప్రశాంత్ కుమార్ దిమ్మల దర్శకత్వంలో కోవెలమూడి సత్య సాయిబాబా, వేమూరి హేమంత్ కుమార్ నిర్మించారు. మేఘ లేఖ, రాజీవ్ కనకాల, శ్రీనివాస్ అవసరాల కీలక పాత్రలు పోషించారు. ఆగస్ట 14 నుంచి ఈ సిరిస్ ఈటీవి విన్ లో స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి కానిస్టేబుల్ కనకం ట్రైలర్ ని లాంచ్ చేసి యూనిట్ కి ఆల్ ది బెస్ట చెప్పారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరోయిన్ వర్ష బొల్లమ్మ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈటీవీ విన్ ఫ్యామిలీలో ఒక పార్ట్ అని చెప్పుకోవడం చాలా గర్వంగా భావిస్తున్నాను. నితిన్ సాయి కృష్ణ గారు సుహాస్ గారికి థాంక్యూ సో మచ్. సాయిబాబాకి హేమంత్‌కి థాంక్యూ సో మచ్. వారు చాలా అద్భుతమైన వ్యక్తులు. చాలా సపోర్ట్ చేశారు. ట్రైలర్ ని లాంచ్ చేసిన మెగాస్టార్ చిరంజీవికి ధన్యవాదాలు. డైరెక్టర్ ప్రశాంత్ ఈ సిరీస్ ని చాలా అద్భుతంగా తెరకెక్కించారు. ఒక అమ్మాయి గౌరవం పెంచేలా ఈ సిరీస్ ఉంటుంది. నాకు కానిస్టేబుల్ కనకం రోల్ ఇచ్చినందుకు డైరెక్టర్ కి థాంక్యూ సో మచ్. ఈ సిరీస్ చూసిన తర్వాత నాకు ఆనందంతో మాటలు రాలేదు. రాజీవ్‌తో



కలిసి నటించడం గొప్ప ఎక్స్పీరియన్స్. ఆయన ఎంతో ఆదరణ చూపించారు. ఆయన వెరీ నైస్ పర్సన్. శ్రీనివాస్ అవసరాల వెరీ ఫన్ అండ్ నైస్ హ్యూమన్ బీయింగ్. ఈ సినిమాలో పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఇక్కడకు విచ్చేసి సపోర్ట్ చేసిన అందరికీ థాంక్యూ సో మచ్. ఆగస్టు 14న కానిస్టేబుల్ కనకం సిరీస్ ని ఈటీవీ విన్ లో తప్పకుండా చూడండి. మీరందరూ ఎంజాయ్ చేస్తారు అన్నారు డైరెక్టర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. మెగాస్టార్ చిరంజీవి ఈ ట్రైలర్ లాంచ్ చేయడం నేను ఎప్పటికీ మర్చిపోలేను.

దీనికి కారణమైనటువంటి మా సాయిబాబాకి థాంక్యూ సో మచ్. ఈ కథను నమ్మి నాతోపాటు ట్రావెల్ చేసిన సాయిబాబాకి థాంక్యూ సో మచ్. ఆయన లేకపోతే ఎక్కడ వరకు రీచ్ అయ్యే వాడిని కాదు. ఈటీవీ విన్ నుంచి సాయి కృష్ణ నితిన్‌కి థాంక్యూ సో మచ్. వారు మొదటి నుంచి కూడా గైడెన్స్ ఇస్తూ వచ్చారు. నాకంటే ఎక్కువగా నమ్మారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని భావిస్తున్నాను. నా టెక్నికల్ టీమ్ అంతా నన్ను చాలా గొప్పగా సపోర్ట్ చేశారు. ఆగస్టు 14న తప్పకుండా ఈ సిరీస్ ని ఈటీవీ విన్ లో చూడాలని కోరుకుంటున్నాను.ఈటీవీ బిజినెస్ హెడ్ సాయి కృష్ణ మాట్లాడుతూ, అందరికి నమస్కారం. .సాయిబాబాకి థాంక్యూ. ఇది ఈటీవీ విన్ లో వచ్చే మొట్టమొదటి క్రైమ్ త్రిల్లర్.

మళ్లీ మళ్లీ చూస్తారు ప్రశాంత్ డైరెక్షను యాక్టర్స్ పెర్ఫార్మెన్స్ అని అద్భుతంగా ఉంటాయి. సురేష్ సురేష్ బొబ్బిలి మ్యూజిక్ కట్టిపడేస్తుంది. తప్పకుండా ఈ సిరీస్ ని ఈటీవీలో చూడండి అన్నారు.ఈటీవీ విన్ కంటెంట్ హెడ్ నితిన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. .రాజీవ్ కనకాల మాట్లాడుతూ,అందరికి నమస్కారం. ఈ సినిమాలో మంచి పాత్ర ఇచ్చిన డైరెక్టర్ ప్రశాంత్ కి థాంక్యూ,. వర్షా చాలా అద్భుతంగా పెర్ఫామ్ చేసింది. ఈ సినిమాతో బిగ్ స్టార్ అవుతుంది. మిగతా నటినట్లు అందరూ కూడా చాలా చక్కగా పెర్ఫార్మ్ చేశారు. షూటింగ్ అంతా చాలా సరదాగా గడిచింది. డైరెక్టర్ ప్రశాంత్ ఎఫెక్టివ్‌గా పెర్ఫార్మన్స్ ని రాబట్టుకున్నారు. ఆయనకి అద్భుతమైన కెరీర్ ఉంటుంది. నేను ఫస్ట్ టైం ఈటీవీ విన్ లో ఎంత మంచి ప్రాజెక్ట్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఈటీవీ నితిన్ సాయికి థాంక్యూ. శ్రీనివాస్ అవసరాల అద్భుతంగా తన క్యారెక్టర్ ని పండించారు. తప్పకుండా ఈ సినిమాని అందరూ ఈటీవీ విన్ లో చూడాలని కోరుకుంటున్నాను.

## అప్‌కమింగ్ మిస్టరీ థ్రిల్లర్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్, కౌశిక్ పెగల్లపాటి, సాహు గారపాటి, షైన్ స్క్రీన్స్ 'కిష్కిందపుర్ఠి సెప్టెంబర్ 12న రిలీజ్



బెల్లంకొండ సాయి శ్రీనివాస్ అప్ కమింగ్ హారర్‌మిస్టరీ థ్రిల్లర్ కిష్కిందపురిలో బోల్డ్, ఇంటెన్స్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 12న విడుదల కానుంది. కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వంలో, షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించిన ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ మహిళా కథానాయికగా నటించింది. హారర్, మిస్టరీ, ఎమోషనల్ ఎలిమెంట్స్ తో వస్తున్న కిష్కిందపురి ఈ సీజన్‌లో మోస్ట్ ఎవైటెడ్ మూవీలో ఒకటి. రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్‌తో పాటు అదిరిపోయే పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. బెల్లంకొండ శ్రీనివాస్ ఇంటెన్స్ లుక్ లో కనిపించిన ఈ పోస్టర్ సస్పెన్స్ మరింత పెంచింది, ఆయన ముందు ఒక వింటేజ్ రేడియో విరిగి ఎగిరిపోతూ కనిపిస్తుంది. బ్యాక్‌గ్రౌండ్‌లో టెర్రిఫిక్ మాన్షన్ తో పాటు మంటల్లో కాలి పోతున్న వాన్ కనిపించడం థ్రిల్లింగ్ గా వుంది. ఫస్ట్ గ్లింప్స్‌లోనే ప్రేక్షకులు సినిమా సస్పెన్స్ ప్రిమైజ్ ని ఫీల్ అయ్యారు. తాజాగా రిలీజ్ అయిన ఫస్ట్ సింగిల్ ఉండిపోవే నాతోనే మాత్రం పూర్తిగా వేరే మూడ్ సెట్ చేసింది. కథలో టెన్షన్‌తో పాటు ఒక రొమాంటిక్ షేడ్ ని ప్రజెంట్ చేసింది. డైరెక్టర్ కౌశిక్ పెగల్లపాటి, కిష్కిందపురి డార్క్, మిస్టీరియస్ వరల్డ్‌ను చూపిస్తూ, దానికి కాంట్రాస్ట్‌గా ఎమోషనల్ మూమెంట్స్ ని చక్కగా మిక్స్ చేశారు. కథ ముందుకు సాగే కొద్దీ థ్రిల్స్‌తో పాటు ఎమోషన్స్ కలిసిన లేయర్డ్‌ఎక్స్పీరియెన్స్ ఇవ్వబోతోంది.



## మెగా రక్షా బంధన్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్‌లకు రాఖీలు కట్టిన ఫోటోలని అన్ లైన్ లో షేర్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారుమెగా రక్షా బంధన్: గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్‌లకు రాఖీలు కట్టిన ఫోటోలని అన్ లైన్ లో షేర్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా రక్షా బంధన్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మెగా ఫ్యామిలీ ఈ పండుగను ఆనందంగా జరుపుకుంది. ఈ సందర్భంగా నిహారిక కొణిదెల తన అన్నలైన గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్‌లకు రాఖీలు కట్టిన ఫోటోలని అన్ లైన్ లో షేర్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. 'అంటూ నిహారిక తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఫోటోలు వైరల్‌గా మారాయి. నెటిజన్లు రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు .

## చాయ్‌వాలా ఫస్ట్‌లుక్



యంగ్, ప్రామిసింగ్ యాక్టర్ శివ కందుకూరి ఎప్పుడూ కూడా డిఫరెంట్ స్టోరీలతో ప్రయోగాలు చేస్తుంటారు. ఎంతో వైవిధ్యాన్ని ప్రదర్శించేందుకు వీలున్న కథల్ని మాత్రమే ఎంచుకుంటూ ఉంటారు. ఇలాంటి తరుణంలో శివ కందుకూరి హీరోగా' చాయ్ వాలా' అనే చిత్రాన్ని హార్షిక ప్రొడక్షన్స్ బ్యానర్ మీద రాధా విజయలక్ష్మి, వెంకట్ ఆర్. పాపుడిప్పు భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రమోద్ హర్ష రచన, దర్శకత్వం వహించారు.చాయ్ వాలా నుంచి శుక్రవారం (ఆగస్ట్ 8) నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో శివ కందుకూరి, రాజీవ్ కనకాల స్కూటీపై అలా జాలీగా తిరుగుతూ కనిపిస్తున్నారు. చూస్తుంటే అది హైదరాబాద్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కించినట్టుగా కనిపిస్తోంది. ఇక ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో వారిద్దరి నవ్వుల్ని చూస్తుంటే ఆడియెన్స్ ఇట్టే కనెక్ట్ అయ్యేలా కనిపిస్తోంది.ఈ కథ ప్రేమ, వారసత్వం అనే అంశాల చుట్టూ తిరుగుతుంది. ఓ పర్ఫెక్ట్ చాయ్, కప్పులా ఉంటుంది. భావోద్వేగాలు, సంప్రదాయం, కలలతో నిండిన అద్భుతమైన ప్రయాణాన్ని చూసేందుకు సిద్ధంగా ఉండండి. టీజర్ అతి త్వరలో వస్తుంది అంటూ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.ఈ మూవీకి ప్రశాంత్ ఆర్. విహారి సంగీతం సమకూరుస్తుండగా, క్రాంతి వర్ల సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. . కుటుంబ సమేతంగా చూడదగ్గ ఈ చిత్రాన్ని త్వరలోనే రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

## హార్ట్ టచింగ్ ఫిలిం కాగితం పడవలు

ఎంజీఆర్ తుకారాం, ఎస్ఎల్ఎన్ సినీ క్రియేషన్స్ "కాగితం పడవల్లు 'హార్ట్ టచ్చింగ్ గ్లింప్స్ రిలీజ్

ఎంజీఆర్ తుకారాం దర్శకత్వంలో ఓ బ్యూటీఫుల్ లవ్ స్టోరీ తెరకెక్కుతోంది. ఎస్ఎల్ఎన్ సినీ క్రియేషన్స్, ప్రణధి క్రియేషన్స్, నవ నారాయణ సినీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కీర్తన నరేష్ టి.ఆర్. ప్రసాద్ రెడ్డి వెంకట్రాజుల, గాయిత్రమ్మ అంజనప్ప నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి కాగితం పడవలు అనే టైటిల్ పెట్టారు. మేకర్స్ రిలీజ్ చేసిన గ్లింప్స్ ఆడియన్స్ ని కట్టిపడేసింది. చాలా దూరం వెళ్ళిపోయావు గోదావరి. నిన్ను ఎక్కడ వదిలేశానో అక్కడే నిలబడి ఉన్నాను రామ్ అనే డైలాగ్స్ ప్రేమకథలోని డెప్త్ ని తెలియజేస్తున్నాయి. తీరంలో ఓ జంట కలుసుకోవడం, విజువల్స్, నేపథ్య సంగీతం అన్నీ అద్భుతంగా వున్నాయి. సినిమాపై చాలా క్యూరియాసిటీ పెంచాయి. దర్శకుడు ఎంజీఆర్ తుకారాం లవ్లీ ఎమోషన్స్, హృదయాన్ని తాకే కథ, అందమైన విజువల్స్ తో ఈ చిత్రాన్ని మలిచినట్లు గ్లింప్స్ చూస్తే అర్థమౌతోంది.



సోషల్ మీడియాలో గ్లింప్స్ వీడియో విస్తృతంగా షేర్ అవుతుంది. గ్లింప్స్ రానున్న ప్రమోషనల్ కంటెంట్ పై చాలా మంచి అంచనాలు పెంచింది.

ఈ చిత్రానికి ఎస్ఐ నౌఫల్‌రాజా మ్యూజిక్ అందిస్తున్నారు. రుద్రసాయి జానా డీవోపీగా పని చేస్తున్నారు జెస్విన్ ప్రభు ఎడిటర్. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎం.హిమ బిందు. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

రచన , దర్శకత్వం: ఎంజీఆర్ తుకారాం , నిర్మాతలు: కీర్తన నరేష్, టి.ఆర్. ప్రసాద్ రెడ్డి వెంకట్రాజుల, గాయిత్రమ్మ అంజనప్ప, సంగీతం : ఎస్ఐ నౌఫల్‌రాజా, డీవోపీ: రుద్రసాయి,జానా,ఎడిటర్: జెస్విన్ ప్రభు , కాస్ట్యూమ్స్: కిరణ్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎం.హిమ బిందు, సాహిత్యం: రెహమాన్ పీఆర్వో: తేజస్వి సజ్జా ...

## . మరొక్కసార్ఠి ఫస్ట్‌లుక్‌విడుదల

నరేష్ అగస్త్య, సంజనా సారథి ప్రధాన పాత్రల్లో నటించిన ఫీల్ గుడ్ లవ్‌స్టోరీ మరొక్కసారి సి.కె.ఫిల్మ్ మేకర్స్ బ్యానర్‌పై బి.చంద్రకాంత్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం నితిన్ లింగుట్ల. ఇప్పటికే చిత్రీకరణను పూర్తి చేసుకున్న ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులను కంప్లీట్ చేసుకుంటోంది. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది.మూవీకి భరత్ మాంచి రాజు సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ చిత్రంలో మొత్తంగా ఆరు పాటలుంటాయి. ఈ పాటను టాలీవుడ్ టాప్ సింగర్లు ఆలపించారు. ప్రముఖ గాయకులు కార్తిక్, ప్రదీప్ కుమార్, దేవన్ ఏకాంబరం, జాస్సీగిఫ్ట్ వంటి వారు పాటల్ని పాడారు. ఇప్పటికే పాటలకు సంబంధించిన చిత్రీకరణ కూడా పూర్తయింది. అందమైన ప్రేమ కథా చిత్రానికి విజువల్స్ మరింత అందాన్ని తీసుకు రాబోతోన్నాయి. ఈ చిత్రాన్ని కేరళ, సిక్కిం, టిబెట్ సరిహద్దు ప్రాంతాల్లో చిత్రీకరించారు. ఇంత వరకు ఏ ఇండియన్ సినిమా కూడా షూటింగ్ చేయనటువంటి గురుడోంగ్మార్ లేక్ వంటి ప్రదేశంలో మరొక్కసారిచిత్రీకరణ జరుపుకుంది. 5,430 మీ. ఎత్తులో ఉండే గురుడోంగ్మార్ లేక్‌లో షూటింగ్ చేసిన ఏకైక, మొట్టమొదటి ఇండియన్ మూవీగా'మరొక్కసార్ఠి నిలిచింది. ప్రస్తుతం చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్ వచ్చింది. తాజాగా రిలీజ్ చేసిన టైటిల్ పోస్టర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ పోస్టర్‌ను చూస్తుంటే ఓ ఆహ్లాదకరమైన ప్రేమ కథను చూడబోతోన్నామని అర్థం అవుతోంది. ప్రస్తుతం ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.



## తెలుగులో పరిచయం ఆనందంగా ఉంది

మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కుమారుడు సూర్య సేతుపతి హీరోగా పరిచయమవుతున్న చిత్రం ఫీనిక్స్. ప్రముఖ స్టంట్ మాస్టర్ అనల్ అరసు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం యాక్షన్‌తో పాటు హై ఎమోషన్స్ తో వుండబోతుంది. ఏకే బ్రేవ్‌మ్యాన్ పిక్చర్స్ బ్యానర్ పై రాజలక్ష్మి అన్ల్ అరసు ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ఇపప్టికే విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్, సాంగ్స్ ని మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ఈ సినిమా టీజర్‌ని లాంచ్ చేశారు. టీజర్ లాంచ్ ఈవెంట్ లో హీరో సూర్య సేతుపతి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఫీనిక్స్ తెలుగులో రిలీజ్ కాబోతుంది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది. ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ అనల్ అరసుకి, నిర్మాతలకి ధన్యవాదాలు. ఈ సినిమాని తెలుగులోకి తీసుకొస్తున్న ధనుంజయన్ గారికి థాంక్యూ సో మచ్. వర్ష చాలా అద్భుతంగా పెర్ఫామ్ చేసింది. అలాగే ఈ సినిమాలో పనిచేసిన ప్రతి ఒక్కరు కూడా చాలా సపోర్ట్ చేశారు. అనల్ అరసు ఈ సినిమా కోసం నన్ను ఎంపిక చేశారు. ఆయన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని భావిస్తున్నాను. ఈ సినిమా కోసం దాదాపు ఏడాదిన్నర పాటు ట్రైనింగ్ తీసుకున్నాను. యాక్షన్ సీక్వెన్స్ ని ముందే ప్రాక్టీస్ చేయించారు. ఈ సినిమాలో యాక్షన్ తో పాటు అద్భుతమైన ఎమోషన్ ఉంది. త్వరలోనే సినిమా ప్రేక్షకులు ముందుకు వస్తుంది. తప్పకుండా అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. డైరెక్టర్ అనల్ అరసు మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ఈ సినిమాతో దర్శకుడుగా పరిచయం కావడం చాలా ఆనందంగా ఉంది. . త్వరలోనే ఈ సినిమా మీ ముందుకు వస్తుంది. తప్పకుండా సినిమాని సపోర్ట్



సూర్య సేతుపతి

చేయాలని కోరుకుంటున్నాను.హీరోయిన్ వర్ష మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ఇది నా ఫస్ట్ సినిమా. తెలుగులో రిలీజ్ కావడం చాలా ఆనందంగా ఉంది. నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్యూ త్వరలోనే రాబోతుంది. అందరూ ఈ సినిమాను సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. రైటర్ భాష్యశ్రీ మాట్లాడుతూ., అందరికి నమస్కారం. ఫీనిక్స్ అనే టైటిల్ సినిమా చూశాను. చాలా అద్భుతంగా ఉంది. ఈ సినిమాని అందరూ ఆదరించాలని కోరుకుంటున్నాను. ప్రొడ్యూసర్ ధనంజయన్ మాట్లాడుతూ, అందరికి నమస్కారం. అనల్ అరసు యాక్షన్ కొరియోగ్రాఫర్ ృ ఫీనిక్స్ వండర్ఫుల్ సినిమా. విజయ్ సేతుపతి అబ్బాయి ఈ సినిమాతో పరిచయం అవుతున్నారు. అలాగే నా హస్బెండ్ డైరెక్టర్ గా చేస్తున్న ఫస్ట్ మూవీ ఇది. మీరందరూ సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను

## టిఆర్ ప్రొడక్షన్స్ తాజా గ్లింప్స్



టీఆర్ డ్రీమ్ ప్రొడక్షన్స్ టైటిల్ గ్లింప్స్ విడుదల – సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ కు ముడిపడిన ఆసక్తికర కంటెంట్ టీఆర్ డ్రీమ్ ప్రొడక్షన్స్ నిర్మాణంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం దిమంత నుంచి గ్లింప్స్‌ను చిత్ర బృందం ఇవాళ విడుదల చేసింది. ఈ గ్లింప్స్ ఇప్పటికే సినీ ప్రియుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

క్లాసిక్ థ్రిల్, ఎమోషనల్ డెప్త్ కలగలిసినట్లుగా కనిపించే ఈ గ్లింప్స్‌లో విజువల్స్, నేపథ్య సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా ప్రేగ్నెంట్ మహిళ చేతులు వెనక్కి కట్టిన దృశ్యం, రక్తపు మడుగులు, మానవత్వానికి వ్యతిరేకంగా జరిగే చర్యలు.దర్శకుడు సుధాకర్ పాణి ఈ సినిమాను కొత్తగా చూపించడానికి ప్రయత్నించినట్టు గ్లింప్స్ ద్వారా తెలుస్తోంది. ప్రశాంత్ టాటా నిర్మాతగా, గాయత్రీ సౌమ్య గుడిసెవా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సంగీత దర్శకుడు ఎస్. సుహాస్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ గ్లింప్స్‌కు బలాన్ని చేకూర్చింది.చిత్ర బృందం ప్రకారం, మూవీ త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. పూర్తి వివరాలు త్వరలో వెల్లడించనున్నట్టు కూడా తెలిపారు.మూవీ: దిమంతం మూవీ కాన్సెప్ట్: సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్,తారాగణం: హీరో : వజ్రయోగి,హీరోయిన్ : శ్రేయ భర్తీ తదితరులు.టెక్నికల్ టీమ్ డైరెక్టర్ : సుధాకర్ పాణిబ్యానర్ : టీ అర్ డ్రీమ్ ప్రొడక్షన్స్ ప్రొడ్యూసర్: ప్రశాంత్ టాటాసహ నిర్మాత: గాయత్రీ సౌమ్య గుడిసెవాడీ ఓ పీ : శ్రీనివాస్ విన్నకోట, ఎడిటర్: అమర్ రెడ్డి,మ్యూజిక్: ఎస్. సుహాస్ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: వీరవల్లి శ్రీనివాస్, ఆర్ట్ డైరెక్టర్ : వీరవల్లి మురళి కృష్ణ, ఫైట్ మాస్టర్స్: రామ కృష్ణ, వెంకట్ కొరియోగ్రాఫర్ : దుర్గేష్ ,మేనేజర్ : కరణ్ జోహార్ ,పోస్టర్ డిజైన్: గీతికా సామిక్ పోస్ట్ ప్రొడక్షన్: రోషినిస్టూడియోస్, పీ అర్ ఓ : హరీష్ దినేష్ .

## సంచలనం సృష్టించిన లవ్ మెలోడీ సాంగ్..

దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే, సెల్వమణి సెల్వరాజ్, వేఫేరర్ ఫిల్మ్స్, రానా దగ్గుబాటి, స్పిరిట్ మీడియా కాంత నుంచి ఫస్ట్ సింగిల్ వింటేజ్ లవ్ మెలోడీ హే పసి మనసే రిలీజ్‌దుల్కర్ సల్మాన్ పీరియాడికల్ మూవీ 'కాంత' టీజర్‌తో సంచలనం సృష్టించింది. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన ఈ తమిళతెలుగు ద్విభాషా చిత్రంలో దుల్కర్ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించింది. సముద్రఖని కీలక పాత్ర పోషిస్తున్నారు. స్పిరిట్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, వేఫేరర్ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌లపై రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు.కాంత ఫస్ట్ సింగిల్ హే పసి మనసేను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ సాంగ్ ని వింటేజ్ వరల్డ్ రోమాన్స్ ని ప్రజెంట్ చేసేలా కంపోజ్ చేశారు. మ్యూజిక్ డైరెక్టర్ ఝాను చంతర్. మెలోడీతో నిండిన ఆ కాలపు మ్యూజిక్ ఫీలింగ్‌ని మళ్లీ గుర్తు చేశారు. కృష్ణ కాంత్ రాసిన లిరిక్స్ ప్రేమలోని ప్రయాణాన్ని అందంగా ప్రజెంట్ చేస్తే, ప్రదీప్ కుమార్ – ప్రియాంకా ఎన్‌కే వోకల్స్ మనసుని హత్తుకున్నాయి. విజువల్స్ రెట్రో మ్యూజిక్ థీమ్‌కే తగ్గట్టు, అద్భుతమైన సెట్స్, కాస్ట్యూమ్స్‌తో వింటేజ్ సినిమా వాతావరణాన్ని తెరమీదకు తెచ్చాయి. దుల్కర్ సల్మాన్ – భాగ్యశ్రీ బోర్స్ కెమిస్ట్రీ వింటేజ్ ప్రేమకథకి రియల్ ఫీల్ ని తీసుకొచ్చింది.



ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ డానీ సాంచెజ్ లోపెజ్, ఆర్ట్ డైరెక్షన్‌ను థా. రామలింగం. అదనపు స్క్రీన్‌ప్లేను తమిళ్ ప్రభ ఇచ్చారు. లెవెలిన్ ఆంథోనీ గోన్సాల్వెస్ ఎడిటర్.కాంత సెప్టెంబర్ 12న థియేటర్లలో రిలీజ్ కానుంది.

తారాగణం: దుల్కర్ సల్మాన్, సముద్రఖని, భాగ్యశ్రీ బోర్సే.సాంకేతిక సిబ్బంది:దర్శకత్వం: సెల్వమణి సెల్వరాజ్‌బ్యానర్లు: స్పిరిట్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, వేఫేరర్ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌నిర్మాతలు: రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్‌ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సాయికృష్ణ గద్వాల్, సుజయ్ జేమ్స్

లైన్ ప్రొడ్యూసర్ ,శ్రవణ్ పాలపర్తి. డాని శాంచెజ్ లోపెజ్,ఆర్ట్ డైరెక్టర్, తా. రామలింగం,అదనపు స్క్రీన్ ప్లే తమిళ్ ప్రభ

, సంగీతం: ఝు.ను చంతర్,ఎడిటంటి లెవెల్లిన్ ఆంథోనీ గోన్సాల్వేస్

, కాస్ట్యూమ్ డిజైనింగ్: పూజిత తాడికొండ, అర్చనరావు, హర్మాన్ కౌర్.: వంశీశేఖర్.

# పట్టుదలతో నాలుగు సర్కారు కొలువులు

**నాన్న ప్రేమ తెలియకపోయినా... అమ్మ కష్టం చూసి పెరిగిందామె. పట్టుదలతో నాలుగు సర్కారు కొలువులు. ఇప్పుడు తెలంగాణలో మహిళా ఎన్సీసీ లెఫ్టినెంట్ అధికారిణిగానూ వినిపించింది కావేటి సంతోషి ఆ విశేషాలు తెలుసుకుందాం..**

నేను పుట్టి, పెరిగింది హైదరాబాద్‌లోనే నాన్న లేకపోవటంతో ఊహ తెలిసినప్పటి నుంచి అమ్మ పద్మ వ్యాపారం చేస్తూ ముగ్గురు కూతుళ్లను చదివారు. ఆ కష్టం తెలుసు కాబట్టి పట్టుదలతో చదివాను. ఎంటెక్ చేశాను. 2008లో ఉమ్మడి రాష్ట్రంలోని మొదటి సీలేరులోని పవర్ ప్లాంట్‌లో సబ్ ఇంజినీర్ నా ప్రభుత్వ ఉద్యోగ ప్రయాణాన్ని ప్రారంభించింది. జాబ్ చేస్తూ.... మరిన్ని ప్రభుత్వ కొలువుల కోసం నాలుగేళ్లు ప్రయత్నించా. ఇందుకు నా భర్త సన్యాసిరావు ప్రోత్సాహమూ ఎంతో 2013లో జీహెచ్‌సీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, జలమండలి శాఖ పాలిటెక్నిక్ లెక్చరర్‌గా ప్రభుత్వ కొలువులు పొందా. విద్యార్థులకు పాఠాలు చెప్పడమన్నా, వాళ్లను బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దమన్నా నాకు ఇష్టం. దాంతో లెక్చరర్ ఉద్యోగాన్ని ఎంచుకుని, జహీరాబాద్‌లో చేరారు. రామంతాపూర్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మెకానికల్ విద్యార్థులకు ఆధ్యాపకురాలిగా పనిచేశా. 2018లో ఎన్సీసీ క్యాడెట్లకు శిక్షణ ఇవ్వడం కోసం మొదటిసారిగా కేర్ టేకర్‌గా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఆ తరవాత గ్వాలియర్‌లో మూడు నెలలపాటు శిక్షణ తీసుకున్నా. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మొట్ట మొదటి మహిళా ఎన్సీసీ లెఫ్టినెంట్గా బాధ్యతలు చేపట్టారు.



ప్రస్తుతం జహీరాబాద్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మహిళా విద్యార్థులు ఇక్కడి ఎన్సీసీ విద్యార్థులను పంపించి, నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినప్పటి నుండి ఈ బాధ్యత మరింత ఆనందాన్ని పొందుతోంది. అంతేకాదు. ఎంటెక్ చదువు ఆపాలనుకోలేదు. అందుకే, పిహెచ్‌డి కూడా చేస్తున్నా. సరైన ప్రణాళికతో ఏదైనా సాధించొచ్చనే నమ్మకం నాది. □

# అంతరిక్షంలో ఓ తెలుగమ్మాయి



**అంతరిక్షంలో ఆధిపత్యం సాధించేందుకు ప్రపంచ దేశాలు పోటీపడుతుంటే... ఆ యుద్ధంలోకి తన బుల్లి శాటిలైట్లతో అడుగు పెట్టింది ఓ తెలుగమ్మాయి. ఇప్పుడు డీప్‌టెక్ సాయంతో... శాటిలైట్ సబ్‌సిస్టమ్‌లు, యాంప్లిఫయర్లు, యాంటెనాలు... న్యూయార్క్ తయారుచేస్తూ ఇస్రో, డీఆర్‌డివో, బీఈఎల్... ఇతర పరిశోధనా సంస్థలకు సేవలందిస్తోంది హైదరాబాద్‌కి చెందిన దివ్య కొత్తమాను ఎవ్‌స్పేస్ టెక్ ఇండియా సంస్థ సీఈవో గూర్చి తెలుసుకుందాం.**

లక్ష్యం ఏర్పడ్డాక... లాభనష్టాలను తూకం వేస్తూ అక్కడే ఆగిపోతే ప్రయోజనం ఉండదు. సాహసాలు చేయాలి. సవాళ్లను ఎదుర్కోవాలి. అప్పుడే మనమేంటో ప్రపంచానికి తెలుస్తుంది. ఈ ఆలోచనలతోనే స్పేస్ టెక్ రంగంలో అడుగుపెట్టా తక్కువ సమయంలోనే గుర్తింపు తెచ్చుకోగలిగారు గుంటూరు జిల్లా తెనాలి. నాన్న కె.ఎన్.ప్రసాద్ బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగాధిపతి, అమ్మ నాగజశ్రీ అనారోగ్యంతో మరణించారు. నాకో అక్క సౌమ్య... డేటా సైంటిస్ట్. నాకు చిన్నప్పటి నుంచీ సైన్స్ అన్నా, అంతరిక్ష ప్రయోగాలన్నా ఎంతో ఆసక్తి. అందులోనూ ఫిజిక్స్ నాకిష్టమైన సబ్జెక్ట్. ఖగోళ శాస్త్రవేత్త నీల్ డిగ్రీ టైసన్ చేసిన పుస్తకాలను చదివా. అయితే, అప్పట్లో ఇందులోనే కెరియర్ ఎంచుకోవాలని అనుకోలేదు. ఇంజనీరింగ్ పూర్తయ్యాక టీసీఎస్‌లో చేరారు. కొన్నాళ్లకే రఘురామ్‌తో వివాహమైంది. తర్వాత ఉద్యోగం మానేశా. ఆయనకున్న జ్యూయలరీ సంస్థలకు సాయపడాలని డిజైనింగ్ కోర్సు చేసి కొన్నేళ్లు అందులోనే పనిచేశా అయితే, నా మనసు మాత్రం స్పేస్ టెక్నాలజీపైనే ఉండేది. దాంతో కేఎల్ యూనివర్సిటీలో ఎంటెక్‌లో చేరారు. ఆ సమయంలో ఓ శాటిలైట్ వర్క్‌షాప్నక్కు హాజరయ్యా, అక్కడ దాని తయారీ లాంచింగ్ వంటి విషయాలు నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. దాంతో మైక్రో, నానో శాటిలైట్ తయారీ రంగంలతోకి అడుగుపెట్టాలనే ఆలోచన కలిగింది. ఆ విషయాన్ని చెబితే.. అత్తింటి వారు ప్రోత్సహించారు. ఆ సాంకేతికతను మరింత లోతుగా తెలుసుకోవడానికి అక్కడే శాటిలైట్ కమ్యూని కేషన్స్‌లో పిహెచ్‌డిలో చేరా.

అలా 2020లో ఆడపిల్లలు స్వతంత్రంగా ఎదగాలంటూ నన్ను ప్రోత్సహించిన అమ్మ నగజ పేరు కలిసివచ్చేలా ఎన్-స్పేస్ టెక్‌ని ప్రారంభించా. తొలి ప్రైవేట్ రాకెట్ ప్రయాగంలో.. సంస్థను ప్రారంభించాక.. బుల్లి ఉపగ్రహాల తయారీతో పాటూ శాటిలైట్ కమ్యూనికేషన్స్ పైనా అధ్యయనం చేయడం ప్రారంభించాం. సుమారు సంవత్సర సమయం పట్టింది. తొలి ప్రయోగం కింద 1 యు క్యూబ్ శాట్ అనే పేలోడ్ తయారు చేశాం. దీన్ని ఉపయోగించి స్ట్రాటోస్పియర్‌లో వాతావరణ పరిస్థితులను తెలుసుకోవాలన్నదే లక్ష్యం. యూకేలోని బి2 స్పేస్ టెక్నాలజీ నుంచి దీన్ని లాంచ్ చేశాం. ఆ సమయంలో 8 నెలల గర్భిణిని అయినా ఇష్టంగా శ్రమించా. తర్వాత కొద్దినెలల్లోనే స్కైరూట్ అనే ప్రైవేటు సంస్థ విక్రమ్‌ఎస్ రాకెట్ను శ్రీహరి కోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి సబ్ ఆర్బిట్‌లోకి ప్రయోగించగా... ఆ రాకెట్ తీసుకెళ్లిన మూడు పేలోడ్‌లలో మేం తయారుచేసిన లక్ష్య శాట్2 పేలోడ్ కూడా ఉంది. ఇది దేశంలోనే తొలి ప్రైవేట్ రాకెట్ ప్రయోగం. నిపుణుల కొరతే ఇబ్బంది.... మొదట మూడున్నరేళ్లు బుల్లి ఉపగ్రహాల తయారీమీదే దృష్టిపెట్టగా... క్రమంగా ఏరోస్పేస్, రక్షణ శాటిలైట్ టెక్నాలజీపై పనిచేయడం ఆరంభించాం. గత డిసెంబరులో ఇస్రో పీఎస్ఎల్వీసి60/పీవోఈ ఎమ్4 మిషన్‌లో స్వేచ్ఛాశాట్ నీవో పేలోడ్‌ను ప్రయోగించాం. తాజాగా సీడాక్ కోసం హై ఆల్టిట్యూడ్ పేలోడ్‌ని విజయవంతంగా పరీక్షించాం. వీటితో పాటు విద్యాసంస్థలకు క్యూబ్ శాట్‌లు, నానో శాటిలైట్‌లను అందజేస్తాం. ఇస్రో, డీఆర్‌డివో, బీఈఎల్, బీడీఎల్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ వంటి సంస్థలకు మేం అందిస్తున్నాం. ఐదేళ్లలో ఈ స్థాయికి చేరుకోవ డానికి ఎంతో శ్రమించాం. ఈ ఉత్పత్తుల తయారీకి అవసరమైన సబ్జెక్ట్ చాలా తక్కువగా అందుబాటులో ఉంటుంది. రిసెర్చ్ పేపర్లు చదివి అర్థం చేసుకుని పనిచేయాలి. దీనితో దేశీయం గా స్పేస్ టెక్ ప్రొడక్ట్స్ కోసం నిపుణుల కొరత ప్రధాన సమస్య. ఈ కారణంతోనే ఆరంభంలో మా పనంతా తెనాలి నుంచే జరిగిన తర్వాత హైదరాబాద్‌కు మారాల్సి వచ్చింది. దీనికితోడు స్పేస్ డొమైన్‌కి కోట్లలో పెట్టుబడి అవసరం. నన్ను నమ్మి అత్తింటివాళ్లే ఇంత ఇన్వెస్ట్ చేయడం గర్వంగానూ అనిపిస్తుంది. ఆరంభంలో ఆడపిల్లగా నా సామర్థ్యంపై కొందరు సంశయం వ్యక్తం చేసినా.. ఇప్పుడు అందుకుంటున్న ప్రభుత్వ, కీలక పరిశోదనా సంస్థ ప్రాజెక్టులు నన్ను నేను నిరూపించుకునేలా చేశాయి. నాకో గుర్తింపునూ ఇచ్చాయి. □

# పది నిమిషాలు.. కళ్లు మూసుకోండి !



**రాత్రి ఆలస్యంగా పడుకుని ఉదయాన్నే** లేవడం..మనలో చాలామందికి అలవాటే ! కాసేపు మధ్యాహ్నం అలా సేదతీరుదామంటే చాలామంది గృహిణులకు తీరదు. ఉద్యోగినులకైతే ఆ అవకాశమే ఉండదు. ఎంతో నీరసం, పనిపై నిరాసక్తత వంటివి కలుగుతాయి. నిజానికి ఇలాంటప్పుడు పది నిమిషాలు గాఢనిద్ర పోతే శరీరం ఉత్తేజంగా అనిపిస్తుంది. కానీ వీలున్నా చాలామంది ఇష్టపడరు. కారణం నిద్ర చాలక తలనొప్పి భయం, మగత త్వరగా వదలదన్న సందేహం. దీనికి పరిష్కారంగా ఓ టెక్నిక్ వచ్చింది. అదే 'నాన్ స్లీప్ డీప్ రెస్ట్' (ఎన్ఎస్‌డిఆర్) విధానం, ధ్యానం, యోగనిద్ర పదాలు వినే ఉంటారుగా! దాన్నే యువత ఎన్ఎస్‌డిఆర్‌గా పిలుచుకుంటోంది. సామాజిక మాధ్యమాల్లో ట్రెండ్‌నీ చేస్తోంది. ఇంతకీ దీనిలో ఏం చేస్తారంటే.. విశ్రాంతిగా పడుకోవాలి లేదా కూర్చోవాలి. కళ్లు మూసుకుని ముక్కుతో దీర్ఘశ్వాస తీసుకుని, నోటితో వదలాలి. ఇందుకోసం నోట్లో స్ట్రా పట్టేంతగా పెదాలను తెరిచి ఉంచాలి. ఇది పది నిమిషాలు చేస్తే బడలిక తగ్గడమే కాదు, మెదడుకీ విశ్రాంతి దొరుకుతుందట. దీంతో తిరిగి ఉత్సాహంగా పనిలోకి దిగొచ్చు. అంతేకాదు, తరచూ చేస్తోంటే దీనిద్వారా ఒత్తిడి, ఆందోళన కూడా అదుపులోకి వస్తాయట. సరేకానీ.. నిమిషాలు లెక్కపెట్టుకుంటూ కూర్చుంటే శ్వాస మీద ధ్యాస ఏముంటుంది? ఆలోచనలన్నీ చుట్టు ముట్టేస్తాయి కదా అన్న సందేహాలొచ్చాయా? అలారం పెట్టుకోండి. ఇంకా వెనక్కి ఆనుకుని కూర్చున్నా, పడుకున్నా.. పాదాల దగ్గర్నుంచి తల వరకు ఏయే ప్రాంతం నేల లేదా కుర్చీకి ఆనిందో గమనించుకుంటూ రావాలట. అప్పుడు వేరే ఆటి మీదకీ ధ్యాసపోదు.. అంటున్నారు నిపుణులు. □

# నూనె సీసాలో కుంచె



దోశలు, చపాతీలకు గరిటెతో నూనె వేస్తుంటే ఎక్కువ పడుతుంటుంది కదూ! అదేమో ఆరోగ్యానికి మంచిదికాదు.అందుకు పరిష్కారంగా వచ్చిందే నూనె సీసాలో కుంచె. బ్రష్‌నునూనెలో ముంచి ప్యాన్ మీద రాస్తే సరిపోతుంది. ఎక్కువ నూనె పడదు. సీసాలోనే ఉంటుంది కనుక అవసరమైనప్పుడల్లా కడిగి, తడి లేకుండా తుడవాల్సిన అవసరం లేదు. సిలికాన్‌తో తయారైంది కనుక పర్యావరణ హితం కూడా. ఈ సీసాను నూనెకే కాదండోయే. తేనె, సాస్ తదితరాలకూ వినియోగించవచ్చు. బ్రెడ్డు మీద జామ్ లేదా కెచప్‌ను ఈ కుంచెతో సమంగా పరిచినట్లు చేయొచ్చు. నచ్చితే మీరూ కొనుక్కోండి. □




# శ్రావణ మిఠాయిలు

శ్రావణ మాసంలో ఎన్నో పండుగలు వస్తాయి. అడవారికి ఇష్టమైన మాసం శ్రావణ వరలక్ష్మీ వ్రతం, అన్నా చెల్లెలు..అక్కా తమ్ముడు అనుబంధమైన పండుగ రాఖీ ఆటపాటలతో, అల్లరి చేష్టలతో, కబుర్లూ కాలక్షేపాలతో గడిచిపోతుంది. పెళ్లిళ్లయ్యి ఎవరి దారిన వారెల్లినా. ఆ ప్రేమ అంతే తియ్యందనం పంచుతుంది. కొండంత ఆలంబన అందిస్తుంది, సోదరుల కోసం మధుర మిఠాయిలు, శ్రీకృష్టమి రోజు ఇష్టమైన మిఠాయిలు ఈ మాసం మెత్తంలో రుచికరమైన ఈ మిఠాయిలు.

## మటర్ బర్ఫీ

**కావలసినవి :** పచ్చి బఠాణీలు-పావుకిలో, పాలపొడి, జీడిపప్పు పొడి,ఎండుకొబ్బరి పొడి-కప్పు చొప్పున, పంచదార-2 కప్పులు, నెయ్యి-అరకప్పు, బాదం పలుకులు-చెంచా



**తయారీ :** పచ్చి బఠాణీలను ఉడికించి.. చల్లారాక నీళ్లు తీసేసి గ్రైండ్ చేయాలి. ఒక పాత్రలో నెయ్యి వేసి బఠాణీ గుజ్జును వేయించి పక్కన పెట్టుకోవాలి. అదే పాత్రలో పంచదార తీగ పాకం తయారుచేసి.. అందులో వేయించిన బఠాణీ పేస్టు వేసి, సన్న సెగ మీద ఉడికిస్తూ తర్వాత పాలపొడి వేయాలి. ఉండ కట్టకుండా కలియ తిప్పుతుండాలి. దగ్గరపడిన తర్వాత ఎండుకొబ్బరి పొడి, జీడిపప్పు పొడి వేయాలి. పాత్రకు అంటుకోకుండా ఉన్నప్పుడు దించేయాలి. పళ్లెంలో నెయ్యి రాసి ఈ మిశ్రమాన్ని సమంగా సర్ది, ఫైన బాదం పలుకులు వేయాలి. చల్లారాక ముక్కలుగా చేసుకోవడమే.

## కోకోనట్ బర్ఫీ

**కావలసినవి :** కొబ్బరికోరు-3 కప్పులు, పంచదార-2 కప్పులు, పాలు-అరకప్పు,మలై క్రీమ్-2 చెంచాలు, యాలకుల పొడి-పావు చెంచా, డ్రై ఫ్రైట్స్ పలుకులు-కొద్దిగా

**తయారీ :** కొబ్బరికోరు, పాలు, పంచదారలను అడుగు భాగం మందంగా ఉన్న గిన్నెలో వేసి కలియ తిప్పుతూ సన్న సెగ మీద ఉడికించాలి. దగ్గరపడ్డాక మలై క్రీమ్ వేయాలి. పాత్రకు అతుక్కోకుండా ఉందంటే చక్కగా తయారైనట్లు. అప్పుడు యాలకుల పొడి వేసి, అర నిమిషం ఉంచి దించేయాలి. ఒక ట్రేలో నెయ్యి రాసి మిశ్రమాన్ని సమంగా పరిచినట్లు సర్దాలి. పదినిమిషాల తర్వాత డ్రై ఫ్రూట్స్ పలుకులు పైన అద్ది నచ్చిన ఆకృతిలో ముక్కలుగా చేసుకోవాలి. కేవలం అరగంటలో తయారయ్యే కోకోనట్ బర్ఫీ అద్భుత రుచితో ఆకట్టుకుంటుంది.



## కాజు కలశ్

**కావలసినవి ..** జీడిపప్పు-2 కప్పులు, పంచదార-కప్పు, కుంకుమ పువ్వు-కొద్దిగా, నెయ్యి-అరకప్పు.


**తయారీ :** జీడిపప్పును గ్రైండ్ చేసి పక్కన ఉంచుకోవాలి. కొన్ని నీళ్లు పోసి పంచదారను తీగ పాకం పట్టాలి. అందులో జీడిపప్పు పొడి వేసి కలియ తిప్పుతూ సన్న సెగ మీద గట్టిపడేలా చేసి, చివర్లో కుంకుమ పువ్వు వేయాలి. స్టవ్వు కట్టేసి చల్లారాక మిశ్రమం మరింత మృదువుగా అయ్యేట్లు కలపాలి. చిన్న ఉండలుగా చేసి, ఒక్కో దాన్నీ కలశంలా చేయాలి. పిండి ఎండినట్లయితే కొద్దిగా నెయ్యి జోడించవచ్చు. కలశం మధ్యలో బాదంపప్పు, పిస్తాలు అలంకరిస్తే రుచితో పాటు అద్వితీయమైన అందం వస్తుంది. పూజలు, వేడుకల్లాంటి సందర్భాల్లో ఈ కలశాకృతి మిఠాయి ప్రత్యేకంగా ఉంటుంది.



## బాదం పేడా

**కావలసినవి ...** బాదం పప్పు-రెండు కప్పులు, పంచదార-కప్పు, పాలపొడి, నెయ్యి-అరకప్పుచొప్పున, కుంకుమ పువ్వు-కొద్దిగా.

**తయారీ :** బాదంపప్పు రెండు నిమిషాలు ఉడికించాలి. పొట్టు తీసి మిక్సీ జార్‌లో వేసి, అరకప్పు పంచదార, రెండు చెంచాల నీళ్లు, కుంకుమ పువ్వు జతచేసి గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని అడుగు భాగం మందంగా ఉన్న గిన్నెలో వేసి అరకప్పు పాల పొడి, చెంచా నెయ్యి వేసి కలియతిప్పుతూ దగ్గరపడేలా చేయాలి. చల్లారాక.. చిన్న ఉండులుగా తీసుకుని పేడాల్లా చేయాలి. వాటి మధ్యలో బాదం పప్పు అలంకరిస్తే సరి.. మధురమైన బాదం పేడా రెడీ



## డ్రై ఫ్రూట్స్ మోదక్



**కావలసినవి :** అంజీర-10, గింజలు లేని ఖర్జూరపండ్లు-20, బాదంపప్పు-కప్పు, వాల్‌నట్స్, పల్లీలు, ఎండు కొబ్బరికోరు-పావుకప్పు చొప్పున, జీడిపప్పు-15, పిస్తా-పది, నువ్వులు, గసగసాలు-చెంచా చొప్పున, నెయ్యి-తగినంత, యాలకుల పొడి-పావు చెంచా

**తయారీ :** అంజీర, ఖర్జూర పండ్లను రెండు గంటలు నానబెట్టాలి. బాదంపప్పు, పిస్తా, వాల్‌నట్స్, పల్లీలు, జీడిపప్పులను కచ్చాపచ్చా దంచి కడాయిలో వేయించి పక్కన పెట్టుకోవాలి. నువ్వులు, గసగసాలు వేయించి అవి కాస్త వేగాక, ఎండు కొబ్బరికోరు వేసి వేయించాలి. నానబెట్టిన డ్రైఫ్రూట్స్‌ను గ్రైండ్ చేసి, నేతిలో వేయించాలి. అందులో తక్కినవి వేసి సన్నసెగ మీద కలియ తిప్పుతూ నాలుగు నిమిషాలు ఉంచాలి. చివర్లో యాలకుల పొడి వేసి దించేయాలి. మోదకాలు చేసే అచ్చులో (మౌల్డ్) నెయ్యి రాసి ఈ మిశ్రమం ఉంచి నొక్కి తీస్తే సరి. నోరూరించే డ్రై ఫ్రైట్స్ మోదక్‌లు సిద్ధం.

## కొబ్బరి లడ్డు

**కావాల్సినవి:** కొబ్బరి తురుము-పావు కిలో, కండెన్స్‌డ్ మిల్క్, ముప్పావు కప్పు, నెయ్యి- పెద్ద చెంచా, ఇలాచీ పొడి-అర చెంచా, కాజు-గుప్పెడు.



**తయారీ :** పొయ్యి మీద పాన్ పెట్టి కాస్తంత నెయ్యి వేయాలి. దీంట్లో కాజు వేసి వేయించాలి. ఇవి లేత బంగారు రంగులోకి వచ్చాక తాజా కొబ్బరి తురుము వేసి చిన్న మంటపై రెండు,మూడు నిమిషాలు వేయించాలి. దీంట్లో కండెన్స్‌డ్ మీల్క్ అందుబాటులో లేకపోతే పాలు, పంచదార రెండింటినీ కలిపి వాడుకోవచ్చు. ఈ వంటకం పూర్తి అయ్యే వరకు మంట చిన్నగానే ఉండాలి. పాలు కలిపాక కాసేపువేయించి, యాలకుల పొడి వేసి మరికాసేపు కలియబెట్టాలి. ఈ మిశ్రమాన్ని చల్లార్చి చేతులకు నెయ్యి రాసుకుని లడ్డూలను తయారు చేసుకోవాలి. ఈ కమ్మని కొబ్బరి లడ్డూను రుచి చూసేయండి మరి. □

# బైబిల్ ప్రాముఖ్యత తెలుసా?

'నీ వాక్యము నన్ను బ్రతికించి యున్నది. నా బాధలో ఇదే నాకు నెమ్మది కలిగించుచున్నది' (కీర్తన 119:50), 'నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగునై యున్నది' (కీర్తన 119:105), 'సమస్త జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి' (కొలొస్సి 3:16). పైమూడు వాక్యాలను గమనిస్తే..దేవుడి వాక్యానికి మనం నిత్యం ధ్యానిస్తూ ఉండాలి. దీనిగురించి మరింత వివరంగా చెప్పాలంటే బైబిల్ ప్రాముఖ్యత గురించి తెలుసుకోవాలి. ఈ బైబిల్ మన చేతుల్లోకి వచ్చేందుకు ఎంతోమంది తమ ప్రాణాలను త్యాగం చేసారు. వారి త్యాగఫలితమే నేడు మన చేతుల్లోకి బైబిల్ వచ్చింది. కానీ విచారకమైన విషయం ఏమిటంటే నేడు ఆ బైబిల్‌ను కూడా చేతులతో మోసేందుకు భారంగా భావిస్తూ, స్మార్ట్‌ఫోన్‌లో బైబిల్‌ను వినియోగిస్తున్నారు. ఆదివారం, ఇతర సమయాల్లో చర్చికి వెళ్తున్న సమయంలో కూడా కొందరు చేతుల్లో బైబిల్ కంటే స్మార్ట్‌ఫోన్లనే వాడకాన్ని అలవాటు చేసుకుంటున్నారు. ఇదే విషయాన్ని బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా రెవరెండ్ డాక్టర్ ఎం.మణి చాకో (లండన్) బైబిల్‌పై తన అభిమానాన్ని చాటుతూనే స్మార్ట్‌ఫోన్‌లలో బైబిల్ వాడకాన్ని అలవాటు చేసుకోవద్దని వేడుకున్నారు. చేతిలో బైబిల్ అనేది ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని అదే గ్యాడ్జెట్లు అయితే వాటికి చార్జింగ్ వంటి సదుపాయాలు అవసరమని చెప్పుకొచ్చారు. ప్రయాణాల్లో స్మార్ట్‌ఫోన్‌లో బైబిల్ చదవడం సౌకర్యమే అని చెబుతూనే దానిపై అధికంగా ఆధారపడవద్దని కోరారు. నిజమే బైబిల్ కళ్లతో చూస్తూ చదవడం వేరు గ్యాడ్జెట్లల్లో వాక్యాన్ని చదవడం వేరని మణి చాకో అభిప్రాయపడ్డారు. నిజమే బైబిల్‌ను చేతిలో పెట్టుకుని, చదువుతూ ఆ వాక్యాన్ని ధ్యానించడం వల్ల దేవుడి స్వరాన్ని వినగలం. స్మార్ట్‌ఫోన్, ఐపాడ్, ల్యాప్‌టాప్, కంప్యూటర్ వంటి సాధనాల్లో బైబిల్ చదివితే ఆ స్వరాన్ని వినేందుకు పలు అంశాలు అడ్డుకుంటాయి (ఉదా బ్రేకింగ్ న్యూస్, వ్యాపార ప్రకటనలు) వంటివి నిరంతరం వస్తుండడం వల్ల ఏకాగ్రత దెబ్బతినవచ్చు. ఏదిఏమైనా బైబిల్ ఏవిధంగా చదివినా దేవుడి స్వరాన్ని విని, ఆవిధంగా జీవించడం ముఖ్యమని గ్రహిస్తే చాలు. మెట్టుకు బైబిల్ ప్రాముఖ్యత, విశిష్టత గురించి విస్మరించ కుండా, అది దేవుడి వాక్యమని, ఆయన ప్రేమ అని భావిస్తే చాలు.




-పి.వాణిపుష్ప

అంతర్వాణి

## భాగస్వామం చేయాలి..

కొనడం, చదువులు, టీచర్లతో మాట్లాడటం, ప్రాజెక్టులు.. పిల్లలకు సంబంధించిన విషయాలన్నీ అమ్మలే చూసుకుంటారు. ఎప్పుడైనా సాయమడిగినా ' ఆ విషయాలు నాకు తెలియవు. నువ్వే చేసుకో అనో, ' ఆ బాధ్యత నీదే' అనో శ్రీవారి నుంచి సమాధానం వచ్చేస్తుంది. పిల్లల బాధ్యత కేవలం మహిళలదే ఎలా అవుతుంది?పైగా ఉద్యోగినులైతే ఒక్కరే చూసుకోవాలంటే మరీ ఇబ్బంది. తండ్రీ పట్టించుకుంటేనే కదా పిల్లలతో అనుబంధం పెరిగేదీ,వాళ్ల జీవితాల్లో ఏం జరుగుతుందో తెలిసేదీ! కాబట్టి, పిల్లల విషయాలన్నింటిలో మగవారిని భాగస్వాములను చేయాల్సిందే మీరూ అలా భావించి, చేశారా? □



## ఓపెన్ డబ్ల్యుటిఎలో వీనస్ సంచలన ఓటమి

**న్యూఢిల్లీ:** టెన్నిస్ సర్క్యూట్‌లోకి గత నెలలో పునరాగమనం చేసిన అమెరికన్ దిగ్గజం వీనస్ విలియమ్స్ కు సిన్సినాటి ఓపెన్ డబ్ల్యూటీఏ-1000 టోర్నీలో చుక్కెదురైంది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో ఆమె 4-6, 4-6తో స్పెయిన్‌కు చెందిన బౌజస్ మనిరో చేతిలో వరుస సెట్లలో సంచలన పరాజయం చవిచూసింది. ఈ ఏడాది చివర్లో గ్రాండ్‌స్లామ్ టోరఈనన యూఎస్ ఓపెన్‌లో బరిలోకి దిగేందుకు సిద్దమైన వీనసన సన్నాహకంగా ఈ హార్ట్‌కోర్ట్ టెన్నస్ టోర్నీలో తలపడింది. 7 గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ టైటిళ్లు, 14 డబుల్స్ టైటిళ్లు నెగ్గిన అమెరికన్ వెటరన్ స్టార్‌కు స్వదేశంలోని యూఎస్ ఓపెన్ నిర్వహాకులు వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇచ్చారు. 45 ఏళ్ల అమెరికన్ వింబుల్డన్, యూఎస్ ఓపెన్‌లో నాలుగు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలిచే నాటికి బౌజస్ మనీరో పుట్టనే లేదు. తాజాగా 51వ ర్యాంకర్ మనీరో వరుస సెట్లలోనే ఓ దిగ్గజ ప్లేయర్‌కు ఇంటిదారి చూపింది.



## చెన్నై గ్రాండ్ మాస్టర్స్‌లో ప్రణవ్‌పై విన్సెంట్ ఆధిక్యం

### విదిత్, అనిష్, నిహాల్ ఓటమి

**న్యూఢిల్లీ:** చెన్నై గ్రాండ్ మాస్టర్స్ -2025లో విన్సెంట్ కీమర్ భారత్ గ్రాండ్ మాస్టర్ వి ప్రణవ్‌పై ఆధిక్యంలో కొనసాగుతున్నాడు. అలాగే రాబ్సన్ భారత్ మరో ప్లేయర్ విదిత్‌ను ఓడించాడు. ఇక భారత్ మరో గ్రాండ్ మాస్టర్ ఎరిగేసి అర్జున్, అనిష్ గిరి, నిహాల్ సరిన్ డ్రా పంచుకున్నారు. చెన్నైలోని హాయత్ రీజెన్సీలో జరుగుతున్న క్వాంట్‌బాక్స్ చెన్నై గ్రాండ్ మాస్టర్స్‌లో జర్మనీకి చెందిన విన్సెంట్ కీమర్ భారతదేశానికి చెందిన వి. ప్రణవ్‌పై కమాండింగ్ విజయంతో మాస్టర్స్ విభాగంలో ఏకైక లీడర్‌గా నిలిచాడు. అలాగే అమెరికన్ గ్రాండ్ మాస్టర్ రే రాబ్సన్ అతిపెద్ద సంచలనాన్ని సృష్టించాడు. పదునైన వ్యూహాత్మక పోరాటంలో రాబ్సన్ గుజరాతీ విదిత్‌ను ఓడించాడు. కాగా టాప్ సీడ్ అర్జున్ ఎరిగైసిని డచ్ గ్రాండ్ మాస్టర్ జోర్డెన్ వాన్ ఫారెస్ట్ డ్రాగా ముగించగా, అనిష్ గిరి మరియు నిహాల్ సరిన్ బాగా సమతుల్యమైన ఘర్షణలో ఓడిపోయారు.

కార్తికేయన్ మురళి మరియు అవోండర్ లియాంగ్ మధ్య జరిగిన పోరు కూడా డ్రాగా ముగిసింది. ఇక ఛాలెంజర్స్ విభాగంలో భారత గ్రాండ్ మాస్టర్ ఇనియాన్ పా గ్రాండ్ మాస్టర్ హారిక ద్రోణవల్లిపై క్లినికల్ విజయంతో ఆకట్టుకోగా, గ్రాండ్ మాస్టర్ అభిమన్యు పురాణిక్ లియోన్ ల్యూక్ మెండోంకాపై విజయంతో తిరిగి పుంజుకున్నాడు. మిగిలిన ఆటలు దీప్తయన్-ప్రాణేష్, అధిబన్- వైశాలి, హర్షవర్ధన్-ఆర్యన్ క్లోజ్ మధ్య మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి.



## ఆసియా కప్ టీం.. స్టార్స్‌కు నో ఛాన్స్

### గిల్, మరో నలుగురు ఔట్

### టీమిండియాలో గంభీర్ మాయ

**న్యూఢిల్లీ:** ఆసియా కప్ కోసం భారత జట్టును మరికొద్ది రోజుల్లో ప్రకటించే ఛాన్స్ ఉంది. దానికి ముందే ఈ టోర్నమెంట్‌లో టీమిండియా తరపున ఆడే ఆటగాళ్ల ఎంపికపై కసరత్తు జరుగుతోంది. ఈ జట్టులో పలువురు ఆటగాళ్లకు స్థానం దక్కే అవకాశం కనిపించట్లేదు. టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ నాయకత్వంలో భారత జట్టు ఇంగ్లాండ్‌లో అద్భుతంగా రాణించింది. ఇక ఇప్పుడు రాబోయే ఆసియా కప్‌లో శుభ్‌మన్ గిల్ ఆడే అవకాశం కనిపించట్లేదు. సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే ఈ టోర్నమెంట్‌లో శుభ్‌మన్ గిల్‌తో సహా నలుగురు ఆటగాళ్లను పక్కన పెట్టాలని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు సెలక్టర్ల భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ 754 పరుగులు చేశాడు. కానీ అతడు ఆసియా కప్‌లో ఆడతాడా లేదా అనేది సందిగ్గమే అవుతోంది. దులీప్ ట్రోఫీలో నార్త్ జోన్‌కు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. టీ20 ఫార్మాట్‌లో ప్లేయింగ్ ఎలెవన్‌లో అతనికి స్థానం దొరకడం కష్టం. అభిషేక్ శర్మ, సంజు శాంసన్ ఇద్దరూ ఓపెనర్లుగా వ్యవహరిస్తారని టాక్. యశస్వి జైస్వాల్ కూడా ఆసియా కప్‌లో పాల్గొనే టీమిండియాలో అవకాశం లభించే వీలు లేదు. ఈ ఆటగాడు దులీప్ ట్రోఫీలో వెస్ట్ జోన్ తరపున ఆడతాడు. జైస్వాల్ టీ20 ఫార్మాట్‌లో అద్భుతంగా రాణించాడు. ఇటీవల రాజస్థాన్ రాయల్స్ తరపున 14 మ్యాచ్‌ల్లో 559 పరుగులు సాధించాడు. ఇక కెఎల్ రాహుల్ కూడా ఆసియా కప్ టీమిండియాకు దూరంగా ఉంటాడు.

ఈ టోర్నమెంట్‌కు అతన్ని ఎంపిక చేయడం కష్టం. నిజానికి, టాప్ ఆర్డర్, మిడిల్ ఆర్డర్ పూర్తిగా ఫైల్ అయింది. అలాగే టీ20 జట్టులో వికెట్ కీపర్ కూడా ఉన్నాడు. రిషబ్ పంత్ టీమిండియా వికెట్ కీపర్ రిషబ్ పంత్ ఇప్పటికే ఆసియా కప్ నుంచి తప్పుకున్నాడు. ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లోని నాల్గవ టెస్ట్‌లో రిషబ్ గాయపడ్డాడు. ఈ ఆటగాడు 6 వారాల పాటు మైదానానికి దూరంగా ఉండాలి. వెస్టిండీస్‌తో జరిగే టెస్ట్ సిరీస్‌లో కూడా అతను ఆడటం కష్టమని తెలుస్తోంది. అలాగే జస్ప్రీత్ బుమ్రా కూడా గాయపడ్డాడు. ఆసియా కప్‌లో కూడా ఆడటం కష్టమే.

## న్యూజిలాండ్ అతిపెద్ద విక్టరీ

### 359 పరుగుల తేడాతో జింబాబ్వే ఓటమి

**న్యూఢిల్లీ:** జింబాబ్వే పర్యటనను న్యూజిలాండ్ అద్భుతమైన విజయంతో ముగించింది. జింబాబ్వేను ఇన్నింగ్స్ 359 పరుగుల తేడాతో ఓడించి 2-0తో సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన న్యూజిలాండ్ అతిపెద్ద టెస్ట్ విజయాన్ని నమోదు చేసింది. ఇది జింబాబ్వేకు అత్యంత భారీ ఓటమి కూడా అయింది. బులవాయోలోని క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్‌లో శనివారం జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో మూడో రోజు ఆట ప్రారంభంలో తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే తమ తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ బౌలర్లు చెలరేగడంతో కేవలం 125 పరుగులకే కుప్పకూలింది. కివీ పేసర్ మాట్ హెన్రి 5 వికెట్లు పడగొట్టి జింబాబ్వే పతనాన్ని శాసించాడు. అతడితో పాటు, జకారీ ఫౌల్క్స్ 4 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. జింబాబ్వే బ్యాటర్లలో ఓపెనర్ బ్రెండన్ టేలర్ (44), వికెట్ కీపర్ బ్యాటర్ టఫాడ్జ్వత్సింగా (33 నాటౌట్) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోరు చేశారు. అనంతరం న్యూజిలాండ్ తమ తొలి న్నింగ్స్‌ను 601/3 భారీ స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. బ్లాక్ క్యాప్స్ బ్యాటర్లలో డెవాన్ కాన్వే (245 బంతుల్లో 153), హెన్రీ నికోల్స్ (150 నాటౌట్), రచిన్ రవీంనరద (165 నాటౌట్) భారీ సెంచరీలతో చెలరేగారు. వీరి ముగ్గురుతో పాటు, విల్ యంగ్ (74) పరుగులతో రాణించాడు. దీంతో మొదటి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్‌కు జింబాబ్వే కంటే 476 పరుగుల ఆధిక్యం లభించింది.

ఈ భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన జింబాబ్వే 117 పరుగులకే చాపచుట్టేసింది. కివీస్ బౌలర్లలో జకారీ ఫౌల్క్స్ 5 వికెట్లు పడగొట్టగా, హెన్రీ, డఫీ తలా రెండేసి వికెట్లు సాధించారు. కాగా ఈ విజయంతో న్యూజిలాండ్ భారీ తేడాతో విజయం సాధించిన అతి పెద్ద రికార్డును తమ ఖాతాలో వేసుకుంది.





## ప్రపంచ క్రీడల్లో భారత్‌కు రిషబ్ తొలి వ్యక్తిగత కాంస్యం




**న్యూఢిల్లీ:** పురుషుల కాంపౌండ్ ఆర్చరీ ఈవెంట్‌లో రిషబ్ యాదవ్ కాంస్యం సాధించడం ద్వారా, 2025 ప్రపంచ క్రీడల్లో భారతదేశానికి తొలి వ్యక్తిగత పతకాన్ని సాధించి చరిత్ర పుస్తకాలలో తన పేరును లిఖించుకున్నాడు. శనివారం జరిగిన విలువిద్య పోటీలో 10వ సీడ్, సీనియర్ సహచరుడు, బహుళ ప్రపంచ కప్ బంగారు పతక విజేత అభిషేక్ వర్మను 149-147తో కాంస్య పతక మ్యాచ్‌లో రిషబ్ ఓడించాడు. యాదవ్ ప్రారంభం నుండి స్వల్ప ఆధిక్యాన్ని కొనసాగించాడు, వరుసగా తొమ్మిది పర్ఫెక్ట్ 10లతో ముగించడానికి అద్భుతమైన ప్రదర్శన చేశాడు.అతని సెమీఫైనల్ విజయాన్ని అమెరికన్ కర్టిస్ లీ బ్రాడ్‌నాక్స్ (145-147) ఆపగా, వర్మ నెదర్లాండ్స్‌కు చెందిన టాప్ సీడ్ మైక్ ష్లోసెర్ (145-148) చేతిలో ఓడిపోయాడు. ఇక మహిళల కాంపౌండ్ విభాగంలో, పార్నీత్ కౌర్, మధుర ధమాన్‌గోంకర్ ఉన్నతసీడ్ ప్రత్యర్థులకు తలొగ్గడంతో, సవాలు క్వార్టర్ ఫైనల్స్‌లో ముగిసింది. కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత్‌కు అతిపెద్ద ఎదురుదెబ్బ తగిలింది. అక్కడ టాప్ సీడ్స్ వర్మ మరియు ధమాన్‌గోంకర్ అర్హత సాధించిన తర్వాత ఫేవరెట్‌లు దక్షిణ కొరియాకు చెందిన మూన్ యూయున్-లీ యున్హో చేతిలో తొలి రౌండ్‌లో వెనుకబడ్డారు. రెండవ ఎండ్‌లో భారత్ తప్పిదాలను కొరియన్లు సద్వినియోగం చేసుకుని 154-151తో విజయం సాధించారు. కాగా డెన్మార్క్‌కు చెందిన మథియాస్ ఫుల్లెర్టన్, సోఫీ లూయిస్ డామ్ మార్క్సెన్ 156-155 తేడాతో మెక్సికోను ఓడించి స్వర్ణం గెలుచుకున్నారు.

## ఐసిఐసిఐ పొదుపుఖాతా కనీస నిల్వ

# ఇక రూ.50 వేలు!

### తాజా నిబంధనలు అమలు చేసిన ప్రైవేటు బ్యాంకింగ్ దిగ్గజం




**ముంబయి, ఆగస్టు 9:** ఐసిఐసిఐబ్యాంకు పొదుపు ఖాతాల్లో కనీస నిల్వపరిమతులను పెంచేసింది. పట్టణ ప్రాంతాల్లోని పొదుపు ఖాతాదారులు తమ ఖాతాల్లో నిరంతరం రూ.50 వేలవరకూ కనీస నిల్వ కొనసాగించాలని నిర్ణయించింది. ఆగస్టు ఒకటవ తేదీనుంచి ఈ ప్రతిపాదన అమలులోకి వచ్చింది. అంతకుముందు రూ.10వేలు మాత్రమే ఉన్న ఈ నిల్వలపరిమితి ఇపుడు ఏకంగా కనీస సగటు నిల్వను ఇతర భారతీయ బ్యాంకులన్నింటికంటే ఒకేసారి 50 వేలకు పెంచింది. ఇతర ప్రైవేటు రంగంలోని ప్రముఖ బ్యాంకులు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్‌బ్యాంకులు కనీస నిల్వ రూ.10వేలుగా నిర్ణయించాయి. మెట్రో లేదా అర్బన్‌ప్రాంతాల కస్టమర్లకు ఇది వరిస్తోంది. ఇతర ప్రైవేటు బ్యాంకులు ఇండస్ ఇండ్‌బ్యాంకు, కోటక్ మహీంద్ర బ్యాంకు, ఎస్‌బ్యాంకు,డిబిఎస్ బ్యాంక్ ఇండియాలు కూడా తమ కస్టమర్లను రూ.10వేలు కనీస నిల్వ కొనసాగించాలని ఆదేశాలు జారీచేసాయి. ఐసిఐసిఐ బ్యాంకు కొత్త నిబంధన విదేశీ బ్యాంకుల తరహాలో మరింతగా ప్రీమియం కేటగిరీ కస్టమర్లు అవసరమని భావిస్తోంది. అయితే భారత్‌లోని కొన్ని ప్రభుత్వరంగ బ్యాంకులు కనీస నిల్వల పరిమితులు రద్దు చేసాయి. బ్యాంకింగ్ దిగ్గజం భారతీయ స్టేట్‌బ్యాంకు కనీస నిల్వలపరిమితులు 2020 నుంచే ఎత్తివేసింది. అన్ని సేవింగ్‌నస ఖాతాలు జీరోబ్యాలెన్స్ ఖాతాలుగా ఎలాంటి పెనాల్టీలు లేకుండా కొనసాగిస్తోంది. ఇక కెనరాబ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ ఇండియాలు కూడా కనీసనిల్వల పరిమితులను ఎత్తివేసాయి.

ఆర్థిక సమ్మిళితం, చేకూర్పు, కస్టమర్ల స్వేఛ్ఛకకు అనుగుణంగా కనీస నిల్వల పరిమితులను ఎత్తివేసినట్లు ప్రకటించాయి.

## రూ.138 కోట్ల సమీకరణకు టెక్నోక్రాఫ్ట్ వెంచర్స్ ఐపిఒ



**ముంబయి, ఆగస్టు 9:** టెక్నోక్రాఫ్ట్ వెంచర్స్ సంస్థ కొత్తగా ఐపిఒకు వస్తోంది. మురుగుజలాల శుద్ధిచేసే వ్యవస్థలున్న ఈ కంపెనీ మౌలికవనరుల వృద్ధికి ఎక్కువ కృషిచేస్తోంది. సెబీ వదనద ఐపిఒకోసం డిఆర్‌హెచ్‌పి దాఖలుచేసింది. కొత్తగా 95.05 లక్షల ఈక్విటీ వాటాలను ఆఫర్‌ఫర్‌సేల్ పద్ధతిలో 23.76 లక్షల వాటాలు ప్రమోటర్ కార్తికేయ్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ ఐపిఒద్వారా విక్రయిస్తుంది. మొత్తం 138 కోట్లు రాబట్టాలని అంచనావేసింది. వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాలకోసం వినియోగిస్తామని కంపెనీ ప్రకటించింది 1998లో ప్రారంభం అయిన ఈసంస్థ టర్న్‌కీ ఇంజినీరింగ్; ప్రొక్యూర్‌మెంట్; కన్‌స్ట్రక్షన్ (ఇపిసి) కాంట్రాక్టులుచేపడుతుంది. వృధాజలాల శుద్ధి వ్యవస్థలకు ఎక్కువ పనిచేస్తుంది. అలాగే విద్యుత్ ట్రాన్స్‌మిషన, పంపిణీ ప్రాజెక్టుల నిర్వహణ పర్యవేక్షణను కూడా నిర్వహిస్తుంది. నమామి గంగే, అటల్‌మిషన్ ఫర్ రిజువనేషన్, అర్బన్‌ట్రాన్స్‌ఫార్మేషన్, పిఎం గాంవ్‌సడక్ యోజనలతోపాటు ఎడిబి వంటి బ్యాంకు ప్రాయోజితనిధులతోచేపట్టే ప్రాజెక్టులుక ఊడా చేస్తున్నది. ప్రస్తుతం సంస్థకు ఉన్న ప్రాజెక్టులు రూ.685.3 కోట్లవిలువైనవి ఉన్నాయి. వీటిలో జెవీ ప్రాజెక్టులు 383.86 కోట్లు ఉన్నాయి. టెక్నోక్రాఫ్ట్ వెంచర్స్ రాబడులు 279.56 కోట్లుగా ఉంటే నికర లాభం కూడా 28.20 కోట్లరూపాయలు ఆర్జించినట్లు ప్రకటించింది. ఎన్ఎస్ఇ, బిఎస్ఇల్లో లిస్టింగ్‌చేయాలనినిర్ణయించింది. కంబాట్టా సెక్యూరిటీస్ బుక్‌రన్నింగ్ లీడ్‌మేనేజర్; బిగ్‌షేర్ సర్వీసెస్ రిజిస్ట్రారుగా వ్యవహరిస్తున్నది.

## వాణిజ్యం



## స్వల్పంగా దిగివచ్చిన పసిడి ధర!

**ముంబయి, ఆగస్టు 9:** బంగారం ప్రియులకు గుడ్‌న్యూస్ చెప్పింది బులియన్ మార్కెట్. పెళ్లిళ్ల సీజన్‌లో బంగారంధరలు చుక్కలను తాకిన సంగతి తెలిసిందే. గడచిన ఐదారు రోజులుగా బంగారంధరలు ఒక్కసారిగాపెరిగాయి. దీనివల్ల కొనుగోళ్లు కాస్త మందగించాయి. కొనాలంటేనే హడలెత్తిపోయేపరిస్థితి అయితే శనివారం బులియన్ మార్కెట్‌లో తులం బంగారంధర రూ.270తగ్గింది. వెండిధరలు కూడా ఉపశమనం కలిగిస్తున్నాయి. 24 క్యారెట్ల బంగారం ధరలు రూ.270 తగ్గి 1,03,040 వద్దట్రేడ్ అయింది.22 క్యారెట్ల బంగారంధర రూ.250 తగ్గి తులం బంగారంధరలు రూ.94,450వద్దట్రేడ్ అయ్యాయి. మరోవైపు 18 క్యారెట్ల బంగారంధరలు కూడా రూ.210 తగినగ పదిగ్రాములు రూ.77,280 వద్దట్రేడ్ అయింది. వెండిధర మాత్రం కాస్త ఉపశమనం కలిగించింది. కిలో వెండి రూ.1.17 లక్షలగా ట్రేడ్ అవుతోంది. చెన్నైలో మాత్రం కిలో వెండిధర రూ.1.27 లక్షలు ఉండా ముంబయి, ఢిల్లీ, కోల్‌కత్తా, బెంగళూరులో మాత్రం 1.17 లక్షలుగా ట్రేడ్ అయింది.

## గోల్డ్‌బాండ్స్ ముందస్తు ఉపసంహారణ ధర ప్రకటించిన ఆర్బీఐ!




**ముంబయి, ఆగస్టు 9:** బంగారంపై పెట్టుబడుల కోసం గోల్డ్ ఈటీఎఫ్‌లు, డిజిటల్ గోల్డ్, గోల్డ్ మ్యూచువల్ ఫండ్స్ వంటివి చాలానే ఉన్నా ఆర్బీఐ నుంచి సావరిన్ గోల్డ్ బాండ్ స్కీమ్ అత్యంత ఆదరణ పొందింది. ఇటీవల ప్రభుత్వానికి భారం కావడంతో ప్రస్తుతానికి కొత్తగా వీటిని జారీ చేయట్లేదు. అయితే గతంలో ఇష్యూ చేసిన బాండ్ల కాలపరిమితి ఇంకా ముగియని వాటికి సంబంధించి ఇన్వెస్టర్లకు డబ్బులు ఇవ్వాల్సి ఉంది. ఈ క్రమంలోనే ఇప్పుడు ఐదేళ్ల పూర్తయిన రెండు గోల్డ్ బాండ్ ట్రాంచీలకు సంబంధించి ఆర్బీఐ ప్రీమెచ్యూర్ రిడెంప్షన్ ప్రైస్ (ముందస్తు ఉపసంహారణ ధర) ప్రకటించింది. అవి 2019-20 సిరీస్ 2020-21 సిరీస్. వీటి ఐదేళ్ల గడువు 2025, ఆగస్ట్ 11 అని ప్రకటించింది. రిడెంప్షన్ ప్రైస్ గ్రాముకు రూ. 10,070 అని ప్రకటించింది. దీంతో ఇందులో ఇన్వెస్ట్ చేసిన వారికి ఇప్పుడు బంపర్ రిటర్న్లు వస్తున్నాయి. అప్పట్లో ధర చాలా తక్కువ ఉండటం తెలిసిందే. 201920 సిరీస్ గోల్డ్ బాండ్ ఇష్యూ ధర గ్రాముకు రూ. 4070 కాగా రూ. 50 డిస్కౌంట్‌తో రూ. 4020 కే వచ్చింది. ఇక్కడ ఇక 150 శాతానికిపైగా రిటర్న్లు వచ్చాయి. ఇంకా వార్షిక ప్రాతిపదికన 2.50 శాతం వడ్డీ అదనం. ఇప్పుడు రూ. లక్ష ఇన్వెస్ట్ చేస్తే ఎంతొచ్చిందో చూస్తే గ్రాముకు రూ. 4020 లెక్కన రూ. లక్ష ఇన్వెస్ట్ చేసిన వారికి 24.87 గ్రాముల బంగారం వచ్చింది. ఇప్పటి రూ. 10,070 లెక్కన ఈ మొత్తం రూ. 2.50 లక్షలకు చేరింది. దీనికి వడ్డీ అదనం. 2020-21 సిరీస్ విషయానికి వస్తే ఇష్యూ ధర రూ. 5334 గా ఉండగా రూ.50 డిస్కౌంట్‌తో రూ. 5,284 అయింది. ఇక్కడ రూ. 1 లక్ష ఇన్వెస్ట్ చేసిన వారికి వడ్డీ కాకుండా రూ. 1.90 లక్షలు వరకూ వచ్చాయి. ఇపుడు ఈ బాండ్లకు చెల్లింపులు చేయాల్సివస్తోంది.

## 43% పెరిగిన ప్రభుత్వ రంగ బ్యాంకుల లాభాలు!




**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** ప్రభుత్వరంగ బ్యాంకులు తొలిత్రైమాసికంలో గతంలో ఎన్నడూలేనంతగా అధిక లాభాలు ఆర్జించాయి. తొలిత్రైమాసికంలో 44,218 కోట్లరూపాయలు ఆర్జించాయి. గత ఏడాది తొలిత్రైమాసికంతో పోలిస్తే 11 శాతంగా ఉన్నాయి. వీటిలో బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బిఐ భారీస్థాయిలో రాబడి, లాభాలు సాధించింది. మొత్తం ప్రభుత్వరంగ బ్యాంకుల నికరలాభాల్లో 43శాతం వాటా ఎస్‌బిఐకే ఉంది. మొత్తం 12 ప్రభుత్వరంగా బ్యాంకులు సమిష్టిగా గత ఏడాది ఇదే కాలంలో రూ.39,974 కోట్లు ఆర్జించాయి. ఈ ఏడాది తొలిత్రైమాసికంలో 12 పిఎస్‌బిల్లో 4244 కోట్లు అదనంగా లాభాలు సమకూరాయి. ఎస్‌బిఐ గత ఏడాదికంటే 12శాతం లాభాలు పెంచుకుని రూ.19,160 కోట్లు ఆర్జించింది. ఇండియన్ ఓవర్సీస్‌బ్యాంకు 76శాతం లాభాలు పెంచుకని 1111 కోట్లు ఆర్జించింది. పంజాబ్ సింధ్‌బ్యాంకు 48శాతం వృద్ధిని నమోదుచేసి రూ.269 కోట్లు ఆర్జించింది. ఇక బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర 23.2శాతం పెరిగి 1593 కోట్లు, ఇండియన్ బ్యాంకు 23.7శాతంపెరిగి 2973 కోట్లు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 32.8శాతంపెరిగి 1169కోట్లు నికరలాభాలు పెంచుకోగలిగాయి. ఇక పంజాబ్‌నేషనల్ బ్యాంకు మాత్రం కొంత క్షీణించింది. తొలిత్రైమాసికంలో 48శాతం క్షీణించి 1675 కోట్లు ఆర్జించింది. ఇదే గత ఏడాది తొలిత్రైమాసికంలో 3252కోట్లు సాధించిన బ్యాంకుఈసారి క్షీణించింది. తొలిత్రైమాసిక ఫలితాల్లో ప్రభుత్వరంగ బ్యాంకులు స్థిరాస్తులపరంగాను, లాభాల పరంగాను కొంత రికవరీ సాధించినట్లే చెప్పుకోవచ్చు.



## భారత్ మత్స్య ఉత్పత్తులకు అమెరికా టారిఫ్ ఎఫెక్ట్!

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన 50శాతం సుంకాలపుణ్యమా అని భారత సముద్రచేపల ఎగుమతులకు విఘాతం కలిగింది. గత ఏడాదిసుమారు రెండు బిలియన్ డాలర్ల విలువైన మత్స్య ఉత్పత్తులను అమెరికాకు పంపించిన భారత్ ఇపుడు సుంకాలపుణ్యమా అని చేయలేనిపరిస్థితి ఉంది.

ఎక్కువగా నెమలి, చెర్రీలు తినేవారు. బారత్ వాటిని ఎక్కువగా ఎగుమతిచేసేది. ఇపుడు ఈ పన్నుల పెరుగుదలవల్ల ధరలు పెరుగుతాయి. పదేళ్లక్రితం మత్స్యపరిశ్రమ వాటా దేశ జిడిపిలో 0.4శాతం ఉండేది. అలాంటిది ప్రస్తుతం 0.6శాతంవరకూ ఉంది. భారత్ మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో 4.4శాతంకంటే ఎక్కువ వాటాతో ఉంది. భారత సముద్రచేపల్లో 74శాతం నెమలి, చెర్రీ, క్రాబ్, లాబ్‌స్టర్ వంటి వాటినే ఎక్కువ పెంపకం చేస్తారు. అమెరికా ఆర్డర్లు తగ్గితే సముద్రచేపల వ్యాపారం భారీగా తారుమారు అవుతుంది. ప్రస్తుతంభారత్ సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల పరంగా చైనా, అమెరికా మార్కెట్లపైనే ఎక్కువ ఆధారపడింద.ఇ ఇపుడు కొత్త దేశాల మార్కెట్లను అన్వేషించుకోవాల్సి ఉంటుంది. ఒక మార్కెట్‌పై ఎక్కువ ఆధారపడటం కూడా ఇపుడు అనర్థాలను తెచ్చిపెడుతోంది. పన్నుల పెరుగుదలు, అమెరికా సుంకాలతో ఇపుడు ఈ రంగానికి పెద్ద ఆర్థిక భారం పడుతుంది. ఎగుమతులపై పెరిగిన సుంకాలతో ఉత్పత్తులధరలు పెరుగుతాయి. దీనితోసముద్రచేపతల అమ్మకాలు తగ్గి రాబడులు కూడా గణనీయంగా తగ్గిపోతాయి.

దీనివల్లమత్స్యకారులు, వ్యాపారులు, ఎగుమతిదారులకు విపరీతనష్టం తప్పదని అంచనాలు వేస్తున్నారు. ఉత్పత్తిదారులతోపాటు వాటిని శుద్ధిచేసే రంగంలోను, ప్యాకేజింగ్ ఇతర అనుబంధ రంగాల్లో లక్షలాదిమంది కార్మికులు లబ్దిపొందుతున్నారు. వీరంతా ఇపుడు ఉపాధినష్టపోయే ప్రమాదం ఉంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.